సమావేశము - VIII
వాల్యూము - VII
నెం. 1

వెల : రూ. 45-00
14 నవంబర్, 2017
మంగళవారం,
(శక సం. 1939,
కార్తీకం - 23)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 1

2. సభా కార్యక్రమము: ... 14
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

3. జీరో అవర్ ... 15

4. సంతాప తీర్మానాలు ... 19

5. లఘు చర్చ: ... 20
ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాల భర్తీ మరియు నిరుద్యోగ సమస్య గురించి

7. ప్రభుత్వ బిల్లులు : ... 52
1. తెలంగాణ విలువ ఆధారిత (సవరణ) బిల్లు, 2017
(ఎల్.ఎ.బిల్లునెం.10/2017)
2. తెలంగాణ విలువ ఆధారిత (రెండవ సవరణ) బిల్లు, 2017
(ఎల్.ఎ.బిల్లునెం.11/2017)
3. తెలంగాణ అబ్కారీ (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లునెం.16/2017) (ఆమోదించబడినవి)

# తెలంగాణ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ  ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్.  ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశపు - పదమూడవ రోజు)

## మంగళవారం, నవంబర్ 14, 2017

### (సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

### (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

MR.SPEAKER:- Question Hour.

**బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుండి రుణాలు**

ప్రశ్న నెం.121 (2779)

సర్వశ్రీ తాటిపర్తి జీవన్‌రెడ్డి (జగిత్యాల), చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), జి.కిషన్‌రెడ్డి (అంబర్ పేట), డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్), ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్):- గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కేంద్ర ప్రభుత్వం, ఇతర ఆర్థిక సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న రుణాల పరిమాణం వివరాలు ఏమిటి;

(ఆ) ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పుల పరిమాణం ఎంత;

(ఇ) 2016-17 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై పడే మొత్తం వడ్డీ భారం ఎంత?

**ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):** (అ) రూ.22,485.06 కోట్లు

(ఆ) రూ.1,35,554.03 కోట్లు

(ఇ) రూ.8,609.19 కోట్లు.

**శ్రీ టి.జీవన్‌రెడ్డి:-** అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అవతరణ 1956లో జరిగితే, 2014 తెలంగాణ రాష్ట్ర విభజన జరిగే నాటికి, రాష్ట్ర ప్రాంత అప్పుల వాటా దాదాపు రూ.70వేల కోట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ మూడు సంవత్సరాల కాలానికి రూ.1,35,554.03కోట్లని గౌరవమంత్రి గారు పేర్కొన్నారు. ఆనాటి 58 సంవత్సరాల సమైక్య రాష్ట్రపాలనలో అప్పుల వాట రూ.70,000 కోట్లు వస్తే, ఈ 36 మాసాల కాలంలో తెలంగాణ రాష్ట్రం చేసిన అప్పు దాదాపు రెట్టింపు వుంటుందని అంటున్నాను. కనుక దయచేసి ఈ విషయాన్ని గమనంలోకి తీసుకోవాలంటున్నాను. దీనితోపాటు బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి గారు పేర్కొన్నట్లు, జాతీయ స్థాయిలో అప్పుల పెరుగుదల 33శాతం వుంటే, తెలంగాణ రాష్ట్రం 71శాతానికి మించిపోయున్నదని తెలియజేస్తున్నాను. 29 రాష్ట్రాల్లో అత్యధికంగా అప్పులు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పక తప్పదు. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అప్పుల భారం. దీనికి అదనంగా State Government guaranteed loansలో కూడా దాదాపు రూ. 30 నుంచి 40 వేల కోట్ల పైచిలుకు వుంటాయని భావిస్తున్నాను. వీటన్నిటినీ కలుపుకుంటే, రూ. 2 లక్షల కోట్లకు చేరుకుంటుంది. ప్రస్తుతం రాష్ట్ర తలసరి అప్పుల భారం రూ. 40 వేలు వుంటే, బహుశా ఈ రోజు పుట్టబోయే ప్రతి బిడ్డ రూ. 40 వేల అప్పుతో పుట్టబోతున్నాడు. 2018 చివరి నాటికి ఆ అప్పుల భారం పుట్టబోయే బిడ్డకి రెట్టింపై రూ.80వేలకు చేరబోతున్నదని మనవి చేస్తున్నాను.

రాష్ట్రం ఉత్పాదక రంగంలో అప్పు చేయడం కొన్ని పరిస్థితుల్లో తప్పనిసరి అయినప్పటికీ, అంటే ఎఫ్.ఆర్.బి.ఎమ్ నుంచి అనుమతి మీకు ఏ విధంగా వస్తున్నది. ఈ రోజు రాష్ట్రాన్ని ఇంత బలోపేతం చేయడానికి కారణం ఎవరు? ఆనాడు తెలంగాణ ప్రాంతం ఆర్థికంగా బలోపేతమయ్యే విధంగా చేపట్టిన కార్యక్రమాల ఫలితాల వల్ల, ఈరోజు ఎఫ్.ఆర్.బి.ఎమ్ నుంచి అనుమతి లభిస్తున్నదని చెప్పక తప్పదు. గౌరవమంత్రి గారికి అవకాశం వుంది కదా అని, రాష్ట్రాన్ని మొత్తం తాకట్టు పెట్టి, భవిష్యత్తు ఏమైనా ఫర్వాలేదనే విధంగా, వారి ప్రభుత్వం

కాలంలో ఎంత చేతనైతే అంత అప్పులు చేసి ప్రజలపై భారం మోపుదామనుకోవడం సరైన విధానం కాదు. ఒక కుటుంబం ఆదాయ పరిమితికి లోబడి ఉత్పాదక రంగంలో పెట్టుబడులు పెట్టడం జరుగుతూ వుంటుంది. కేవలం ఈరోజు ప్రతిష్టలకు పోతూ, ప్రచార ఆర్భాటాలకు లోబడి రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టివేయడం దురదృష్టకర పరిణామంగా పేర్కొంటున్నాను. జాతీయ సరాసరి growth rate of debt is only 33 % అనే విషయాన్ని అధికారికంగా రాజ్యసభలో పేర్కొన్న అంశమని తెలియజేస్తున్నాను. గౌరవమంత్రి గారు అప్పుల భారాన్ని ఏ విధంగా తగ్గించుకోబోతున్నారనే విషయాలను సవివరంగా తెలియజేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి:–**అధ్యక్షా, గత సంవత్సరానికి సంబంధించి కాగ్ నివేదికలో మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఫైనాన్స్‌లను దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ రాష్ట్రంలో financial discipline కొరవడిందని, రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నదని చెప్పడం జరిగింది. గౌరవమంత్రి గారి సమాధానం కూడా దీనిని నూటికి నూరు శాతం సపోర్ట్ చేస్తున్నట్లుంది. మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమాధానంగా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీసుకున్న అప్పులుగా రూ.22,485.06 కోట్లు అని చెప్పారు. ఇది వాస్తమైనప్పటికీ, ఈ సమాధానం కేవలం బడ్జెట్‌లో పొందుపరచగలిగిన అప్పులని నేను అనుకుంటున్నాను. బడ్జెట్ నుంచి కాకుండా బయట నుంచి తీసుకున్న వాటికి, రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 32 వేల కోట్లకు గ్యారంటీస్ ఇవ్వడం జరిగింది. Finance Commission, Reserve Bank of India అనేక సందర్భాల్లో contingent liabilities గురించి చెబుతూ, రాష్ట్రాలు రెవెన్యూ రానటువంటి ప్రాజెక్టుల కోసం అప్పు తీసుకుంటే, రాష్ట్రానికి అది తీవ్రమైన భారం పడుతుందని, దానిని contingent liabilities క్రింద భావించాలని, కాని ఈ రిస్క్ తీసుకోవడం రాష్ట్రం యొక్క ఫైనాన్స్‌కి శ్రేయస్కరం కాదనే మాట Finance Commission, R.B.I చెప్పడం జరిగింది. కాని వాటిని పట్టించుకోకుండా, ఇష్టమొచ్చినట్లుగా అప్పులు తీసుకోవడం వల్ల దాదాపు రూ.31వేలకోట్లకు బాండ్స్ ఇవ్వడం జరిగింది.

Finance Commission స్పష్టంగా these guarantees pose risk to State Finances if borrowings, entitled, fail to generate adequate resources అనే మాటను చెబుతున్నారు. రాష్ట్రం మిషన్ భగీరథ, రెండుపడక గదుల ఇళ్ల గురించి అప్పులు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి గారు చాలాసార్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రప్రజలందరికీ కూడా ఉచితంగా నీళ్లు ఇస్తారని చెప్పడం జరిగింది. కనుక మిషన్ భగీరథ ద్వారా ఎటువంటి రెవెన్యూ జనరేట్ కాదు. అదేవిధంగా రెండుపడక గదుల ఇళ్లను ఉచితంగా ఇస్తున్నందున అందులో నుంచి కూడా రెవెన్యూ జనరేట్ కాదు. Finance Commission చెప్పినట్లు రాష్ట్రం భవిష్యత్తులో తీవ్రమైన అప్పుల ఊబిలోకి నెట్టబడుతుంది. జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు per capita debt ఒక్కొక్కరిపై దాదాపు రూ. 35 వేలు తెలంగాణ రాష్ట్రంలో వుంటుంది. అంటే, బిడ్డ పుట్టగానే రూ.2000 కె.సిఆర్ కిట్ ఇస్తున్నాము. అదేవిధంగా బిడ్డ తలపై రూ. 35 వేల అప్పును కూడా ప్రభుత్వం మోపుతున్నది. కనుక ఈ పరిస్థితులు భవిష్యత్తులో ఇబ్బందికరంగా మారబోతున్నాయి. రాష్ట్రం తీసుకున్న అప్పుల్ని రెండు సంవత్సరాల్లో రీపేమెంట్ చేయాల్సి వుంటుంది. రీపేమెంట్‌పై వున్న మారిటోరియమ్ 2019కి అయిపోతుంది. కనుక 2019 నుంచి ఆ అప్పులన్నీ చెల్లించాలి. రానున్న సంవత్సరాల్లో ఏడు సంవత్సరాల్లో మనం తీసుకున్న అప్పుల్లో 53 శాతం చెల్లించాల్సిన అవసరం వుంది.

10.10 ఉ. **శ్రీ జి.కిషన్‌రెడ్డి:–** అధ్యక్షా, ఇది చాలా గంభీరమైనటువంటి ప్రశ్న. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మూడున్నర సంవత్సరాల్లోనే ఒక లక్షా ముప్పై అయిదు వేల కోట్లకు అప్పులు చేరాయి. దేశానికి ఈ రాష్ట్రం ఆదర్శమని వారు అంటున్నారు. ఏ విషయంలో ఆదర్శంగా ఉన్నా లేకపోయినా అప్పుల్లో మాత్రం మన ప్రభుత్వం ఆదర్శంగా ఉన్నది. ఈ రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లు, వివిధ కొఆపరేటివ్ ఫెడరేషన్లు ఉన్నాయి. వాటి కోసం ఎంత రుణాలు తీసుకున్నారు? వాటికి సంబంధించి ప్రభుత్వం వద్ద లెక్క ఉన్నదా? ఆర్థిక శాఖ మంత్రిగారి వద్ద లెక్క ఏమైనా ఉన్నదా, ఆర్థిక శాఖ మంత్రిగారిని సమర్థత కలిగిన మంత్రి అని అంటారు. ఈ రోజు జెన్‌కో కోసం పవర్ కార్పొరేషన్ నుంచి అప్పు తీసుకున్నాము. అప్పుల కోసం కొత్త కార్పొరేషన్లు సృష్టిస్తున్న ఘనత మన ప్రభుత్వానిది. ఈ కార్పొరేషన్ ఫెడరేషన్లు పెట్టి రెండు రకాల లాభాలు పొందుతున్నారు. అప్పులు దొరుకుతాయి. టిఆర్ఎస్ వాళ్లకు పొలిటికల్ అన్‌ఎంప్లాయిమెంట్ సాల్వ్ అవుతుంది. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లు, వివిధ కొఆపరేటివ్ ఫెడరేషన్ల కోసం ఎంత రుణాలు తీసుకున్నారనే విషయాన్ని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

గొర్రెల కోసం కేంద్రప్రభుత్వం నుంచి మూడువేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుంటున్నారు. ఇప్పటికి 1500 కోట్ల రూపాయాలు వచ్చాయి. మిగతా రూ. 1500 కోట్లు రాబోతున్నాయి. ఇవన్నీ లక్షా ముప్పై రెండు వేల కోట్లలో చూపించలేదు. ఈ మొత్తం ఎంత? వీటి మీద వడ్డీ రేటు ఎంత? సహజంగా ఉన్న వడ్డీ రేటుకు అదనంగా ప్రభుత్వం ఏమైనా చెల్లిస్తుందా అనే విషయం తెలియజేయాలి. సహజంగా ఇచ్చే వడ్డీ రేటు వేరు, మీరు తెస్తున్న వడ్డీ రేటు వేరు, కాబట్టి ఆ విషయం తెలియజేయాల్సిందిగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రుణాలను తిరిగి చెల్లించడం కోసం మీరు తీసుకున్న కార్యాచరణ ఏమిటో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

ఎఫ్ఆర్‌బిఎమ్ నియమం ప్రకారం 3.5 శాతం కంటే ఎక్కువ అప్పులు తీసుకోకూడదు. ఈ రోజు మీరు వడ్డీ చెల్లిస్తున్నారు కాబట్టి వడ్డీతో కలిపితే 3.5 శాతం పరిధి దాటింది ఆ నియమాన్ని ఉల్లంఘించిన వారౌతారా లేదా ప్రభుత్వం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, ఈ అంశంపైన ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు వారి ఓరియెంటేషన్ ఏమిటి, వారి ప్రయారిటీస్ ఏమిటి, ఎందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందో చెప్పారు. అనుభవజ్ఞులైన జానారెడ్డిగారు ప్రతి బడ్జెట్ సమావేశాల సందర్భంలో ఇదే విషయాన్ని ప్రస్తావించేవారు. అయినప్పటికి మళ్లీ గౌరవనీయులు జీవన్‌రెడ్డిగారు, వంశీచంద్‌రెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు ఈ ప్రశ్న గురించి అడిగారు. కిషన్‌రెడ్డిగారు అన్న మాటకు నేను అభ్యంతరం తెలియజేస్తున్నాను. అది మంచిది కాదు. మీ కార్యకర్తల అవసరాలు కోసం అప్పులు తీసుకుంటున్నారని అన్నారు. అలా మాట్లాడడం తప్పు. దేశం కానీ, రాష్ట్రం కానీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అప్పులు చేస్తుందే తప్ప, అంత చిన్నగా ఆలోచించదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు కూడా మారుతుంటాయి. స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నది. 100 సంవత్సరాలైనా కూడా ఈ దేశంలో అదే పేదరికం, అదే ఆకలి చావులు, అదే ఆత్మహత్యలు, అవే గతుకుల రోడ్లు, అవే కరువులు తప్ప ఈ దేశం అభివృద్ధి కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకొమ్మని మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది ఆనాటి సంకుచితమైన వివక్షతనంతా ధ్వంసం చేసి, తెలంగాణ జాతిని విముక్తి చేయడమే కాకుండా తెలంగాణ ప్రజల్ని ఈ దేశంలో గొప్ప పౌరులుగా చేయాలనే ఉద్దేశమే తప్ప వేరే దాని కోసం కాదు అని మనవి చేస్తున్నాను. ఇందులో జీవన్‌రెడ్డిగారు రూ.69,479.48కోట్లు, 2014 జూన్ 2వతారీఖు వరకు చేసిన అప్పులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉదయ్ స్కీమ్‌ను కలుపుకుంటే రూ.640,74.55 కోట్లు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, చేవెళ్ల వంటి ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఇవన్నీ ఖర్చు చేస్తున్నాము. 70 సంవత్సరాలు గడిచినా కూడా త్రాగే నీళ్లకు నోచుకోక ఆదిలాబాద్ నుంచి ఖమ్మం జిల్లా వరకు వర్షా కాలం వచ్చిందంటే లక్షలాది మంది గిరిజన బిడ్డలు రోగాల పాలై మంచాల మీదనే ఎత్తుకెళ్లెటువంటి దౌర్భాగ్య స్థితిలో ఈ రాష్ట్రం ఉన్నది. హైదరాబాద్‌లోని ప్రజలు ఎటువంటి నీళ్లు త్రాగుతున్నారో ఆ విధంగా గిరిజన గూడేల్లో, చెంచు పెంటల్లో బిడ్డలకు ఆ నీళ్లను ఇచ్చి, వారిని రోగాల బారి నుంచి కాపాడాలని అనుకున్నాము. గుజరాత్ రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రమైనా కూడా సౌరాష్ట్ర ప్రాంతంలో మాత్రమే త్రాగే నీళ్లను ఇవ్వడం కోసం వారు ప్రయత్నం చేస్తే, మేము దేశంలోనే మొట్టమొదటిసారిగా 40వేల కోట్లు పై చిలుకుతో అన్ని గ్రామాలకు అన్ని చెంచు పెంటలకు నీళ్లు ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. మీరు ఈ రాష్ట్రాన్ని దాదాపు 40 సంవత్సరాలు పరిపాలించారు. ఒకసారి ఈ విషయం గురించి ఆలోచన చేయమని కోరుతున్నాము. ఈ ప్రపంచంలో ఏ దేశాలైతే సంకుచితంగా వ్యవహరించాయో, ఏ దేశాలైతే అప్పుల కోసం నెగిటీవ్ థింక్ చేశాయో ఆ దేశాలు బాగుపడలేదని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు. నేను కూడా మళ్లీ చెప్పదలచుకున్నాను, ప్రపంచంలో ఎక్కువ అప్పులు చేసిన దేశం జపాన్ దేశం, రెండవది అమెరికా దేశం, మూడవ దేశం ఫ్రాన్స్, భారతదేశం జిడిపిలో 41.11శాతం అప్పు చేసిన దేశంగా ఉన్న విషయాన్ని మీరు మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను. రాష్ట్రం పోయి అడగ్గానే బ్యాంకులు అప్పులు ఇస్తాయి, కేంద్రం అప్పులు ఇస్తుందని మాట్లాడడం తప్పు, ఇంత అవగాహనరాహిత్యంతో ఉండవద్దు. ఎఫ్ఆర్‌బిఎమ్ పరిమితికి లోబడి మాత్రమే అప్పులు ఇస్తుంది తప్ప, ఎప్పుడు పడితే అప్పుడు అప్పులు చేసే అధికారం ఎవరికి లేదు. గ్యారంటీస్ విషయంలో, లక్షల కోట్ల రూపాయలకు నేను గ్యారంటీ ఇచ్చుకుంటా, నా ఇష్టమని చెప్పే అధికారం ఎవరికీ లేదు. తీసుకునే అప్పులకు గ్యారంటీ ఇవ్వడానికి గత సంవత్సరం రెవెన్యూ రిసీట్స్‌లో 90 శాతం లోబడి మాత్రమే గ్యారంటీలు ఇవ్వాలి తప్ప అంత కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఇవ్వడానికి ఆస్కారం లేదనే విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. అప్పుల విషయంలో నేను గర్వంగా చెబుతున్నాను. ఎఫ్.ఆర్.బి.ఎమ్.లో 3.5 శాతానికి ఎలిజిబులిటి ఉన్న మూడు రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒక రాష్ట్రం. అంతకు ముందు సంవత్సరం రెండు రాష్ట్రాలు ఉంటే రెండు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం కూడా ఒకటి. 4 రాష్ట్రాలు ఉంటే అందులో ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. ఎఫ్ఆర్‌బిఎమ్ దేనికి లోబడి మూడున్నర శాతం ఇస్తుంది. జిఎస్‌డిపిలో 25శాతం లోబడి రుణాలను తీసుకునే రాష్ట్రమై ఉండాలి. రెవెన్యూ రిసీట్స్‌లో కట్టే ఇన్‌స్టాల్‌మెంట్స్ 10 శాతం లోబడి ఉండాలి. రెవెన్యూ సర్‌ప్లస్ స్టేట్ అయి ఉండాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీన్ని సర్టిఫై చేసుకోవాలి. ఎఫ్.ఆర్.బి.ఎమ్. 3.5 శాతం రావాలంటే రెవెన్యూ సర్‌ప్లస్ ఉందా లేదా అని కేంద్రప్రభుత్వం అజమాయిషీ ఉన్న సంస్థ నిర్ధారిస్తుంది. జి.ఎస్.డి.పిలో 25 శాతం లోబడి అప్పు తీసుకుందా లేదా అని కేంద్రప్రభుత్వ రంగ సంస్థ నిర్ధారిస్తుంది.

**10.20 ఉ.** ఇవన్నీ పెట్టుకొని, అన్నింటినీ మరచిపోయి గౌరవ సభ్యులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని మాట్లాడారు. అది వంద శాతం తప్పు అని మనవిచేస్తున్నాను. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ అని ఉంటాయి. ఏ రాష్ట్రానికైతే రెవెన్యూ రిసీట్స్ కంటే రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ తక్కువగా ఉంటుందో, ఆ రాష్ట్రానికి ఎఫ్ఆర్‌బిఎం వస్తుంది. ఈ రాష్ట్రంలో రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ కంటే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అగ్రగామిగా ఉందనడానికి మీకు లెక్కలిస్తాము. 201415లో రూ. 7,853.19 కోట్లు అప్పు తెస్తే,

క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా పెట్టిన ఖర్చు రూ. 9885 కోట్లు. 2015-16లో రూ. 14,652.35 కోట్లు అప్పు తెచ్చుకుంటే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ. 19,182 కోట్లు అయ్యింది. 2016-17 లో రూ. 29,251 కోట్లు అప్పు తెచ్చుకుంటే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.39,533 కోట్లు అయ్యింది అధ్యక్షా. పదే పదే ఒకమాట మాట్లాడుతున్నారు. 15 సంవత్సరాలుగా ఎన్‌సీడీసీ ఉంది. ఎన్‌సీడీసీ కోసం రాష్ట్రప్రభుత్వానికి గ్యారెంటీ ఇవ్వడానికి కూడా చేతులు రాలేదు. గొల్లకురుమల కోసం కేంద్రప్రభుత్వం, ఎన్‌సీడీసి క్రింద రుణాలు తీసుకొని, వాళ్లకివ్వండి, వాళ్లు పేదరికం నుండి విముక్తిపొందుతారని అంటే, రూ. 500/ కోట్లుకు గ్యారెంటీ ఇవ్వడానికి చేతులు రాలేదు. అది సమైఖ్యరాష్ట్ర ప్రభుత్వమా, కాంగ్రెస్ ప్రభుత్వమా అని నేను మాట్లాడడం లేదు. ఎన్‌సీడీసీ కింద అప్పు తీసుకుంటే, ఇరవై శాతం కేంద్రప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. దాన్ని కూడా అవైల్ చేసుకోలేదు. రోడ్లు వేయవద్దు, గతుకుల రోడ్లపైనే నడవాలి, కరెంట్ ఇవ్వొద్దు, మోటర్లు కాలిపోవాలి, ట్రాన్స్‌ఫార్మర్స్ పేలిపోవాలి, పంటలు ఎండిపోవాలి, రైతులు ఆత్మహత్యలు చేసుకోవాలి, ప్రాజెక్టులు కట్టొద్దు, కరువుకాటకాలతో ఈ రాష్ట్రం మగ్గిపోవాలని వాళ్ల ఉద్దేశ్యం. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదనే సంకుచిత ఆలోచన వారిది. నేను ముందేచెప్పాను. అందరం కలిసికట్టుగా బంగారు తెలంగాణ సాధించుకున్నాము. ఆకలికేకలు లేని, ఆత్మహత్యలు లేని ఆకుపచ్చని తెలంగాణ సాధించుకుందామని చెప్పాను. దాని కోసమే అప్పు చేస్తున్నాము. గొల్లకురుమలకిచ్చే డబ్బు పప్పుబెల్లాలా అధ్యక్షా? గొర్రె బలిస్తే గొల్లవానికి లాభం, గొల్లలు బాగుపడితే తెలంగాణ బాగుపడుతుంది. అన్ని కుటుంబాలు బాగుపడితే తెలంగాణ బాగుపడుతుందని భావిస్తున్నాము. మీ ఆలోచనలో తేడా ఉంది. వంద శాతం తెలంగాణ బాగు కోసం, తెలంగాణలోని డ్రింకింగ్ వాటర్ కోసం, తెలంగాణలోని రోడ్ల కోసం, తెలంగాణలోని పేదలకి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కట్టడానికి తప్పకుండా బాజాప్తా అప్పు చేస్తాము. అప్పు చేసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మనవిచేస్తున్నాము.

**శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్):-** అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్ గారు ప్రభుత్వం చేస్తున్న పనిని అందరికీ తెలియాలని చాలా సమాచారం ఇచ్చారు, అందుకు సంతోషం. ఈ విషయాలను మేము అర్థం చేసుకోడానికి మాకు కూడా సమయం కావాలి. కాని, ఇప్పుడు అంత సమయం మీరు ఇవ్వలేరు. అయినప్పటికీ, దీనిపైన మరొకసారి రేపు బడ్జెట్ అప్పుడు చర్చించవచ్చు. కాని, దానికంటే ముందు రెండు, మూడు పాయింట్లు నేను రెయిజ్ చేసి ప్రభుత్వాన్ని అలర్ట్ చేయడానికి ప్రయత్నిస్తాను. విపక్షాలు గొల్లకురుమలకు వ్యతిరేకం, హౌసింగ్ స్కీమ్‌కి వ్యతిరేకం, మిషన్ భగీరథకు వ్యతిరేకం అన్నట్లు మాట్లాడారు. మేము దేనికి వ్యతిరేకం? అవన్నీ పూర్తి చెయ్యండి. వాటి ఫలాలు ప్రజలకు అందడం లేదు. మీరు అందరూ ఆలోచించండి. ప్రజాప్రయోజనాల దృష్ట్యా అప్పులు తేవాలి, అభివృద్ధిని సాధించాలి. మీకు చేతులు వచ్చాయా అని మమ్మల్ని అన్నారు. చేతులు కాలతాయని నాటి ప్రభుత్వాలు తొందరపడలేదు. మీరు చేతులు కాలపెట్టే పరిస్థితికి రాకూడదని చెబుతున్నాను. ప్రపంచంలోనే అత్యధికంగా తొంభై శాతం చమురు నిక్షేపాలు వెనిజులా అనే దేశంలో ఉన్నాయి. అయినా వివిధ కారణాల చేత వాటిని వెలికితీయ్యడం లేదు. ప్రపంచంలో, సంక్షేమ రాజ్యాలలోనే వెనుజులా చాలా గొప్పది. అమెరికా కంటే గొప్పది. గత రెండు సంవత్సరాల నుండి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, అప్పులు తీర్చే పరిస్థితి లేక, రుణదాతలను పిలిచి బతిమలాడే పరిస్థితి ఉందని నేను మీకు వివరంగా చెప్పనక్కరలేదు. జపాన్, అమెరికా వంటి దేశాలు అప్పులు చేశాయి. ఆ దేశాలకు చాలా ఆస్తులున్నాయి. ఈ ప్రపంచాన్నే కొనగలిగే ఆస్తులున్నాయి. అప్పుచేసేటప్పుడు, ఆస్తులు, అప్పులను బేరీజు వేసుకోవాలి. మన అప్పులు ఆస్తులను పెంచే విధంగా ఉండాలి. లేదంటే ఆదాయం వేరే విధంగా అయినా రావాలి. అటువంటి పరిస్థితి ఏమి లేదు. దాని గురించి ఇప్పుడు మీరు చెప్పలేరు. సర్‌ప్లస్ విషయం గురించి ఇట్లా తీసేసి చెబితే కాదు. డిబేట్ చెయ్యండి. ఫైనాన్షియర్స్‌ను పిలిపించండి. జిమ్మిక్ చేసిన సర్‌ప్లస్‌ని నిరుడు, ముందు సంవత్సరం చూపించారు. సర్‌ప్లసా అది? ముందుకి, వెనక్కి తీసుకొచ్చి ఫిగర్ చూపించారు. అయినా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మేము సహకరిస్తున్నాము. మమ్మల్ని దబాయిస్తే ఎట్లా? మీ అప్పు ఎంత అవుతుందో ఒకసారి గుర్తుపెట్టుకోండి. సుమారు రెండు లక్షల ఇరవై వేల కోట్ల రూపాయల అప్పు ఈ రాష్ట్రానికి అవుతుంది. మీరు అలర్ట్‌గా ఉండండి. మూడు కోట్ల రూపాయలు షీప్స్‌కి తెచ్చింది ఇంక్లూడ్ కాలేదు, కోటి రూపాయలు ఫిషరీస్‌కి తెచ్చింది ఇంక్లూడ్ కాలేదు. మూడు కోట్ల రూపాయలు హౌసింగ్‌కి తెచ్చింది ఇంక్లూడ్ కాలేదు. ఇవన్నీ ఉన్నాయి. రేపు మీరు మార్చిలో చూపించబోయే ఫిగర్ రెండు లక్షల ఇరవై వేల కోట్ల రూపాయలు. ఇప్పుడు నేను డిబేట్ చేస్తే, మీ నుండి సమాధానం రాదు. మీరు తోసేసి మాట్లాడతానంటే, మేము తీసేసి మాట్లాడవలసి వస్తుంది. అది సమంజసం కాదు. రాష్ట్రప్రభుత్వ ఖజానాకు న్యాయం జరగాలి. ప్రజలకు న్యాయం జరగాలి. పథకాలు అమలుకావాలి. ప్రభుత్వం ముందుకు వెళ్తున్నందుకు మేము సహాయపడతాము. హెల్తీ డిబేట్ చేసి, సజెషన్స్ తీసుకోండి. ఆ సూచనలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగండి. అందుకు మా సహకారం ఉంటుంది. రెండు లక్షల ఇరవై వేల కోట్ల రూపాయల అప్పుకు రేపు బడ్జెట్‌లో సమాధానం చెప్పాలి. ఇప్పుడు ఏమి అడిగినా వేస్ట్. ఒర్లుతారు, కొట్లాడతారు, పోతారు కాబట్టి వేస్ట్. అందుకని నేను అలర్ట్ చేస్తున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం గొర్రెల కోసం అప్పును శాంక్షన్ చేసింది. మేము వద్దనలేదు. గొర్రెల కోసం ఈ లెక్కలల్లో యాడ్ చేశారా అని అడిగాము. గొర్రెలు వద్దంటారా, మేకలు వద్దంటారా అని అంటున్నారు. మేము ఎందుకు వద్దంటాము. అప్పులు తీసుకురావాలి, ప్రజలకు న్యాయం చెయ్యాలి. వివిధ కార్పొరేషన్స్‌కి సంబంధించి ఎన్ని నిధులు అప్పులు తీసుకున్నారో చెప్పాలన్నాను. అది చెప్పలేదు.

10.30 ఉ. ఇంకొక ప్రధానమైన అంశం ఏమిటంటే FRBM పరిధికి సంబంధించి 3.5 లిమిట్ ప్రకారం రుణాలు కలిపితే అదనంగా పడుతుంది. కాబట్టి దానిని FRBM అంగీకరిస్తుందా అని అడిగాను. మనం బియ్యం ఇస్తున్నాము, బిర్యాని పెడుతున్నాము. ముఖ్యమంత్రి గారి ఇంటి నిర్మాణానికి రూ.50 కోట్లు ఖర్చు పెట్టారు. కొత్త సెక్రటేరియట్ నిర్మాణానికి రూ1000 కోట్లు అంటున్నారు. ఇలాంటి ఖర్చులన్నీ అవసరమా అని అడుగుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** ప్రగతి భవన్ అనేది తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ఒక ప్రతీక. అది వ్యక్తిగతమైనది కాదు. మా ప్రియారిటీ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందజేయడం, రోడ్లు వేయడం, త్రాగునీరు ఇవ్వడం, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేయించడం వంటివి. పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ రెవెన్యూ సర్‌ప్లస్ చూపించారు, ఇది నిజమేనా అని అన్నారు. దేశాలకు జిడిపిలో అప్పు తెచ్చుకునే అవకాశం స్వేచ్ఛగా ఉంటుంది. రాష్ట్రాలకు దేశం యొక్క అనుమతులు, దేశం పెట్టేటటువంటి రూల్స్‌కు లోబడి మాత్రమే అప్పులు తీసుకుంటాము. అమెరికా, జపాన్ వంటి దేశాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం రుణాలను తీసుకోలేదు, తీసుకోజాలదని వారికి తెలియజేస్తున్నాను. 2014–15లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ.386.66 కోట్లు, 2015–16లో రూ.238.09 కోట్లు, 2016–17లో రూ.1385 కోట్లు రెవెన్యూ సర్‌ప్లస్ ఉన్నదని కేంద్ర ప్రభుత్వ సంస్థలు జి.ఓలు ఇచ్చాయి, కావాలంటే పెద్దలు జానారెడ్డి గారికి పంపిస్తాను.

రెండవది FRBM రుణాలు వేరు, గ్యారంటీలు వేరని చెప్పాను. గ్యారంటీలు కూడా ఎలా ఇవ్వాలంటే రెవెన్యూ రిసీట్లలో 2016–17 రెవెన్యూ రిసీట్లకు లోబడి 2017–18వ సంవత్సరంలో మనం గ్యారంటీస్ తీసుకోవచ్చు. ఉదాహరణకు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ బియ్యం కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవడానికి గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే టిఎస్ఆర్‌టిసికి గ్యారంటీ ఇచ్చుకుంటాము. వీటితోబాటుగా రెండు కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసుకున్నాము. అవి ఒకటి మిషన్ భగీరథ పథకానికి రూ. 40 వేల కోట్లు తెచ్చిస్తున్నాము. రెండవది ఉదయ్ బాండ్స్ గురించి రూ.8వేల కోట్లు తెచ్చుకున్నామని చెప్పాము. ఇది కూడా FRBM పరిధికి లోబడే ఉన్నది. మూడవది హౌసింగ్ గురించి కొన్ని రుణాలు తెచ్చుకున్నామని తెలుసు. ఇంతకు మిక్కిలి సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు గానీ, టిఎస్ఆర్‌టిసికి గానీ, మిషన్ భగీరథ కోసం గానీ రుణాలు తెచ్చుకున్నామని అందరికీ తెలిసిందే. ఇందులో దాచేది ఏమీ లేదు. జానారెడ్డి గారూ నేను చాలా చిన్న వాడిని, బక్క పేగులున్న వాడినని తెలిసి కూడా నన్ను వందల ప్రశ్నలు అడిగితే ఇప్పుడు కాదు గానీ బడ్జెట్ సమావేశాలలో ఇదే అంశాల గురించి మళ్లీ ప్రస్తావిస్తారు, అప్పుడు తప్పనిసరిగా చర్చించుకుందామని మనవి చేస్తున్నాను.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

**మిస్టర్ స్పీకర్:-** జానారెడ్డి గారూ బిఏసిలో మీరిచ్చిన సలహా ప్రకారమే సభను నడిపే ప్రయత్నం చేస్తున్నాము. మొదటి ప్రశ్నకే 35 నిమిషాల సమయం తీసుకున్నారు. క్వశ్చన్ అవర్‌లో మిమ్మల్ని స్టాటిస్‌పై చేయడమనేది అసాధ్యమైనది.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, FRBMకు లోబడి ఉదయ్ స్కీం కింద డబ్బు తీసుకున్నారని ప్రూవ్ చేస్తే నేను ఇక్కడ కూర్చోకుండా వెళ్లిపోతానని ఛాలెంజ్ చేస్తున్నాను. FRBMకు సంబంధం లేకుండా అప్పుడు యాడ్ చేస్తున్నారు. ఇది చదువుకోకుండా చేస్తే ఎలా? 2015–16కు సంబంధించి రూ.8వేల కోట్ల జిగ్‌జాగ్ ఉన్నదని చెప్పాను. అదే లెక్కను కాదని రూ.7,999 అందులోవి ఇందులోకి, ఇందులోవి అందులోకి తీశారని కాగ్ తప్పు పట్టింది. కాబట్టి సర్‌ప్లస్ రావడానికి వీల్లేదు. ఈ లెక్క తేలేసరికి మూడు సంవత్సరాలు పడుతుంది.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఉదయ్ స్కీం వచ్చినప్పుడు అయ్యా మాది కొత్త రాష్ట్రం, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ..

(సభ్యులు శ్రీ కె. జానారెడ్డి నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** జానారెడ్డి గారూ, మంత్రిగారు చెప్పే సమాధానం రికార్డుల్లోకి వెళ్లనివ్వండి.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, వారికి వినే ఓపిక ఉన్నదంటే గంటసేపు చెబుతాను. రుణాలు తీసుకోవడానికి కూడా ఒక పరిమితి ఉంటుంది. రుణాలను ఎవరికంటే వారికి ఇవ్వరు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి మాత్రమే రుణాలు ఇస్తారు. రాష్ట్రానికి అప్పులు ఇవ్వడానికి ముందుకొస్తున్నారంటేనే ఈ రాష్ట్ర ప్రగతి గురించి మీకు అర్థం కావాలి. రాష్ట్రం వచ్చేనాటికి రూ.5 లక్షల కోట్లు GSDPలో ఉంటే ఇప్పుడు రూ.7 లక్షల 35 వేల కోట్లు. ఇంత ప్రతికూలమైన పరిస్థితులలో కూడా దేశంలో after demonetization కొన్ని ఇబ్బందులున్నప్పటికీ కూడా మన రాష్ట్రం బ్రహ్మాండమైన పద్ధతిలో ముందుకు పోతున్నాము. ప్రతిపక్ష సభ్యులు పదే పదే రాష్ట్రం అప్పులలో కూరుకుపోతున్నదనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లే

ప్రయత్నం చేస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారు రీ-ఓరియంటెడ్ తెలంగాణలో ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం అని చెప్పారు. రీ-ఓరియంటెడ్ తెలంగాణలో ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ దేశ ప్రధానిగారు మరియు మంత్రులు తెలంగాణ రాష్ట్రం చాలా గొప్పగా అభివృద్ధి చెందుతున్నదని సర్టిఫికేట్ ఇస్తుంటే ఎవరైనా చూడలేని వారు ఉన్నారంటే అది ప్రతిపక్ష సభ్యులే. తెలంగాణ ఆర్థిక ప్రగతిని, అభివృద్ధిని, గొప్పదనాన్ని చూడలేని వారు మాత్రమే కించపరిచి మాట్లాడతారు.

MR.SPEAKER:- Question No.3018 Minister for Irrigation.

## గిడ్డంగుల నిల్వ సామర్థ్యం పెంపు

ప్రశ్న నెం. 122(3018)

సర్వశ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు), ఆరూరి రమేష్ (వర్థన్నపేట), పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):- గౌరవనీయులైన సాగునీటి మరియు మార్కెటింగ్ శాఖ మంత్రిగారు ద,యచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రం ఏర్పడిన తరువాత వ్యవసాయ మార్కెటింగు శాఖ అదనంగా ఏర్పాటు చేసిన గోదాముల మొత్తం సామర్థ్యం ఎంత;

(ఆ) సదరు గోదాముల సామర్థ్యాన్ని ఏ ప్రయోజనం కోసం ఉపయోగించడమవుతుంది;

(ఇ) సదరు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత; దీనిలో సబ్సిడీ పరిమాణం ఎంత?

**సాగునీటి మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):-** (అ) 18.30 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను మంజూరు చేయడమయింది. అందులో, 14.67 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను పూర్తి చేయడమయింది.

(ఆ) రైతు బంధు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు విత్తనాలు, ఆహార ధాన్యాలు, ఎరువులు మున్నగు వాటిని నిల్వ చేయడానికి ఉపయోగించడమవుతుంది.

(ఇ) సదరు గోదాముల సామర్థ్యం ఏర్పాటు చేయడానికి రూ. 1024.50 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమవుతున్నది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద రూ. 221.22 కోట్ల మొత్తం గ్రాంటును పొందడమయింది.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:-** అధ్యక్షా, కేసీఆర్ గారు స్వయంగా రైతుబిడ్డ కాబట్టి వారి నాయకత్వాన సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు కావాలని, రైతుకు అరుదైన గౌరవం దక్కాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఆలోచనలో భాగంగానే మన ముఖ్యమంత్రి గారి ఆలోచనల మేరకు మన మార్కెట్ శాఖామాత్యులు గిడ్డంగులను నిర్మించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ గిడ్డంగులను అధునాతన టెక్నాలజీతో నిర్మించడం జరిగింది. గతంలో ఉన్న గిడ్డంగులలో ఎలుకలు ఉండేవి, చెదలు వచ్చేవి. ఇప్పుడున్న గిడ్డంగులలో చెదలు రాకుండా ధాన్యాన్ని కాపాడుకునే విధంగా గిడ్డంగులను నిర్మించడం జరిగింది.

**10.40 ఉ.** తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్నటువంటి గిడ్డంగుల సామర్థ్యం ఎంత? రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగులను ఏమైనా ఏజెన్సీలకు అద్దెకు ఇచ్చిందా? ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇచ్చే అవకాశం ఏమైనా ఉన్నదా అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఆరూరి రమేష్:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మించడం జరిగింది. ప్రస్తుతం 18 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను చేపడుతున్నట్లు, 14 లక్షల టన్నుల సామర్థ్యం గల గోదాములు వివిధ రూపంలో ఉన్నాయని మంత్రి గారు చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం గోదాములు నిర్మించడం సంతోషకరం. ఆ గోదాముల నిర్మాణానికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా టెండర్స్‌ని చేపట్టారని తెలిసింది. ఇ -ప్రొక్యూర్ మెంట్ విధానం వల్ల ప్రభుత్వానికి ఏమైనా డబ్బులు ఆదా అయ్యాయా? మిగిలిన డబ్బులతో ఇంకా కొత్తగా గోదాముల నిర్మాణాలను చేపట్టడానికి ఏమైనా అవకాశం ఉందా? నూతనంగా ఏర్పడిన మండలాల్లో కొత్త గోదాములు నిర్మించే యోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా? గతంలో ఎస్సీ, ఎస్టీలు సబ్సిడీతో నిర్మించుకున్న గోదాములను ప్రభుత్వం దేనికైనా ఉపయోగిస్తున్నదా, ఆ విధంగా ఉపయోగించకపోతే వారు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నదని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:-** అధ్యక్షా, రూ. 1,024.50 కోట్లతో 330 గోదాములు నిర్మించాలని ప్రాథమికంగా అనుకున్నప్పటికీ, వాటికి అదనంగా మరో 25 గోదాములను కలిపి 355 గోదాములను నిర్మిస్తున్నట్లుగా ప్రభుత్వం చెప్పడం జరిగింది. మొదట తీసుకున్న 330 గోదాముల నిర్మాణంలో 20 శాతం డబ్బులు అనగా రూ.150 కోట్లు ఆదా అవడం వల్ల అదనంగా తీసుకున్న 25 గోదాములను కూడా కలపగా 18 లక్షల టన్నుల సామర్థ్యం క్రిందకు వస్తుందా అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. గోదాముల్లో రైతులు నిల్వ చేసుకున్న ధాన్యంపై రైతు బంధు పథకం క్రింద ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు,

ఎంత మేరకు రుణాలు ఇచ్చారనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. ఈ ఆదా అయిన డబ్బుల నుంచి ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలానికి మంజూరు చేసిన గోదాముని ఎప్పటిలోపు పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. ఖమ్మంలో డిఆర్‌డిఎ మార్కెట్ ప్రక్కన్న ఉన్న రెండెకరాల స్థలంలో పండ్ల మార్కెట్‌ని ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 4,17, 592 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉన్నాయి. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత 22 లక్షల 47 వేల 552 మెట్రిక్ టన్నులకు మన గోదాముల సామర్థ్యం పెరిగింది. వేర్ హౌసింగ్ గోదాములను ఎట్లా వాడుకుంటున్నారని సభ్యులు అడిగిన విషయంలో మన వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌ను నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు పూర్తిగా ప్రభుత్వ గోదాములనే వాడాలని, ప్రభుత్వ గోదాములు అందుబాటులో లేని సందర్భంలోనే ఇతర గోదాములను వాడాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ గోదాములను ఖాళీగా పెట్టి ప్రైవేట్ గోదాముల్లో మెటీరియల్‌ని పెట్టేవారు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ గోదాములను పూర్తిగా నింపకుండా ప్రైవేట్ గోదాముల్లో మెటీరియల్ పెట్టకూడదని నిర్ణయం తీసుకున్నాము. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌ని నోడల్ ఏజెన్సీగా పెట్టి ఇప్పటివరకు దాదాపు మూడు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నాఫెడ్, హాకా, సీడ్‌కార్పొరేషన్ సంస్థలకు ఇవ్వడం జరిగింది. ఈ మధ్యకాలంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి కూడా ప్రభుత్వ గోదాములను ఇస్తున్నాము. ఇ– ప్రొక్యూర్‌మెంట్ విధానం వల్ల ఏమైనా డబ్బు ఆదా అయిందా, ఆ ఆదా అయిన డబ్బుని ఏవిధంగా ఖర్చు చేశారని సభ్యులు ఆరూరి రమేష్‌గారు అడిగిన విషయంలో, రాష్ట్రప్రభుత్వం అత్యంత పారదర్శకంగా టెండర్స్ నిర్వహించడం వల్ల, టెండర్లు 15 నుంచి 20 శాతం లెస్‌కు పోవడం వల్ల రూ. 150 కోట్లు ఆదా అయ్యాయి. ఈ డబ్బుతో ఇంతకు ముందు కవర్ కాని 34 మండలాల్లో 1,22,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను కొత్తగా మంజూరు చేసి వాటికి టెండర్లను పిలిచి పనుల్లో ముందుకు పోతున్నాము. దాంట్లో భాగంగా సభ్యులు అజయ్ గారు అభ్యర్థన మేరకు రఘునాథపాలెం మండలంలో కొత్తగా గోదామును మంజూరు చేసి టెండర్లు కూడా పూర్తి చేయడం జరిగింది. రాబోవు ఐదారు మాసాల్లోనే ఆ గోదాము నిర్మాణం పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

ఊరు బయట నిర్మించిన గోదాములకు వేబ్రిడ్జ్‌లు, కంపౌండ్ వాల్, సెక్యూరిటీ రూమ్, కరెంట్ సౌకర్యం తదితరాలను సేవింగ్స్ మనీ నుండి చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం పారదర్శకంగా టెండర్స్‌ని నిర్వహిస్తుందనే విషయానికి ఇదే సాక్ష్యం. కొత్త మండలాల్లో డిమాండ్‌కు అనుగుణంగా కొత్త గోదాములను శ్యాంక్షన్ చేసే ప్రయత్నం చేస్తాము. రాష్ట్ర ప్రభుత్వ గోదాములు నిండిన తరువాత అవసరం మేరకు గతంలో సబ్సిడిపై కట్టిన ఎస్సీ, ఎస్టీ గోదాములకు ప్రాధాన్యత ఇస్తామని తెలియజేస్తున్నాను. రైతు బంధు పథకం క్రింద 1,654 మంది రైతులు 20 కోట్ల రూపాయలను ఇప్పటివరకు వినియోగించుకోవడం జరిగింది. అభివృద్ధి చెందుతున్న ఖమ్మం టౌన్‌లో మంచి స్థలాన్ని అందించినట్లైతే రాబోవు రోజుల్లో మార్కెటింగ్ శాఖ తరఫున పండ్ల మార్కెట్‌ని ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

## వెల్‌నెస్ సెంటర్లు

ప్రశ్న నెం.123(2950)

సర్వశ్రీ శ్రీనివాస్ గౌడ్.వి (మహబూబ్‌నగర్), సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక), బానోత్ శంకర్ నాయక్ (మహబూబా బాద్):– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనుదార్లకు, జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఉచిత వైద్య చికిత్సను అందించడానికి ప్రభుత్వం వెల్‌నెస్ కేంద్రాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, ఇప్పటివరకూ ప్రారంభించిన సదరు కేంద్రాల సంఖ్య ఎంత ;

(ఇ) సదరు ప్రయోజనాలను పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత ;

(ఈ) సదరు కేంద్రాల సంఖ్యను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

(ఉ) అయితే, ఆ వివరాలేమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ( డా. సి. లక్ష్మారెడ్డి):–** (అ) అవునండీ.

(ఆ) ప్రభుత్వం రాష్ట్రంలో 14 వెల్‌నెస్ కేంద్రాలను మంజూరు చేసింది.

(ఇ) వాటిలో, ఖైరతాబాదు ప్రాంతీయ ఆసుపత్రి, వనస్థలిపురం ప్రాంతీయ ఆసుపత్రి వద్ద 2 కేంద్రాలను ప్రారంభించడమయింది. మిగిలిన 12 కేంద్రాలను ప్రారంభించడం ప్రాసెస్‌లో ఉన్నది. ఈ కేంద్రాలను త్వరలో ప్రారంభించడమవుతుంది.

(అ) ఖైరతాబాదు-163109

(ఆ) వనస్థలిపురం-77408

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, కోటీశ్వరుల పిల్లలతో సమానంగా, నిన్నటి వరకు ఒక లక్ష మంది నిరుపేద చిన్నారులకు దోమతెరలు, జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బులు, నూనెలు గల లక్ష కె.సి.ఆర్. కిట్స్‌లను అందించినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కే.సి.ఆర్. కిట్స్, ఒంటరి మహిళల పింఛన్లు, వెల్‌నెస్ సెంటర్స్ మొదలైనటువంటి పథకాలు ఉన్నాయి. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కార్పొరేట్ హాస్పిటల్స్ ద్వారా సౌకర్యాలు అందించాలని, టీ.జి.ఒ అధ్యక్షుడిగా, ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి జనరల్ సెక్రటరీగా 10 సంవత్సరాలుగా నేను పోరాటం చేసినప్పటికీ, ఆ విషయమై 72 సమావేశాలు జరిగినప్పటికీ ఎలాంటి స్పష్టత రాలేదు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గాను నెల వారీగా డబ్బులు చెల్లిస్తామని గతంలో ఉద్యోగులు కోరగా ప్రభుత్వం కూడా దానికి అంగీకరించడం జరిగింది. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మంత్రి గారి సమక్షాన ముఖ్యమంత్రి గారిని ఈ విషయమై కోరిన సందర్భంలో, ఉద్యోగులు ప్రభుత్వంలో పనిచేస్తూ నెల నెలా ప్రభుత్వానికెలా డబ్బులు చెల్లిస్తారని, రిటైర్డ్ ఉద్యోగులు డబ్బులెలా చెల్లించగలరని, ఆ విధంగా చెల్లించాల్సిన అవసరం లేదని, ఉద్యోగులకు వైద్యం అందించడం మా బాధ్యత అని ముఖ్యమంత్రి గారు సావధానంగా ఆలోచించి స్వయంగా కార్పొరేట్ ఆసుపత్రులతో మాట్లాడి ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు కానటువంటి జర్నలిస్టులకు కూడా ఉచిత వైద్య సదుపాయం కల్పించడం చాలా గొప్ప కార్యక్రమం అని తెలియజేస్తున్నాను.

10.50 ఉ. ఆరోగ్యశ్రీ మాదిరిగా ఇ.హెచ్.ఎస్.కు కూడా సపరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారా? బ్యాంక్ అకౌంట్, వెబ్‌సైట్ వంటి విషయాల్లో కొత్త సి.ఇ.ఓ.కు బాధ్యతలు అప్పచెప్పాలి. వాళ్లకు సపరేట్ ఆఫీసు మౌలిక సదుపాయాలు ఇచ్చి ఆ డిపార్ట్‌మెంటును సపరేట్ చేశారా, చేయకపోతే ఎప్పటిలోపు చేస్తారని అడుగుతున్నాను. ఆరోగ్యశ్రీ అధికారాలను ఇ.హెచ్.ఎస్., సి.ఇ.ఓ.కి ఇచ్చారా, ఇవ్వకపోతే ఇచ్చే ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. పాత జిల్లాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. మహబూబ్ నగర్ మరియు ఇతర జిల్లాల్లో ఎప్పుడు ఏర్పాటు చేస్తారు., పాత జిల్లాల్లో ఏర్పాటు చేసిన తరువాత కొత్త జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? ఓల్డ్ సిటీలో చాలా మంది ఉద్యోగులు ఉన్నారు. అక్కడ కూడా ఒక వెల్‌నెస్ సెంటరును ఏర్పాటు చేయాలని చాలా మంది అడుగుతున్నారు. ఆ ప్రతిపాదన ఉందా అని అడుగుతున్నాను. వెల్‌నెస్ సెంటర్లలో ఎమ్.ఆర్.ఐ, సి.టి. స్కాన్ వంటివి లేవు. జిల్లాల నుండి వచ్చి నిమ్స్‌లో చూపించుకోవాల్సిన పరిస్థితి ఉంది. నిమ్స్‌లో ప్రభుత్వం డబ్బు చెల్లిస్తుంది. నిమ్స్ రేట్లకు అనుగుణంగా జిల్లాల్లో ఎవరైనా ప్రైవేటు వాళ్లు ముందుకు వచ్చి ఆ రేట్లకే సి.టి.స్కాన్, ఎమ్.ఆర్.ఐ. మేము చేస్తామంటే, జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా అక్కడే చేసుకునే విధంగా ఉంటుంది. టోల్‌ఫ్రీ నెంబరును కూడా ఏర్పాటు చేయాలని అడుగుతున్నాను. రిటైర్డ్ ఉద్యోగులకు వైద్యం అందక గతంలో చాలా మంది చనిపోయారు. ఈ వెల్‌నెస్ సెంటర్లను కొత్త జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసి అందుబాటులోకి తెచ్చినట్లైతే ప్రభుత్వానికి ఇంకా మంచి పేరు వస్తుంది. ఈ స్కీము భారత దేశంలోని ఏ రాష్ట్రం కూడా చేపట్టలేదు. ఇంత మంచి కార్యక్రమాన్ని మీ ముఖ్యమంత్రి గారు ఎలా చేశారని మమ్మల్ని అందరూ అడుగుతున్నారు. మేము కూడా ఆ విధంగా చేసుకుంటామని అంటున్నారు. కనుక వీటిని ఇంకా సమర్థవంతంగా అమలు అయ్యే విధంగా సి.ఇ.ఓ.కు ప్రత్యేక బాధ్యతలు ఇవ్వాలని అడుగుతున్నాను.

**శ్రీ ఎస్. రామలింగా రెడ్డి :–** అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీముల్లో ఉద్యోగులకు, జర్నలిస్టులకు ఉపయోగపడే మంచి స్కీమిది. జర్నలిస్టులు వివిధ పత్రికల్లో పని చేస్తున్నప్పటికీ పత్రికా యజమానులు ఒక్క రూపాయి జీతం ఇవ్వనప్పటికీ, ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడమనేది మంచి స్కీము. జర్నలిస్టులంటే కేవలం వార్తలు సేకరించిన వాళ్లే అని కాకుండా డెస్క్‌ల్లో పని చేసి ఆ వృత్తిలో కొనసాగుతూ, పత్రికల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా, కెమెరా మెన్ ఈ విధంగా రకరకాల పనులు చేసే వారికి ఈ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. జర్నలిస్టులు న్యాయం కోసం వెళితే గత ప్రభుత్వాలు ఎన్‌కౌంటర్‌లో చంపిన చరిత్ర కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలకు ఉంది. అదే జర్నలిస్టుల గురించి కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో చికిత్స అందించడమనేది చాలా గొప్ప విషయం. కానీ, రెండు వెల్‌నెస్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. కాబట్టి, ఇంకా కొన్ని వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జర్నలిస్టు గాని, ఉద్యోగి గాని పట్టణానికి రాగలుగుతారు. కానీ, వారి తల్లిదండ్రులు, వృద్ధులు ఉంటారు కాబట్టి, చిన్న పిల్లల్ని తీసుకుని ఇంత దూరం రావడం కొంత ఇబ్బంది కాబట్టి, మానవతా కోణంలో ఆలోచించి ప్రతి జిల్లా కేంద్రంలో ఒక వెల్‌నెస్ సెంటరును ఏర్పాటు చేయాలని, వేల మంది ఒకే సారి వెల్‌నెస్ సెంటర్లకు రావడం వలన కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. కాబట్టి, ఒక్కొక్కరికి ఒక్కొక్క తేదీని నిర్ణయించి ఆన్‌లైన్ ద్వారా మెస్సేజ్ ఇచ్చే

విధంగా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది జర్నలిస్టులకు కార్డులు ఇవ్వలేదు. పని చేయించుకుని వేతనాలు అప్‌గ్రేడేషన్ కార్డులు ఇవ్వలేదు. మా ప్రాంతంలో ఎవరెవరు జర్నలిస్టులుగా పని చేస్తున్నారనే విషయం ఇక్కడ ఉన్న ఎమ్.ఎల్.ఏలకు తెలుసు. అటువంటి వారికి కూడా వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

**శ్రీ బి. శంకర్ నాయక్ :–** అధ్యక్షా, వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండి సరైన వైద్య సౌకర్యాలు లేక చనిపోయిన సంఘటనలు చాలా చూశాము. పెన్షన్ దారుల కష్టాలైతే వర్ణనాతీతం. సమాజానికి జబ్బు చేసిందని ప్రపంచానికి చెప్పే జర్నలిస్టుల బ్రతుకుల గురించి ఆలోచన చేయాలంటేనే భయపడేవారు. అలాంటి జర్నలిస్టుల జీవితాలను తన 14 సంవత్సరాల ప్రత్యేక రాష్ట్రసాధన కోసం పోరాడిన గౌరవ ముఖ్యమంత్రి గారు చూసి, జర్నలిస్టులకు తప్పకుండా అక్రెడిటెడ్ హెల్త్ కార్డులు ఇవ్వాలని, పెన్షన్ దారులకు కూడా వైద్య సదుపాయం అందించాలని ఆలోచించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా మానుకోట జిల్లా ఏర్పడి సంవత్సర కాలం గడిచింది. ఈ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం. మహబూబాబాద్‌లో 20 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు, 6 వేల అక్రెడిటెడ్ జర్నలిస్టులు చాలా మందికి వెనుకబడి ఉన్నారు. కాబట్టి, మానుకోట వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**శ్రీ సి. లక్ష్మా రెడ్డి :–** అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగస్తులు మరియు జర్నలిస్టులకు ఒక ప్రమాణమైన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు చెప్పినట్లుగా, 10 నుండి 12 సంవత్సరాల నుండి ఈ పథకం గురించి ఉద్యోగులు కొట్లాడడం, ఇంకా అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. ఎన్నో దఫాలుగా చర్చలు జరిగినా అది సఫలం కాలేదు. ముఖ్యమంత్రి గారి సూచన ప్రకారం ఉద్యోగస్తుని దగ్గర నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి స్థాయిలో వైద్య సదుపాయం అందించడానికి కార్పొరేట్ ఆసుపత్రుల వారితో, ఉద్యోగ సంఘాలతో మాట్లాడిన తరువాత సఫలీకృతమై మంచి స్కీమును ప్రారంభించడం జరిగింది. ఈ స్కీములో వారిని కూడా చేర్చుకోవాలని జర్నలిస్టులు అడిగిన తక్షణమే వాళ్లను కూడా ఈ ఎంప్లాయి హెల్త్‌స్కీములో జర్నలిస్టులను జతపరచి మంచి ప్రోగ్రామ్ తయారు చేయడం ద్వారా ఎంతో మందికి సేవలు అందజేయగలిగాము. దీనిలో వెల్‌నెస్ సెంటర్లు అనేది ఒక భాగం. మొత్తం రాష్ట్రంలో 14 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఖైరతాబాదు మరియు వనస్థలిపురంలో రెండు వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించడం జరిగింది. అందులో చాలా పెద్ద మొత్తంలో పేషంట్లను చూడడం జరుగుతోంది. ఆ సెంటర్లలో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకుని వెంటనే మిగతా సెంటర్లను కూడా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. సంగారెడ్డిలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు అయ్యాయి. రెండు మూడు రోజుల్లోనే ఆ రెండు సెంటర్లను ప్రారంభించడం జరుగుతుంది. కూకట్‌పల్లి, నల్గొండ, ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, సిద్ధిపేట, మహబూబ్ నగర్‌లలో పనులు జరుగుతున్నాయి. తొందరలోనే ఆ సెంటర్లు కూడా ప్రారంభించబడతాయి. ఖమ్మం, హైదరాబాదుల్లో స్థలం చూడాల్సిన అవసరం ఉంది. స్థలం దొరికిన వెంటనే ఆ రెండు చోట్ల పనులు మొదలు పెడతాము.

**11.00 ఉ.** శ్రీనివాస్‌గౌడ్ గారు పాత బస్తీకి సంబంధించి వెల్‌నెస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసే విషయాలను ప్రస్తావించారు. యాకత్‌పూరాలో కానీ, చందానగర్ ప్రాంతాల్లో గల నాయకులతో, అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతాల్లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. వెల్‌నెస్ సెంటర్స్‌కి ఎమర్జెన్సీ రోగులు డైరెక్ట్‌గా వెళ్లవచ్చు. నాన్–ఎమర్జెన్సీ రోగులు చిన్న చిన్న జబ్బుల కోసం పెద్ద పెద్ద ఆసుపత్రులకు వెళ్లి సమయం వృధా చేసుకోకుండా వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వెల్‌నెస్ సెంటర్స్‌లో అన్ని రకాల వైద్యం అంటే, అలోపతి, హోమియోపతి, ఆయుర్వేదం, విజ్ఞాన్, స్సిద్ధ, డెంటల్ సర్వీసులన్నిటినీ ఏర్పాటు చేయడం జరిగాయి. రోగులు కోరుకున్న విధానాన్ని సెలెక్ట్ చేసుకుని వైద్యం చేయించుకోవచ్చు. ఈ సెంటర్స్ అన్నీ బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. ఏ పథకమైనా మొదలుపెట్టిన తరువాత కొన్ని ఇబ్బందులు వస్తుంటాయి. కానీ, ఈ స్కీమ్‌లో చాలా తక్కువగా ఇబ్బందులు వచ్చాయి. మా అధికారులు పనుల్ని బాగా చేస్తున్నారు. స్కీమ్‌కి సంబంధించిన వివరాలను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా సి.ఇ.ఓని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆరోగ్యశ్రీ కార్యాలయాన్నే ప్రస్తుతానికి కేటాయించడం జరిగింది. రోగులకు సంబంధించి ఏవైనా బిల్లింగ్ జరుపుకోవాలన్నప్పుడు వేరే ఆఫీస్‌కు కూడా వివరాలను పంపడం జరుగుతున్నది. వారికి సంబంధించిన అకౌంట్స్‌ని పూర్తిగా విభజించడం జరిగింది. శంకర్ నాయక్ గారు కొత్త జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే అవకాశం వుందా అని అడిగారు. పాత పది జిల్లాల్లో ఏర్పాటు చేసిన, వాటి పరిస్థితుల్ని బట్టి కొత్త జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. శ్రీనివాస గౌడ్ గారు ఎమ్.ఆర్.ఐ, సి.టీ స్కాన్‌ను ప్రైవేట్ వారికి ఇచ్చే అవకాశం వుందా అని అడిగారు. ప్రస్తుతానికి ప్రైవేటు వారికి ఇచ్చే అవసరం పడకపోవచ్చు. అన్ని జిల్లా హెడ్ క్వార్టర్లలో సి.టి స్కాన్‌లను, ఎమ్.ఆర్.ఐ సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము.

జర్నలిస్ట్‌లకు సంబంధించి కార్డుల విషయాలు మాకు సంబంధం లేదు. ఎక్రెడిషన్ కార్డుల్ని ఐ.అండ్ పి.ఆర్ వారు ఇస్తారు. కార్డు ఇచ్చిన వారికి చికిత్స అందిస్తాము. ఐ.అండ్ పి.ఆర్ వారితో కో–ఆర్డినేట్ చేసుకుని, కార్డు అందని వారికి కార్డులు వచ్చేందుకు

ప్రయత్నం చేస్తున్నాము. ఈ స్కీమ్ ద్వారా ఇప్పటికే లక్షల మంది ఉద్యోగస్థులకు ఓ.పి సేవలు, ఐ.పి సేవలు అందివ్వడం వల్ల వారు సంతోషంగా వున్నారు. ఈ స్కీమ్‌ను పెట్టినందుకు అందరూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నారు.

## అల్ప సంఖ్యాక వర్గాల వారికి బ్యాంకుల ద్వారా రుణ పథకాలు

L.A.Q. No. 124 (2973)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakuthpura), Mohd Moazam Khan (Bahadurpura), Jafar Hussain (Nampalli), Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abdullah Balala (Malakpet) and Kausar Moinuddin (Karwan):- Will the Chief Minister be pleased to state:

a) whether it is a fact that the Government is implementing bankable loan schemes for the welfare of minorities through State Minorities Finance Corporation;

b) if so, the details of Budgetary sanctions, releases and actual expenditure in the last five financial years and also for the current financial year for the said scheme; and

c) the district-wise and year-wise beneficiaries thereof ?

**MINISTER FOR MINORITIES WELFARE (SRI MOHAMMED MAHMOOD ALI) (DEPUTY CHIEF MNISTER) (DEPUTIZING THE CHIEF MNISTER)**

a) Yes Sir.

b) Year –wise Budget allocation, release and actual expenditure as mentioned below:

(Rs in crores)

| Year | Budgetary | | |
|---|---|---|---|
| | Sanctions | Release | Actual expenditure |
| 2012-13 | 11.77 | 8.17 | 8.17 |
| 2013-14 | 55.35 | 34.61 | 34.61 |
| 2014-15 | 95.00 | 43.69 | 43.69 |
| 2015-16 | 95.00 | 27.70 | 27.70 |
| 2016-17 | 150.00 | 69.00 | 69.00 |
| 2017-18 | 150.00 | 45.00 | 22.50<br>In progress<br>IInd Quarter released |

c) Statement is placed on the Table of the House.

**STATEMENT TO THE LAQ.NO.2973 (Starred)**

**Part-(c)**

**Details of District -wise and Year wise beneficiaries for the last five years as mentioned below:-**

| Sl.No | Name of the District | 2012-13 | 2013-14 | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | Adilabad | 241 | 755 | 189 | 638 | 421 | 64 |
| 2 | Hyderabad | 692 | 1034 | 977 | 4 | 3235 | 1439 |
| 3 | Karimnagar | 215 | 656 | 262 | 432 | 356 | 16 |
| 4 | Khammam | 123 | 332 | 135 | 337 | 252 | 10 |
| 5 | Mahaboobnagar | 407 | 1194 | 202 | 832 | 1115 | 19 |
| 6 | Medak | 372 | 811 | 372 | 136 | 473 | 58 |
| 7 | Nalgonda | 169 | 367 | 186 | 98 | 281 | 4 |
| 8 | Nizamabad | 389 | 1095 | 438 | 632 | 693 | 32 |
| 9 | Ranga Reddy | 372 | 945 | 188 | 331 | 941 | 188 |
| 10 | Warangal (Urban) | 225 | 470 | 352 | 229 | 669 | 35 |
| 11 | Warangal (Rural) | | | | | | 3 |
| 12 | Bhadradri Kothagudem | | | | | | 10 |
| 13 | Jayashanker Bhupalpally | | | | | | 5 |
| 14 | Jagitial | | | | | | 20 |
| 15 | Jangaon | | | | | | - |
| 16 | Jogulamba Gadwal | | | | | | 18 |
| 17 | Kamareddy | | | | | | 1 |
| 18 | Komarambheem (Asifabad) | | | | | | 16 |
| 19 | Mahabubabad | | | | | | 6 |
| 20 | Mancherial | | | | | | 11 |
| 21 | Medchel Malkajgiri | | | | | | 71 |
| 22 | Nagarkurnool | | | | | | 2 |
| 23 | Peddapalli | | | | | | 3 |
| 24 | Nirmal | | | | | | 141 |
| 25 | Sangareddy | | | | | | 61 |
| 26 | Suryapet | | | | | | 4 |
| 27 | Siddipet | | | | | | 18 |
| 28 | Rajanna Sirisilla | | | | | | 1 |
| 29 | Vikarabad | | | | | | 172 |
| 30 | Wanaparthy | | | | | | 5 |
| 31 | Yadadri Bhongir | | | | | | 6 |
| | TOTAL | 3205 | 7659 | 3301 | 3669 | 8436 | 2439 |

جناب جعفر حسین(Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ آج کا یہ جو سوال ہے وہ اقلیتی مالیاتی کارپوریشن کی طرف سے غریب تاجروں کے کاروبار کو develop کرنے کے لئے جو اسکیم حکومت کی جانب سے شروع کی گئی تھی، وہ bankable scheme ہے۔ یہ اسکیم پہلے ہی سے چل رہی تھی، بعد میں حکومت تلنگانہ نے یہ اعلان کیا کہ ہم چھوٹے تاجروں کو دس لاکھ روپے تک لون دیں گے۔ اس سے بہت سے تاجر خوش ہوئے اور انہوں نے آگے بڑھ کر اپنا کاروبار develop کرنے کے لئے درخواستیں دیں۔ میرے علم کے حساب سے 2015-16 میں 1,53,906 درخواستیں آپ کو موصول ہوئیں۔ اس میں یہ تھا کہ 80% سبسڈی حکومت دے گی اور 20% بینک سے لون ملے گا تو ہر آدمی خوش ہوا، اپنا کاروبار disturb ہونے کے باوجود وہ آگے بڑھ کر papers submit کرتے ہوئے اس اسکیم میں participate کیا۔ اسکیم کا تو آپ نے اعلان کیا مگر unfortunately کی بینکرس آپ کے sanction کے بعد بھی ان لوگوں کو لون نہیں دے رہے تھے۔ ان غریب تاجروں کو ستا رہے تھے، باوجودیکہ بینک کا کام صرف اور صرف 20% لون دینے کا ہے، اور 80% ہمارے اقلیتی مالیاتی کارپوریشن سے جا رہا ہے۔ مگر ہمارے پاس سے کسی نے بھی review نہیں کیا کہ اقلیتی مالیاتی کارپوریشن رقم دینے کے باوجود آخر بینک لون کیوں نہیں دے رہا ہے۔ اس کے علاوہ اگر ہم 2015-16 میں دیکھیں گے تو صرف 3,669 applications کو ہم نے clear کیا، اور 2016-17 میں 8,436 applications اور 2017-18 میں 2,439، اس طرح سے جملہ 14,544 applications ہیں۔ تو 1,53,906 میں اگر ہم دیکھیں تو 15,000 applications بھی ہیں، جن میں آدھے سے زیادہ لوگوں کو پیسے نہیں ملے۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ 2015-16 کے بعد کوئی fresh application نہیں لیا گیا۔ ابھی تک ایک application بھی واپس نہیں لیا گیا۔ تو میں منسٹر صاحب خواہش کرتا ہوں کہ آپ فوری نئی درخواستیں بھی لیجئے کیونکہ آج لوگ انتظار میں ہیں، اور جتنی پرانی درخواستیں ہیں، جو جو eligible ہیں، ان کو release کیجئے۔ ابھی جیسا منسٹر صاحب نے بتایا کہ صرف 27 کروڑ روپے ہیں، ایسے ہی 69 and 45 crores تو یہ amount بہت کم ہے۔ آپ جلد سے جلد جاری کیجئے۔ اس کے علاوہ آپ نے Own Your Auto Scheme نکالا تھا۔ لوگوں کو صرف ایک بار آٹو دیا گیا، اس کے بعد سے ابھی تک کوئی آٹو نہیں دیا گیا ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ یہ اسکیم اچھی ہے، مگر اس کا 100% implementation اگر کیا جائے گا تو حکومت تلنگانہ کا بہت بڑا نام ہوگا۔ آج غریب انتظار میں ہے۔ کافی لوگوں نے اپنا پیسہ بھی لگایا ہے۔ تو اس بارے میں آپ سے clear answer چاہتا ہوں اور گزارش کرتا ہوں کہ آپ applications کو جاری رکھئے اور جلد relealse کیجئے۔

جناب محمد محمود علی(Janab Md.Mahamood Ali): اسپیکر صاحب! جعفر حسین صاحب نے جو بات کی، وہ صحیح بات ہے۔ تلنگانہ بننے کے بعد لوگوں کا expectation بہت بڑھ گیا۔ آپ لوگ ماضی میں بھی حکومتوں میں رہے۔ ماضی میں جب لون کے لئے درخواستیں حکومت کی جانب سے لی جاتی تھیں، تو صرف تین چار ہزار درخواستیں آتی تھیں اور amount بھی چھ یا سات کروڑ روپے ہی منظور ہوتا تھا۔ اس مرتبہ تلنگانہ بننے کے بعد سی ایم صاحب نے لون کے بارے میں درخواستیں لیں۔ یقیناً پہلے 50% ہی سبسڈی دی جاتی تھی، لیکن محترم سی ایم صاحب نے 80% سبسڈی کا اعلان کیا۔ جیسا جعفر حسین صاحب نے کہا، اس میں یقیناً 1,53,906 applications آئے۔ لوگوں کا expectation بہت زیادہ ہے۔ اس کے لئے حکومت جو بجٹ منظور کرتی ہے، اس میں جتنا بجٹ موجود رہا وہ release کیا جاتا ہے۔ اس بار ضرور زیادہ سے زیادہ لوگوں کو دینے کی کوشش کی جائے گی۔ اور bankable scheme کا جو مسئلہ ہے، کئی بار ہمارے سکریٹری اور میں نے بھی بینک آفیسرس کو بلا کر میٹنگ لی اور پوچھا کہ لوگوں کو لون کیوں نہیں منظور کیا جا رہا ہے۔ لون نہ دینے کی زیادہ وجہ یہ بھی ہے کہ bankable loan جو 20% ہے، وہ منظور نہیں ہو رہا ہے۔ اس وجہ سے اقلیتیں بہت پریشان ہیں۔ چھ چھ مہینے اور ایک ایک سال چکر لگانے پر بھی بینک کی منظوری نہیں ملتی۔ وہ یا تو زیور deposit کرنے کے لئے کہتے، یا کچھ پیسے deposit کرنے کے لئے کہتے، اسی لئے سی ایم صاحب نے آنے والے سال سے without bankable loan ان شاءاللہ 100% لون دینے کی بات کی ہے۔ آئندہ کسی کو بینک جانے کی ضرورت نہیں پڑے گی۔ سی ایم صاحب ان لوگوں کو 100% loan دینے کی کوشش کر رہے ہیں۔ اس کو ضرور منظور کیا جائے گا۔ Own Your Auto Scheme کے سلسلہ میں پچھلی بار حکومت نے applications مانگے تھے تو تقریباً 1800 applications آئے تھے جن میں 100 applications کو reject کیا گیا کیونکہ ان لوگوں کے نام پر پہلے ہی سے آٹو تھا۔ جس غریب آدمی کے پاس آٹو نہیں ہے، اس کو آٹو دینے کی بات کی گئی تھی۔ مگر اس وقت صرف 1,000 کا کوٹہ تھا جس کی درخواستیں 1,800 آئی تھیں۔ سو درخواستیں reject ہوئی تھیں اور 1,700 کو sanction کیا گیا تھا۔ جعفر صاحب! 1700 کو مکمل دیا گیا۔ ایک ہزار کا اعلان کیا گیا تھا، مگر جب ڈرا کا وقت آیا تو بہت سے لوگوں کے چہروں پر مایوسی نظر آ رہی تھی کیونکہ وہ غریب لوگ تھے۔ وہ سمجھ رہے تھے کہ اگر ہمارا نام ڈرا میں نہیں اٹھے گا تو ہم کو آٹو نہیں ملے گا۔ میں نے اسی وقت سی ایم صاحب سے بات کی تو سی ایم صاحب نے کہا کہ جتنے لوگوں نے درخواستیں دی ہیں، سب ہی کو منظور کیا جائے۔ تو ان سب کو 1,700 آٹو دئے گئے۔ چونکہ غریب لوگوں کو اوپر اٹھانا حکومت کا فرض بنتا ہے، آئندہ اگر کوئی نئی اسکیم آئی تو ان شاءاللہ ضرور demand کے حساب سے مزید آٹو دئے جائیں گے۔ بہت سے لوگ آ کر آٹو مانگتے رہتے ہیں۔ کیونکہ 50% پر آٹو دیا گیا۔ روزآنہ جس آٹو والے کو باہر تین چار سو روپے دینا پڑتا تھا، بینک میں سو روپے میں اس کا لون clear ہو رہا تھا۔ اس اسکیم کو ان شاءاللہ آئندہ سال پھر شروع کرنے کی کوشش کی جائے گی۔ ان 1,700 applications میں سے تیس چالیس applications جو pending ہیں، ان شاءاللہ ان کو بھی clear کر دیا جائے گا۔ شکریہ۔

## 11.10 ఉ. కరీంనగర్ పట్టణంలో కొత్త పోలీస్ స్టేషన్లు

ప్రశ్న నెం. 125 (267-సి)

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):- గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కరీంనగర్ జిల్లాలో జనాభా నిష్పత్తి ప్రకారం సరిపోయినన్ని పోలీసు స్టేషన్లు, దానిలో సిబ్బంది ఉన్నారా;

(ఆ) లేనట్లయితే, పోలీసు స్టేషన్ల సంఖ్యను, దానిలో సిబ్బందిని పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రస్తుతం ఉందా;

(ఇ) అయితే సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):-** (అ) అవునండీ, కరీంనగర్ పట్టణం శివారులను వర్తింపు చేస్తూ కరీంనగర్ పట్టణంలో 05 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు ఉన్నాయి. అవి క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | పోలీస్ స్టేషన్లు |
|---|---|
| 1. | కరీంనగర్ వన్‌టౌన్ |
| 2. | కరీంనగర్ టూటౌన్ |
| 3. | కరీంనగర్ త్రీటౌన్ |
| 4. | కరీంనగర్ రూరల్ |
| 5. | కొత్త పల్లి (కొత్త పోలీస్ స్టేషన్) |
| 6. | కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ |

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ గంగుల కమలాకర్:-** అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇస్తూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు. 2011 సంవత్సరంలో మూడు పోలీస్ స్టేషన్లు కరీంనగర్‌లో ఉండేవి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పట్టణ ఆధునికీకరణలో భాగంగా కరీంనగర్ పట్టణానికి చాలా మంది వలస రావడం వల్ల జనాభా పెరిగిపోయింది. జనాభాకు అనుగుణంగా పోలీసు సిబ్బంది, పోలీస్ స్టేషన్లు లేవు. లా అండ్ ఆర్డర్‌లో బిపిఆర్‌డి (బ్యూరో ఆఫ్ పోలీస్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్) ప్రకారం 550 మంది జనాభాకు ఒక్క పోలీసు ఉండాలి. కరీంనగర్ నగరంలో 1500 జనాభాకు ఒక్క పోలీసు కూడా లేరు. మూడు టౌన్లలో పోలీసు స్టేషన్లు పెట్టారు. అవి సరిపోవు, సిబ్బంది కూడా సరిపోరు. కాబట్టి కరీంనగర్‌లో ఒక లేక్‌వ్యూ పోలీస్ స్టేషన్‌ను అదనంగా ఇవ్వాలని అడుగుతున్నాను. పట్టణంలో 4వ టౌన్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని అడుగుతున్నాను. తగిన సిబ్బంది కావాలని, లా అండ్ ఆర్డర్‌లో బిపిఆర్‌డిని మెయిన్‌టేన్ చేయాలని గౌరవ మంత్రిగారిని, గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. ట్రాఫిక్ విషయానికి వస్తే, కరీంనగర్‌లో సుమారు నాలుగు లక్షల జనాభా ఉన్నది. ఇక్కడ రోజు 8వేల ఆటోలు తిరిగే పరిస్థితి ఉన్నది. ట్రాఫిక్ నియంత్రణ లేదు. పోలీసు స్టేషన్లలో కేవలం 66మంది కానిస్టేబుల్స్ మాత్రమే ఉన్నారు. మనకు 180 మంది కానిస్టేబుల్స్ కావాలి. డిమాండ్‌కు అనుగుణంగా మీరు పోలీసు సిబ్బందిని నియమించాల్సిందిగా కోరుతున్నాను. ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడం వల్ల నియంత్రణ జరగడం లేదు. కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ లేక భయంకరమైన వాతావరణం ఉన్నది. వెంటనే ట్రాఫిక్ సిబ్బందిని పెంచమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ సుమారు 20 జంక్షన్లు ఉన్నాయి. 50 పాయింట్లు ఉన్నాయి. సిటీ పెరగడం లేదు కానీ జనాభా పెరుగుతున్నది. 150 మంది హోం గార్డులతోపాటు అదనపు ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయకపోతే ట్రాఫిక్ నియంత్రణ ఉండదు. కరీంనగర్‌లో సిబ్బందిని పెంచమని గౌరవమంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, కరీంనగర్ వన్‌టౌన్‌లో 55 మంది సిబ్బంది ఉన్నారు, టూ టౌన్‌లో 70 మంది, త్రీ టౌన్‌లో 55 మంది, రూరల్‌లో 55 మంది, కొత్త పల్లి పోలీస్ స్టేషన్‌లో 20 మంది, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో 90 మంది సిబ్బంది ఉన్నారు. వీరు కాక హోంగార్డులు 90 మంది ఉన్నారు. కరీంనగర్ టౌన్‌లో మొత్తం 444మంది సిబ్బంది ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కరీంనగర్ జనాభా రెండు లక్షల అరవై ఒక్క వేల ఒక వంద ఎనభై అయిదు. పోలీసు పబ్లిక్ రేషియో ప్రకారంగా, 585 మందికి ఒక్క పోలీసు ఉంటారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సిఫార్సు మేరకు 1:568 మంది కాబట్టి సంఖ్య కంటే ఎక్కువగా ఉన్నట్లు అర్థమౌతోంది. గత సంవత్సరం మే నెలలో ముఖ్యమంత్రిగారు సమీక్ష సమావేశంలో కరీంనగర్‌లో కమీషనరేట్‌ను, ఒక కమాండ్ అండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రతిపాదనలు రావాల్సి ఉన్నది. వచ్చిన తర్వాత అవి కూడా మంజూరు చేస్తాము. కరీంనగర్ పోలీసులను పటిష్టపరచడమైనది. 2000 సిసి కెమేరాలను ఏర్పాటు చేశాము. ప్రభుత్వం మరియు కమ్యూనిటీ పరంగా వీటిని పెట్టడం జరిగింది. ప్రస్తుతం పెట్రోలింగ్ వాహనాలతోపాటు మూడు ఇంటర్ సేఫ్టీ వాహనాలు కూడా ఉన్నాయి.13 బ్లూ కోల్ట్ వాహనాలు ఉన్నాయి. గతం కన్నా కరీంనగర్‌లో బ్రహ్మాండంగా పోలీసు సంఖ్య పెరిగింది. పోలీసు స్టేషన్లు పెరిగాయి. నిష్పత్తి ప్రకారంగా కరెక్ట్‌గానే పోలీసులు ఉన్నారు. కరీంనగర్‌కు ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు సమావేశంలో చెప్పారు. అది కూడా పరిశీలనలో ఉన్నది. అనుమతులు రాగానే తప్పకుండా మంజూరు చేస్తాము. కరీంనగర్‌లో లా అండ్ ఆర్డర్ బాగున్నది, అన్ని పరిస్థితులు

చక్కబడుతున్నాయి. ప్రభుత్వం తప్పకుండా టైమ్ టు టైమ్ అవసరాన్ని బట్టి ఏదైనా శాంక్షన్ చేయడానికి వెనకాడదని కమలాకర్‌గారికి మనవి చేస్తున్నాను.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన

ప్రశ్న నెం.126(248–సి)

సర్వశ్రీ వేముల వీరేశం (నక్రేకల్), దాస్యం వినయ్ భాస్కర్ (వరంగల్–వెస్ట్):– గౌరవనీయులైన హోం, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి తీసుకున్న చర్యలేమిటి ;

(ఆ) ఆ వివరాలు ఏమిటి ;

(ఇ)ఇప్పటివరకు రక్షించిన బాలల సంఖ్య ఎంత, బాల కార్మికుల వ్యవస్థ నుండి పునరావాసం కల్పించిన బాలల సంఖ్య ఎంత?

**హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్శింహారెడ్డి):**-(అ) 2016, బాల కార్మిక (పి అండ్ ఆర్) సవరణ చట్టపు నిబంధనల ప్రకారం రాష్ట్రంలో బాల కార్మికులను రక్షించి, పునరావాసం కల్పించేందుకు కార్మిక శాఖ ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహిస్తున్నది.

● హానికర, ప్రమాదకర ఉపాధులలో పని చేస్తున్న బాలలను సదరు ఉద్యోగాల నుండి ఉపసంహరించి, వారిని ప్రభుత్వ హాస్టళ్లలోను, జాతీయ బాల కార్మిక ప్రాజెక్టు శిక్షణా కేంద్రాలలోను చేర్పించడమవుతున్నది.

● బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి జాతీయ బాలల కార్మికుల ప్రాజెక్టుల సమర్థ నిర్వహణ నిమిత్తం కార్మిక శాఖ వర్క్ షాప్‌లను కూడా నిర్వహించింది. బాల కార్మికులకు విద్య, నైపుణ్యాభివృద్ధిని కల్పించే నిమిత్తం వారు జీవన స్రవంతిలోకి చేరే వరకు కొత్తగా ఏర్పడిన జిల్లాలన్నింటిలో జిల్లా ప్రాజెక్టు సొసైటీలను రిజిస్టరు చేయడమయింది.

(ఆ) ఎ. 2016, బాల కార్మిక(పి అండ్ ఆర్) సవరణ చట్టంలోని 3వ విభాగం, 1988 దుకాణాలు, సంస్థల చట్టంలో 20వ విభాగం క్రింద గుర్తించిన అతిక్రమణ చర్యలపై పొరపాటు చేసిన మేనేజ్‌మెంట్లకు వ్యతిరేకంగా ఈ శాఖ ప్రత్యేక చర్యలను నిర్వహించి, ప్రాసిక్యూషన్లను ప్రారంభించడమయింది.

బి. ఉమ్మడిగా పోలీసు, కార్మిక శాఖల ద్వారా రెగ్యులర్‌గా "ఆపరేషన్ స్మైల్" అనే ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించడమవుతున్నది.

(ఇ) ఎ. 2.6.2014 నుండి 31.10.2016 మధ్య కాలంలో 1620 తనిఖీలను నిర్వహించి, 1706 మంది బాలలను రక్షించడమయింది. 1085 అతిక్రమణలను గుర్తించి, 2016, బాలకార్మిక (పి అండ్ ఆర్) సవరణ చట్టంలోని 3వ విభాగం క్రింద, 1988 దుకాణాలు, సంస్థల చట్టంలోని 20వ విభాగం క్రింద గుర్తించిన అతిక్రమణలపై పొరపాటు చేసిన 1085 మంది మేనేజ్‌మెంట్లపై ప్రాసిక్యూషన్లను ప్రారంభించడమయింది.

బి. పోలీసు, కార్మిక శాఖలు ఉమ్మడిగా నిర్వహించిన "ఆపరేషన్ స్మైల్" క్రింద ప్రత్యేక డ్రైవ్ సమయంలో 8874 మంది బాలలను రక్షించి, వారికి పునరావాసం కల్పించడమయింది.

**11.20 ఉ.** **శ్రీ వేముల వీరేశం:–** అధ్యక్షా, పోలీస్ శాఖ, కార్మిక శాఖ జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా ఆపరేషన్ స్మైల్ క్రింద చేస్తున్నటువంటి డ్రైవ్‌లో ఏ సెక్టార్‌లో ఎంత మంది బాల కార్మికులను గుర్తించారు. గాజుల పరిశ్రమలో బాల కార్మికులు చాలా మంది పనిచేస్తున్నారు. వారికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారో మంత్రి గారు చెప్పాలి. పరిశ్రమ యాజమాన్యంపై ఏ విధమైన కేసులు పెట్టారు? ఇప్పటివరకూ గుర్తించిన బాలకార్మికుల రక్షణ విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? వాళ్ల ఎడ్యుకేషన్ విషయంలో ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? స్కూల్, కాలేజ్ హాస్టల్స్‌లో వారిని చేర్పించారా లేదా? గుర్తించినటువంటి బాలకార్మికులలో మహిళలుంటే, వారి ఎడ్యుకేషన్ విషయంలో, రక్షణ విషయంలో ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? ఈ బాల కార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం, వాళ్ల, తల్లిదండ్రుల యొక్క ఆర్థిక పరిస్థితులే అధ్యక్షా. వాళ్ల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం, వారికి ఉపాధి కలిగించడం కోసం ఏమైనా చర్యలు చేపడుతున్నారా? చాలా మంది పలుకుబడి ఉన్న వ్యక్తుల ఇళ్ల దగ్గర బాల కార్మికులు పనిచేస్తున్నారు. ఆపరేషన్ స్మైల్ ద్వారా ఆ పలుకుబడి ఉన్న వ్యక్తులపైన కేసులు నమోదు చేస్తున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ డి. వినయ్ భాస్కర్:–** అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో బాల కార్మిక నిర్మూలన కోసం అనేక చట్టాలను రూపొందించిన విషయం మనకు తెలుసు. ఇవేవి కూడా క్షేత్ర స్థాయిలో అమలుకావడం లేదు. ఇటుకల తయారీలు, లెథర్ ఇండస్ట్రీస్, బ్యాంగిల్ మాన్యుఫ్యాక్చరింగ్ లేక భవన నిర్మాణ రంగంలో అనేక మంది బాల కార్మికులు పనిచేస్తున్నారు. ఈ విషయం మనకు తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ బాలకార్మికుల నిర్మూలన కోసం అనేక చట్టాలు తేవడం హర్షణీయం. అందులో భాగంగా ఆపరేషన్ స్మైల్ క్రింద పోలీస్, లేబర్ డిపార్ట్‌మెంట్స్ సంయుక్తంగా పనిచేసి చాలా మందిని రెస్క్యూ చేశారని పత్రికలలో చూశాము. ఆ విధంగా ఎంత మందిని రెస్క్యూ చేశారు? వారిని ఏ విధంగా సంరక్షించారు? ఏ

తీరుగా రెస్క్యూ చేసి వాళ్లకు విద్య నేర్పిస్తున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను. గత నెలలో ఒక సదస్సు జరిగింది, దానికి మీరు కూడా హాజరయ్యారు. కర్నాటకలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ క్రింద ఒక సదస్సు నిర్వహించారు. ఆ రోజు ఆ సదస్సుకు మీరు కూడా వచ్చారు. మీతోపాటు అయిదు మంది శాసనసభ్యులు వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అటువంటి సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. దాన్ని ఎప్పుడు నిర్వహిస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** 2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణలో మూడు లక్షల డెబ్బై రెండు వేల అయిదు వందల ఎనభై రెండు మంది బాలకార్మికులు ఉన్నారు. 2013 వ సంవత్సరం రాజీవ్ విద్యా మిషన్ వారి రిపోర్ట్ ప్రకారం "నలభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఏడు" మంది పిల్లలు డ్రాప్ అవుట్ అయ్యారు. తెలంగాణలో బాలకార్మికులు, ఎక్కువగా వ్యవసాయ రంగం, హోటల్స్, దాబాలు, గృహ సంబంధిత పనులలో, నిర్మాణ రంగం, దుఖాణాలు మరియు సంస్థలు, చిన్న ఫ్యాక్టరీలు, వీధి అమ్మకాలు, చెత్త ఏరుకోవడం, సేకరించడం వంటి పనులలో ఎక్కువగా ఉన్నారు. కార్మిక శాఖ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు బాలకార్మిక (నిషేధం & నియంత్రణ) చట్టం, తెలంగాణ షాప్స్ – ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, బీడి మరియు సిగార్ వర్కర్స్ యాక్ట్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్ వంటి చట్టాలను అమలు చేస్తుంది. ఎంసి మెహతా వర్సెస్ తమిళనాడు కేసులో గౌరవ సుప్రీంకోర్టు కేసు ఆదేశాలను అనుసరించి, ఎవరైతే చట్టం నిషేధించిన ప్రమాదకర వృత్తులలో బాల కార్మికులను పనిలో పెట్టుకుంటారో వారిపై కోర్టు ప్రాసిక్యూషన్ చేయడం మరియు ఒక్కొక్క బాలకార్మికుని పేరు మీద ఇరవై వేల రూపాయలు (Rs. 20,000) యాజమాన్యాల నుండి వసూలు చేసి బాల కార్మికుల సంక్షేమ మరియు పునరావాసం కోసం జిల్లా కలెక్టర్ వద్ద డిపాజిట్ చేస్తున్నాం. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకూ నలభై అయిదు లక్షల నలభై వేల ఎనభై ఎనిమిది రూపాయల (Rs.45,44,088) డిపాజిట్ చేయడం జరిగింది. యాజమాన్యాలపై కనీస వేతన చట్టం అనుసరించి చర్యలు చేపట్టడం జరుగుతుంది. తెలంగాణలోని మొత్తం ముప్పై ఒకటి (31) జిల్లాలలో నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (NCLP) క్రింద ప్రాజెక్ట్ సొసైటీలు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి పాత జిల్లాలు ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్‌లలో యాభై, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (NCLP) స్కూల్స్ ఏర్పాటు చేసి, 1564 మంది బాలకార్మికులను ఈ స్కూల్సలలో జాయిన్ చేశాము. మిగతా జిల్లాలలో సైతం నేషనల్ చైల్డ్‌లేబర్ ప్రాజెక్ట్‌స్కూల్స్ ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించడానికి అవసరమైన నిధుల కొరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడమయింది. సర్వే తరువాత బాలకార్మికుల సంఖ్యను బట్టి నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ స్కూల్స్ ప్రారంభిస్తాము. బాలకార్మికుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాము. రాష్ట్రస్థాయిలో బాల కార్మిక నిర్మూలన కొరకు తగిన చర్యలు తీసుకొనుటకు చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో స్టేట్ లెవల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రెడ్ కార్డ్ టు చైల్డ్‌లేబర్ పేరుతో పోస్టర్ విడుదల చేసి, ఎన్‌జీఓలతో కలసి ప్రచార మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ లెవల్ టాస్క్ ఫోర్స్ కమిటీ మరియు మండల స్థాయిలో మండల లెవల్ టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.

**11.30 ఉ.** స్టేట్ ట్రాన్స్ పోర్ట్ సెంటర్, డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటుచేసి నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు మరియు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ వారి సలహాలతో ఎప్పటికప్పుడు కార్యాచరణ ప్రణాళికలను తయారు చేసుకొని అమలు చేస్తున్నాము. ప్రతి సంవత్సరం జూన్, 12 నాడు బాలల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము.

గాజుల తయారీ పరిశ్రమలలో, హోటళ్లలో, మెకానిక్ షాపులలో బాల కార్మికులను గుర్తించడం జరిగింది. బాల కార్మిక నిషేధ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పటివరకు 8,874యాజమాన్యాల మీద కేసులు నమోదుచేసి యాక్షన్ తీసుకోవడం జరిగింది. వినయ్ భాస్కర్ అడిగినట్లుగా ఇప్పటికే సెప్టెంబర్,2016లో వర్క్‌షాపు నిర్వహించడం జరిగింది. అలాగే ప్రజాప్రతినిధులతో ఇలాంటి సదస్సులు త్వరలోనే నిర్వహించబోతున్నాము.

MR.SPEAKER:- Question hour is over. Remaining questions are postponed. Now, adjournment Motions.

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు కార్పోరేట్ కళాశాలల యాజమాన్యాల అరాచకాలు, అధిక ఫీజుల వసూళ్లు, విద్యార్థులపై వేధింపుల కారణంగా ఆ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనంపై విచారణ జరిపించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు అనేక జిల్లాలలో విలువైన ప్రభుత్వ భూములు దురాక్రమణకు గురవుతున్నందున ఆ భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని ఆ భూములను సంరక్షించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ ఆర్. కృష్ణయ్య గారు మరియు ఇతర సభ్యులు ప్రభుత్వ ఉద్యోగ కల్పన హామీని నెరవేర్చాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

4. శ్రీ సున్నం రాజయ్య గారు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనాల చెల్లింపు, పి.ఎఫ్, ఇఎస్ఐ, వైద్య సౌకర్యం కల్పన తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR.SPEAKER: - Now, Zero hour.

## జీరో అవర్

**శ్రీ హన్‌మంత్ షిండే (జుక్కల్):-** అధ్యక్షా, నిజాంసాగర్ ప్రాజెక్టు 1405 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకుండలా ఉన్నది. వరద గేట్ల ద్వారా ఎస్సారెస్పీకి 16వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అయితే ఈ డ్యాంపైన నాలుగు ప్రధాన ప్రదేశాలున్నాయి. ఒకటి హెడ్‌స్లూయిస్, రెండవది విద్యుత్ ఉత్పాదన కేంద్రం, ఇది పన్నెండు గేట్ల సముదాయం, మూడవది పదహారు గేట్ల సముదాయం, నాలుగవది ఇర్వై గేట్ల సముదాయం. ఈ నాలుగు ప్రదేశాలకు గేట్లకు వెళ్లడానికి సింగిల్ లేన్ బి.టి రోడ్లు పాడైపోయాయి. వీటిని వెంటనే రీలేయింగ్ చేయడంతోబాటు సింగిల్ లేన్ బి.టి రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరణ చేయాలని, అలాగే పదహారు గేట్ల కింద ఒక లో లెవల్ కాజ్‌వే ఉన్నది. నీళ్లు సర్‌ప్లస్ అయినప్పుడు ఆ కాజ్‌వే ద్వారా ప్రయాణించే అయిదు గ్రామాల ప్రజలకు అసౌకర్యంగా ఉన్నందున దానిని హైలెవల్ బ్రిడ్జిగా ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ పదహారు గేట్లకు చేరుకునే మార్గాన్ని డబుల్ లేన్‌గా విస్తరణ చేయాలని మీ ద్వారా ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, జుక్కల్ శాసనసభ్యులు హన్‌మంత్‌షిండే గారు నిజాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మూడు విషయాలు చెప్పారు. త్వరలోనే వారిని, సంబంధిత చీఫ్ ఇంజనీర్‌ను పిలిచి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

**శ్రీ డి. మాధవరెడ్డి (నర్సంపేట ):-** అధ్యక్షా, భూపాలపల్లి జిల్లా, మంగపేట మండలం, కమలాపురం గ్రామంలో బిల్ట్ పరిశ్రమను 1975 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గారు ప్రారంభించి నాటి నుంచి 2015 వరకు ఆ పరిశ్రమ ప్రత్యక్షంగా వెయ్యి మందికి, పరోక్షంగా రెండు వేల మందికి ఉపాధి కల్పించింది. 2015లో ఆ పరిశ్రమ యాజమాన్యం వారి ముడిసరుకు ఖరీదైనదని చెప్పి, గిట్టుబాటు లేదని మూతపెట్టిన సంగతి గతంలో కూడా గుర్తుచేశాము. ప్రభుత్వం రూ.30 కోట్లు రాయితీ ఇచ్చి ఆ పరిశ్రమను నడపాలని ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసినందున ఆ సమస్యను పరిష్కరించి కార్మికులకు చెల్లించాల్సిన 30 మాసాల జీతాల చెల్లింపు గురించి సదరు యాజమాన్యాన్ని పిలిపించి సమస్య పరిష్కరించి కార్మికులను ఆదుకొని ఆ పరిశ్రమను పునఃప్రారంభించాలని మీద్వారా పరిశ్రమల శాఖామాత్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. తప్పనిసరిగా ఆ కార్మికులకు న్యాయం జరిగేటట్లు పరిష్కార ప్రయత్నం చేస్తాము.

**శ్రీ నల్లాల ఓదేలు(చెన్నూరు):-** అధ్యక్షా, చెన్నూరు నియోజకవర్గం మందమర్రి పట్టణం పారిశ్రామిక ప్రాంతం. ఆ ప్రాంతంలో డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాల లేక విద్యార్థినీ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మందమర్రి సుమారు లక్ష మంది జనాభా ఉన్న పట్టణం. అక్కడి నుండి మంచిర్యాలకు ఇతర ప్రాంతాలకు వలసబోయే పరిస్థితి ఉన్నది. ఇది 2015 నుంచి పెండింగులో ఉన్నది. మందమర్రిలో డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాలను మంజూరు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ ఎన్. ఇంద్రకరణ్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు నల్లాల ఓదేలు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. ఈ అంశాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:-** అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం వైద్య మరియు ఆరోగ్య శాఖకు సంబంధించినది. మా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఒక మంచి ప్రభుత్వాస్పత్రి నిర్మాణం చేపట్టి మూడు సంవత్సరాలైంది. కానీ ఇప్పటివరకు డాక్టర్లను నియమించి అందుబాటులోకి తీసుకురాలేదు. కాబట్టి ఆ హాస్పటల్‌ను వెంటనే ప్రారంభించి, అక్కడి ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్‌చేసుకున్నాము. గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

**శ్రీ దాసరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి):-** అధ్యక్షా, పెద్దపల్లి పట్టణం మండల కేంద్రంగా ఏర్పడింది. అక్కడ మన ప్రభుత్వ పెద్దలు ఆరోగ్య విషయంలో తీసుకున్న చర్యలతో పెద్దపల్లి ఆస్పత్రి చాలా ఎక్కువ మంది రోగులతో నిండిపోతున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని అప్‌గ్రేడ్ చేసేందుకు నూతన భవనం ఏర్పాటు చేయాలని చెప్పినప్పటికీ ఇప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఎప్పటిలోగా ఆ ఆస్పత్రి అప్‌గ్రేడ్ అవుతుందనేది చెప్పాలి. అలాగే కూనారంలో ఒక ఆస్పత్రి భవనం మరియు ఫర్నీచర్ ఉన్నది. ఇందులో కూడా డాక్టర్లను నియమించినట్లైతే ప్రజలకు అందుబాటులో ఉంటుంది. కాబట్టి గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనేది తెలియజేయాలని కోరుతున్నాను.

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, ఇది హోం శాఖామాత్యులకు సంబంధించినది. గత 27 సంవత్సరాలుగా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా చేరిన వారు ఇప్పటివరకు పదోన్నతులు లేక కానిస్టేబుల్స్‌గానే ఉండిపోతున్నారు. పోలీసు శాఖ తప్ప మరే శాఖలో ఇలాంటి పరిస్థితి లేదు. ఇతర శాఖలలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరినవారు, రెవెన్యూ శాఖలో అయితే తహశీల్దారుగా, అదే పోలీసు శాఖలో ఎస్.ఐగా చేరినవారు డిఎస్‌పి, ఏసిపిలుగా పదోన్నతులు పొందుతున్నారు. కాని కానిస్టేబుళ్లకు ఇప్పటివరకు పదోన్నతులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా కానిస్టేబుళ్లకు ప్రత్యేక పీఆర్‌సి కావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వారి యూనిఫాంకు సంబంధించి సంవత్సరానికి రెండు డ్రెస్సులకు గాను రూ.7,500 అలవెన్స్ ఇవ్వాలని, వీరిని రాష్ట్రకేడర్‌లో కలపకుండా కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్లను సెపరేట్‌గా ఉంచాలని, వారికి పదిహేను, ఇరవై సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకునేవరకు పదోన్నతి వచ్చే విధంగా చూడాలి. అంతేకాకుండా ఈ కానిస్టేబుళ్లకు అదనంగా బేసిక్‌లో ఒక ప్రత్యేకమైన ఇంక్రిమెంటు ఇవ్వాలని, పెట్రోల్ అలవెన్స్ కింద నెలకు 20 లీటర్లకు డబ్బులు చెల్లించాలని పెద్దఎత్తున డిమాండ్ చేస్తున్నారు. వివిధ రకాల సమస్యలను అధిగమించడానికి పోలీసుశాఖ పై అధికారులతో ముఖ్యమంత్రిగారు సమావేశాలు పెట్టుకుంటున్నట్లుగా కిందిస్థాయి ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవడం కోసం కానిస్టేబుల్ ప్రతినిధులతో కూడా సమావేశం ఏర్పాటుచేసి వారి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కానిస్టేబుళ్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

11.40 ఉ. **శ్రీ పుట్టా మధుకర్ (మంథని):–** అధ్యక్షా, ఇది శాసన సభ్యులందరికి సంబధించిన విషయం. కావున, హోం శాఖా మంత్రి గారు దీనిని వినాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాల వల్ల తెలంగాణ ప్రజలందరూ సంతోషంగా ఉన్నప్పటికీ, మనందరి అంగరక్షకులు చాలా బాధలో ఉన్నారు. ఆర్డర్ టు సర్వ్ క్రింద పంపించడం వల్ల వారు ఇబ్బందుల్లో ఉన్నారు. కావున, వెంటనే వాళ్లని వాళ్ల జిల్లాకు పంపించాలని కోరుతున్నారు. వాళ్లకు హెచ్‌ఆర్‌ఏ కూడా తక్కువ ఇస్తున్నారు. బయట ఒక పోలీసుతో మొన్న మాట్లాడుతున్నప్పుడు అతను కంట నీరు పెట్టుకోవడం జరిగింది. చాలా ఘోరమైన పరిస్థితి ఉంది. కావున, వెంటనే వాళ్లను వాళ్ల పాత జిల్లాలకు పంపించాలని కోరుతున్నాను. అంగరక్షకులు బాధతో ఉన్నట్లైతే మనల్ని రక్షించడం కూడా కష్టం అవుతున్నందున హోం శాఖ మంత్రి గారు వెంటనే దీనిపై స్పందించాలని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన విధంగా, కొత్త జిల్లాలు ఏర్పడిన సందర్భంలో తాత్కాలికంగా చాలా మందిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. వాళ్లను వారి ప్లేసుల్లోకి తీసుకొని వచ్చేందుకు ఈ మధ్యనే వెయ్యి మంది కానిస్టేబుల్స్‌ని, ఎస్ఐలను అపాయింట్ చేశాము. ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు. రెండు, మూడు నెలల్లో శిక్షణ ముగిసిన తరువాత వాళ్లని వాళ్ల వాళ్ల ప్లేసుల్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తాము.

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): اسپیکر صاحب! آج شہر حیدرآباد میں سب سے بڑا مسئلہ ٹرافک جام کا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ اگر شہر حیدرآباد کو ٹرافک فری کرنا ہے تو آپ کے لئے ان چیزوں پر اقدام کرنا بہت ضروری ہے۔ آج اس ٹرافک کی وجہ سے شہر حیدرآباد میں آلودگی ہو رہی ہے جس سے کئی لوگوں کی صحت بگڑ رہی ہے اور بیماریاں آرہی ہیں۔ اور proper road widening نہ ہونے کی وجہ سے شہر حیدرآباد کے ہر پارٹی کے ایم ایل ایز سڑکوں کی توسیع کے لئے حکومت کو تجاویز دیے ہوئے ہیں، لیکن آج تک سڑکوں کی توسیع کے کام رکے ہوئے ہیں۔ میں یہ بھی کہنا چاہتا ہوں کہ اگر آپ جلد سے جلد road widening کریں گے تو ٹرافک کے problems دور ہوں گے۔ آج شہر حیدرآباد میں فٹ پاتھ نہیں ہیں، آج شہر حیدرآباد میں junction improvement بہت ضروری ہو چکا ہے۔ اگر آپ junction improvement کریں گے تو ٹرافک کا problem دور ہوسکتا ہے۔ اور پبلک ٹرانسپورٹ کے لئے facilities نہیں ہیں، بسوں کے لئے بس اسٹانڈس نہیں ہیں، آٹوز کے لئے آٹو اسٹانڈس نہیں ہیں اور کیبس کے لئے ان کا کوئی اسٹانڈ نہیں ہے، bad condition of roads کی وجہ سے بھی یہ سارے مسائل ہیں۔ اسپیکر صاحب! Zero Hour میں ہی ہم کو یہ سب بولنا پڑتا ہے، اس لئے بولنا پڑتا ہے کہ آج شہر حیدرآباد میں سارے تلنگانہ کے ایم ایل ایز آتے ہیں، چیف منسٹر صاحب یہاں رہتے ہیں، گورنر صاحب یہاں رہتے ہیں اور آپ خود بھی یہاں رہتے ہیں۔ آج شہر حیدرآباد میں کس طریقہ سے ٹرافک کا problem ہو رہا ہے، آپ خود دیکھتے ہیں، آپ دن رات گاڑیوں میں پھرتے ہیں، آج سڑکیں صحیح نہ ہونے کی وجہ سے ٹرافک کا مسئلہ ہو رہا ہے۔ آج شہر حیدرآباد میں جو ٹرافک پولیس ہے، یہ پبلک کو صحیح راستہ پر چلانے کے لئے نہیں ہے، بلکہ یہ صرف چالانات کرکے اپنا وقت ضائع کر رہے ہیں۔ اگر یہ صحیح طریقہ سے کام کریں تو حیدرآباد میں ٹرافک کا مسئلہ دور ہوسکتا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ آج یہ ایک بہت اہم مسئلہ ہے۔ میں نے یہ ساری چیزیں جو آپ کے سامنے رکھی ہیں، ان پر جلد سے جلد عمل کیا جانا چاہئے۔ شکریہ۔

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన విధంగా రోడ్డు వెడల్పు చేయాలనే ప్రపోజల్స్ ఉండవచ్చు. వాటిని మునిసిపల్ శాఖా మంత్రి గారితో మాట్లాడి పరిష్కారం అయ్యేలా చూస్తాము. బాంబే, ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో కన్నా హైదారాబాదులో ట్రాఫిక్ వ్యవస్థ మంచిగా ఉన్నప్పటికీ ఇంకా ఇంప్రూవ్ చేయడానికి ఆలోచిస్తాము. తప్పకుండా మీరు కోరిన విధంగా అవసరమైతే సిటి ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ గురించి తప్పకుండా డిస్కస్ చేద్దాము.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):–** అధ్యక్ష తమరి భూపాల్‌పల్లి జిల్లానా నియోజకవర్గంలోని వెంకటాపురం మండలంలో జూనియర్ కళాశాల లేదు. 20 సంవత్సరాల క్రితం మంజూరైన జూనియర్ కళాశాలను ఆనాడు ఖమ్మంలో పెట్టడం వల్ల వెంకటాపురం తాలుకా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చాలా అవసరమనే విషయం మీకు కూడా తెలుసు. చర్ల చాలా పెద్ద ట్రైబల్ ఏరియా. పెద్ద సంఖ్యలో బీసిలు, ఎస్సీలు, ఎస్టీలు చదువుకుంటున్నారు. చాలా కాలంగా డిగ్రీ కళాశాల కావాలని కోరుతున్నాము. భద్రాచలంలో ఉమెన్స్ డిగ్రీ

కళాశాల కావాలి. అన్ని ట్రైబల్ ఏరియాలకు డిగ్రీ కళాశాలలు ఇచ్చినప్పటికీ మాకు డిగ్రీ కళాశాల ఇవ్వలేదు. భద్రాచలానికి కూడా ఏపిఆర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః–** గౌరవ సభ్యులు సున్నం రాజయ్యగారు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రి గారికి పంపడం జరుగుతుంది.

**శ్రీ జి. విఠల్ రెడ్డి (ముథోల్):–** అధ్యక్షా, మహారాష్ట్ర నుంచి కూలీలు మా ముథోల్ నియోజకవర్గంలోని కుబేర్ మండలానికి 1971వ సంవత్సరం తరువాత రావడం జరిగింది. వారికి ఆధార్, వోటర్ మరియు రేషన్ కార్డులు ఇచ్చినప్పటికీ కులం సర్టిఫికేట్ ఇవ్వనందున వారికి కల్యాణలక్ష్మి పథకం వర్తించడం లేదు. కావున, జిల్లా యంత్రాంగానికి చెప్పి వారికి కూడా కల్యాణలక్ష్మి వర్తించే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిః–** గౌరవ సభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్)ః–** అధ్యక్షా, జోగులాంబ– గద్వాల్ జిల్లాలోని గద్వాల్ ప్రాంతంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్దఎత్తున హర్టీకల్చర్, వ్యవసాయం జరుగుతోంది. 2015–16వ సంవత్సరంలో 7000 మంది డ్రిప్ ఇరిగేషన్‌కు డీడీలు కట్టగా కొంత మందికి సాంక్షనాన్ ఇచ్చారు మరికొంత మందికి సాంక్షనాన్ ఇవ్వలేదు.సాంక్షనాన్ కాకుండా నిలుపుదల చేసినవారు 2016–17వ సంవత్సరానికి సంబంధించిన జిఎస్‌టిని చెల్లించాలని కోరుతున్నారు. డ్రిప్ ఇరిగేషన్ కాస్ట్ లక్ష రూపాయలుంటే, లబ్ధిదారుడు పదివేల రూపాయలు చెల్లిస్తే 90 శాతం సబ్సిడి ఉంటుంది. 10 వేల రూపాయలు కట్టి లక్ష రూపాయలు లోన్ తీసుకునే విషయంలో జిఎస్‌టి వల్ల మరో రూ.13,000 అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అనగా 10 వేల రూపాయలు కాస్తా రూ.23,000 గా అయ్యింది. వేలాది మంది రైతులకు ఈ డబ్బులు కట్టడం భారంగా ఉంది. ఇప్పుడు కొత్తగా కట్టేవాళ్లతో ఆ విధంగా కట్టించుకోండి ఆ పాపం కేంద్ర ప్రభుత్వానికి పోతుంది.

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ టి. హరీష్ రావుః–** గౌరవ సభ్యులు సంపత్ కుమార్ గారు తెలియజేసిన అంశాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాను.

**శ్రీ చింతా ప్రభాకర్ (సంగారెడ్డి)ః–** అధ్యక్షా, సంగారెడ్డి నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన కంది మండలంలో జూనియర్ కళాశాల అవసరం ఉంది. బిల్డింగ్ మరియు పూర్తి సౌకర్యాల కల్పన విషయంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వాళ్లు అన్ని సౌకర్యాలు గల భవనాన్ని ఇస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పడం జరిగింది. అక్కడ కాలేజీకి మంజూరు ఇస్తూ పోస్టులను మంజూరు చేస్తే ప్రభుత్వానికి ఎలాంటి భారం ఉండదు. కావున, కాలేజీకి సంబంధించిన అనుమతులు ఇవ్వాలని విద్యా శాఖా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**11.50 ఉ.** **శ్రీ టి. హరీష్ రావు ః** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

جناب ٹی۔راجا سنگھ (Janab T.Raja Singh): اسپیکر صاحب! سی ایم صاحب کے ذریعہ آج مختلف ساجوں کو بڑی اچھی امداد دی جارہی ہے۔جن کے پاس جگہ نہیں ہے،ان کو فنکشن ہالس کے لئے بھی جگہ دی جارہی ہے۔میرے حلقہ اسمبلی میں بالکل بھی جگہ نہیں ہے اور وہاں پر زیادہ تر مارواڑی ساج، راجستھانی ساج، یادو ساج اور راجپوت ساج رہتے ہیں۔میں آپ کے ذریعہ ہمارے انڈومنٹ منسٹر صاحب کے دھیان میں لانا چاہوں گا کہ میرے علاقہ میں دروپدی گارڈن جو سیتارام باغ ٹمپل ہے،اس کی 19 ایکڑ زمین ہے۔اس میں سے اگر دس ایکڑ زمین لیز پر بھی دی جاتی ہے تو ان ساجوں کو فنکشنس کرنے کے لئے بہت ہی آسانی ہوگی۔اس کے لئے ہمارے انڈومنٹ منسٹر صاحب اگر وہ دس ایکڑ زمین لیز پر بھی دیتے ہیں تو ان ساجوں کے لئے بہت بڑا تعاون ہوگا۔شکریہ۔

جناب اے۔اندرا کرن ریڈی (Janab A.Indra Karan Reddy): اسپیکر صاحب! ہمارے راجا سنگھ صاحب نے جو کہا،ہم نے سن لیا۔اس کے لئے ہم ضرور کوشش کریں گے۔

**శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి (మేడ్చల్)ః–** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం. మా నియోజక వర్గంలోని ఫిర్జాదిగూడలో నారాయణరావు కెనాల్ ఉంది. ఆ కెనాల్ ద్వారా సుమారు 5వేల ఎకరాలకు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మరో 5వేల ఎకరాలకు ఆయకట్టు వస్తుంది. రెండూ కలిపి 10వేల ఎకరాలకు ఆయకట్టు ఉన్నది. దీనిని ఫేజ్–2లో గాని, ఫేజ్–3లోగాని తీసుకోలేదు. కాబట్టి, తప్పకుండా ఫేజ్–4లో తీసుకుని ఆ కాలువ మరమ్మత్తులు చేసినట్లైతే రైతాంగానికి లాభం జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు ః–** అధ్యక్షా, మేడ్చల్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి గారు గతంలో కూడా ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు, లెటర్ కూడా ఇచ్చారు. ఈ విషయం ఎమ్.కె. 4 కన్సిడరేషన్‌లో ఉంది. బహుశా కొద్ది రోజుల్లోనే మంజూరు చేస్తామని తెలియజేస్తున్నాను.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ میرے حلقہ اسمبلی کاروان کے اندر گولکنڈہ میں جونیر کالج اور ڈگری کالج ہے۔2013 میں ڈگری کالج کھولا گیا،لیکن آج کی تاریخ تک بھی وہاں پر teaching staff, non-teaching staff and furniture برابر نہیں ہے۔میں نے پہلے بھی ہمارے ڈپٹی چیف منسٹر صاحب کو یہ بتایا تھا کہ اس کی سخت ضرورت ہے۔یہ میں آپ کے ذریعہ یہ بتانا چاہ رہا ہوں۔

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తాము.

**శ్రీ రాథోడ్ బాపు రావు (బోథ్):–** అధ్యక్షా, మా బోథ్ నియోజక వర్గంలో 9 మండలాలు ఉన్నాయి. 9 మండలాలకు ఒక డిగ్రీ కళాశాల కావాలని కోరుకుంటున్నాము. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

**శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్):–** అధ్యక్షా, ఇది మున్సిపల్ శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. హైదరాబాదులోని వీధి దీపాలు వెలిగించే కార్యక్రమం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఉంది. ఇటీవల ప్రభుత్వం ఎల్.ఇ.డి. లైట్లను కొత్తగా ప్రవేశ పెట్టింది. ఈ ఎల్.ఇ.డి. లైట్ల విషయాన్ని ప్రైవేటు సంస్థకు అప్పచెప్పింది. ఇంతకు పూర్వము 57 ప్యాకేజీల్లో 751 మంది ఎలక్ట్రీషియన్లు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. ఎల్.ఇ.డి. లైట్ల విషయాన్ని ప్రైవేటు సంస్థకు అప్పచెప్పడం వలన 751 మంది ఉద్యోగులు వారి ఉద్యోగాలు పోతాయనే అభద్రతా భావానికి గురి అవుతున్నారు. కాబట్టి, 751 మందిని ఉద్యోగాల్లో ప్రభుత్వం కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ మంత్రి గారికి పంపడం జరుగుతుంది.

**శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ):–** అధ్యక్షా, వేములవాడ నియోజక వర్గంలో అతులాపూర్, మేడిపల్లి మండలాలు జగిత్యాలలో ఉన్నాయి. మామిడికి జగిత్యాల ప్రఖ్యాతి గాంచింది. అక్కడ పెద్ద ఎత్తున మామిడి పంట పండుతుంది. సన్నకారు, చిన్నకారు రైతులు ఎక్కువగా మామిడి పంట వేస్తారు. ఆ పంట వచ్చినప్పుడు గిట్టుబాటు ధర రాక ఇబ్బందుల పాలు అవుతున్నారు. అక్క.డ మామిడి ప్రాసెసింగ్ ఇండస్ట్రీ పెట్టినట్లైతే మన రాష్ట్రంలో ఉపయోగించుకోవడమే కాకుండా ఎగుమతి చేసే అవకాశాలు కూడా ఉన్నందున, ఈ విషయాన్ని గౌరవ మంత్రి వర్యులు పరిశీలించి జగిత్యాల మామిడికి పేరు వచ్చే విధంగా, అక్కడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్‌లో భాగంగా ఒక పెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్):–** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. నెట్టంపాడు, భీమ, కల్వకుర్తి ప్రాజెక్టుల ద్వారా గత ఐదు సంవత్సరాలుగా చెరువులను నింపడం జరుగుతోంది. ఆ చెరువులో ఎల్లప్పుడూ నీళ్లు నింపడం వలన చెరువుల వద్ద ఉన్న పట్టా భూములు కూడా మునుగుతున్నాయి. శిఖం భూముల్లో కూడా నీళ్లు నిండుతున్నందున వాళ్లు ఒక పంట కూడా పండించుకోలేని పరిస్థితి ఉన్నది. అటువంటి పట్టా భూముల విషయమై ప్రభుత్వం ఒక ప్రత్యేక ఆలోచన చేసి, వాటిని కూడా భూసేకరణ ద్వారా సేకరించాలని రైతులందరూ పెద్ద ఎత్తున కోరుతున్నారు. రిజర్వాయర్ల గురించి ఇరిగేషన్‌లో ఏవిధంగా భూసేకరణ చేసి చెరువులను నింపుతున్నామో, అదే విధంగా చెరువుల్లో కూడా ఎల్లప్పుడూ నీళ్లు నింపుతుండడం వలన వాళ్లు పంట పండించుకునే పరిస్థితి ఉంది. కాబట్టి, భూసేకరణ చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి డి.కె. అరుణ గారు చెప్పిన విషయానికి సంబంధించి, ముఖ్యంగా చెరువుల్లో శికం భూములు ఉంటాయి. ఇది నెట్టంపాడుకో కోయిల్‌సాగర్‌కో సంబంధించిది కాదు. ఇది స్టేట్ పాలసీ. చెరువుల్లో నీళ్లు లేనప్పుడు ఆ భూమిని దున్నుకుని పంట పండించుకునే అవకాశం ఉంటుంది. నీళ్లు ఉన్నప్పుడు ఆటోమేటిక్‌గా నీళ్లు ఉండే పరిస్థితి ఉంటుంది. అది పట్టా భూమైనా, శికం భూమైనా, పట్టా శికం భూములు కొన్ని ఉంటాయి, ప్రభుత్వ శికం భూములు కొన్ని ఉంటాయి. It will become a policy decision. నీళ్లు లేనప్పుడు మాత్రమే దున్నుకుని బ్రతికే అవకాశం ఉంది. అయినప్పటికీ చెరువుల వారీ వివరాలను మీరు మాకు ఇవ్వండి. అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

**శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట):–** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. నా నియోజక వర్గంలో ఆనాటి ప్రభుత్వంలో ఉన్న గౌరవ జలగం వెంగళరావు గారు మా గిరిజన ప్రాంతాల్లో రెండు ప్రాజెక్టులు నిర్మించారు. 40 నుండి 50 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ ఇప్పటి వరకు కెనాల్స్ గాని, షట్టర్స్ గాని, మూకమామిడి ప్రాజెక్టు, పెద్దవాగు ప్రాజెక్టులు రెండూ గిరిజన ప్రాంతంలో ఉన్నాయి. మూకమామిడి ప్రాజెక్టులో వందకు వంద శాతం గిరిజనులు ఉన్నారు. ఈ ప్రాజెక్టు సుమారు ఐదారు గ్రామాలు, వేల ఎకరాలకు ఉపయోగపడుతుంది. పెదవాగు ప్రాజెక్టులో కూడా సుమారు 10 గ్రామాలు ఉన్నాయి. పెదవాగు ప్రాజెక్టులోని సగ భాగం ఆంధ్రలో కలిసినందున తెలంగాణ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు కెనాల్స్ గాని, షట్టర్స్ గాని పూర్తి స్థాయిలో ఉపయోగపడడం లేదు. దానిని బాగు చేసే విధంగా మంత్రి గారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ తాటికొండ రాజయ్య (ఘన్‌పూర్ స్టేషన్)ః–** అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి అయినటువంటి కడియం శ్రీహరి గారు మా ఘన్‌పూర్ నియోజక వర్గానికి 20 ఏళ్ల సుపరిచితులు. మా నియోజక వర్గంలో డిగ్రీ కళాశాల కావాలని నియోజకవర్గ హెడ్ క్వార్టర్లో డిమాండ్ ఉంది. ఈ విషయమై వారి వద్దకు వెళ్లి అనేక మార్లు గుర్తు చేయడం కూడా జరిగింది. చాలా సందర్భాల్లో వారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. లింగాల ఘన్‌పూర్ మండలంలో నవాపేట్‌లో అకామడేషన్ ఉంది. కానీ, జూనియర్ కళాశాల లేదు. రఘునాథ్ పల్లిలో కూడా జూనియర్ కాలేజి లేదు. ఈ మూడింటిపై మంత్రి గారు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఘన్‌పూర్ కేంద్రంలో డిగ్రీ కళాశాలను, లింగాల ఘన్‌పూర్‌లోను, రఘునాథ్ పల్లిలోనూ రెండు జూనియర్ కళాశాలలను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు డా. రాజయ్య గారు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తాము.

12.00 మ. **శ్రీ టి.జీవన్ రెడ్డిః–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రానికి వారసత్వంగా సంక్రమించిన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి కానీ, బోధన్ కానీ, ముంగోజుపల్లిలో వున్న షుగర్ ఫ్యాక్టరీలు 51శాతం వాటాతో ప్రైవేట్‌వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఫ్యాక్టరీలను మనం ప్రభుత్వ పరంగా చేపడతారని భావించడం జరిగింది. కానీ, ప్రభుత్వ పరంగా చేపట్టే అంశం పోయి 2013లో పూర్తిగా లేఆఫ్ ప్రకటించడంతో, చెరుకు ఉత్పత్తిదారులు అదేవిధంగా పని చేసేటటువంటి కార్మికులు రోడ్డున పడిపోయారు. ఈ విషయాన్ని గత సమావేశాల్లో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు, అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ ఫ్యాక్టరీని పునఃప్రారంభించడానికి ఏ విధమైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనేది ఆలోచన చేయడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ప్రకటించారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి లేఖ కూడా వ్రాశాము. కానీ, ఇంత వరకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో రైతాంగం ఉద్యమిస్తున్నది. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే, అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ ఫ్యాక్టరీని పునఃప్రారంభించడానికి ఏ విధమైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనే విషయంలో చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

**శ్రీ టి.హరీష్ రావుః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు టి.జీవన్ రెడ్డి గారు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

**శ్రీ వై. అంజయ్య యాదవ్ః–** అధ్యక్షా, ఇది విద్యాశాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. పాత మహబూబ్‌నగర్ జిల్లాలో మరియు కొత్తగా ఏర్పడ్డ రంగారెడ్డి జిల్లాలో కూడా కొందుర్గు ఇంటీరియర్ మండలం. దాదాపు 29 గ్రామ పంచాయతీలు, 62 వేల జనాభా వున్న ప్రాంతం. ఆ ప్రాంతంలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు లేక 45కిలోమీటర్లు ప్రయాణించి పరిగి లేక షాద్‌నగర్‌కి రావాలంటే బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పొత్తూరు మండలంలో కూడా 60వేల జనాభా ఉంటుంది. ఆ ప్రాంతంలో కూడా ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేదు. ఈ విషయంపై గౌరవ మంత్రి గారిని కోరినప్పుడు, శాంక్షన్ చేయిస్తామని చెప్పారు. 30వేల జనాభా వున్న ప్రాంతాల్లో కళాశాలల్ని స్థాపిస్తున్నారు. మా ప్రాంతం ఇంటీరియర్ ప్రాంతం, 62వేల జనాభా కలిగిన ప్రాంతం కనుక ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు కొందుర్గులో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం విజ్ఞప్తి చేయడం జరిగింది. వాస్తవంగా అది పెద్ద మండలం, ఆ అంశం పరిశీలనలో వుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Zero Hour is over.

## సంతాప తీర్మానాలు

కరీంనగర్ జిల్లాలోని ఇందుర్తి శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ దేసినేని చినమల్లయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ దేసినేని చినమల్లయ్య గారు 1978 నుండి 99వరకు, 20 ఏళ్లపాటు ఇందుర్తి ఎమ్.ఎల్.ఏగా పనిచేశారు. వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. భూపోరాటాలు, వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తులు, కల్లుగీత వృత్తిపై కాంట్రాక్టర్ల దోపిడీలపై జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఉండి 11–11–2017నాడు మరణించారు. వీరి వయసు 87 సంవత్సరాలు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ములుగు శాసనసభ నియోజక వర్గ మాజీ సభ్యులు శ్రీ సూర్యనేని రాజేశ్వర్ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ సూర్యనేని రాజేశ్వర్ రావు గారు 1957 నుండి 62 కాలంలో ములుగు నియోజక వర్గం నుంచి ఎన్నికయ్యారు. గ్రామ పట్వారిగా జీవితం ప్రారంభించిన ఆయన ములుగు ప్రాంతంలో కీలకవ్యక్తిగా ఎదిగారు. నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. కొంత కాలంగా

అనారోగ్యంతో ఉండి 12-11-2017నాడు పరమపదించారు. వీరి వయసు 97 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని కొద్ది సమయం మౌనం పాటిద్దాము.

(The House then stood in silence for two minutes)

MR. SPEAKER:- Please resume your seats. Now, Tea Break for 15 minutes.

(The House then adjourned at 12.05 P.M. for Tea)

12.40 ప.మ. (The House re-assembled at 12.40 P.M. of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR. SPEAKER:- Please resume your seats. Now, Short Discussion on Filling Up of Vacant Government Posts and Unemployment Issue.

## లఘు చర్చ

## ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాల భర్తీ మరియు నిరుద్యోగ సమస్య గురించి

**శ్రీ కె.జానారెడ్డి:-** అధ్యక్షా, ఒక ముఖ్యమైన అంశం గురించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది నిబంధనలకు ఇబ్బంది అయినా మీ పర్మిషన్‌తో అడుగుతున్నాను. ఈ రోజు నెహ్రూ గారి పుట్టిన రోజు. వారు భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, జైలులో మగ్గినటువంటి వారు, అనేక ప్రాజెక్ట్‌లకు అద్యుడు, భారతనిర్మాతగా అనేక సంవత్సరాలు పని చేసిన వారిని అప్పుడప్పుడు స్మరించుకోవడం మన విధి. గత ప్రభుత్వాలు ఈ రోజు బాలల దినోత్సవంగా కార్యక్రమాల నడిపేవారు. భారత ప్రభుత్వం సంగతి ఇక్కడ నేను ఉచ్చరించను. రాష్ట్ర ప్రభుత్వమైనా వారి జన్మదినోత్సవం జరుపుకోవాలి, ఇది భారత ప్రజలందరి విధి అని చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఏ విధంగా ఈ రోజును మరచిపోయింది, లేకపోతే నిర్లక్ష్యం చేసిందా, ఇకముందు నుంచి కొనసాగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఈ ఆలోచనను పరిగణలోకి తీసుకోనంటే నేను నా నిరసనను కూడా తెలపాల్సి వస్తుంది.

**మిస్టర్ స్పీకర్:-** బాలల దినోత్సవంను పురస్కరించుకునే, ఈ రోజు పిల్లలందరికి శాసనసభ సమావేశాన్ని సందర్శించే ఏర్పాటు చేయడం జరిగింది.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, బాలల దినోత్సవం ప్రభుత్వ పరంగా రవీంద్రభారతిలో చాలా ఘనంగా నిర్వహించబడుతున్నది. ఇప్పుడు గౌరవ మంత్రివర్యులైన తుమ్మల నాగేశ్వరరావుగారు రవీంద్రభారతిలోనే ఉన్నారు. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్నే మనం బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము. ప్రోగ్రామ్ రవీంద్రభారతిలో జరుగుతున్నదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:-** అదే క్రమంలో ఈ రోజు విజిటర్స్ గ్యాలరీలో చాలా మంది పిల్లలకు సభను చూడటానికి అవకాశం ఇవ్వడం జరిగింది.

(Interruptions)

(At this stage, the Hon'ble Members belonging to Congress Party were standing in their seats and arguing with the Chair to give an opportunity.)

**శ్రీ కె.జానారెడ్డి:-** కనీసం, ప్రభుత్వం తరపున ఒక ప్రకటన కూడా పేపర్లో వేయలేదు.

**మిస్టర్ స్పీకర్:-** జానారెడ్డిగారు, ప్రభుత్వపరంగా రవీంద్రభారతిలో ప్రోగ్రామ్ జరగుతుందని వారు చెప్పారు. లక్ష్మణ్‌గారు మీరు మాట్లాడండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**డా.కె.లక్ష్మణ్:-** అధ్యక్షా, ప్రభుత్వ ఖాళీ పదవులను భర్తీ చేయడం, నిరుద్యోగ సమస్యలపై లఘుచర్య నిమిత్తం మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్ర సమస్యగా ఉన్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** జానారెడ్డిగారు, ఏజెండాకు సంబంధించిన విషయంలో మీరు సంతృప్తి చెందకుంటే, ప్రొటెస్ట్ అడిగాలి. నేను మైకు ఇవ్వను.

**డా.కె.లక్ష్మణ్:-** కొలువుల కోసమే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రధానంగా నీళ్లు, నిధులు, నియామకాలు అయినప్పటికి, తొలిదశ ఉద్యమమైనా, మలి దశ ఉద్యమమైనా, మా కొలువులని దోచుకున్నారు కాబట్టి మన రాష్ట్రం మనకు వస్తే తప్పకుండా మన జీవితాలు బాగుపడతాయి, తప్పకుండా భవిష్యత్తు బాగుంటుందని చెప్పి మన తెలంగాణ యువత కొట్లాడారు. ఈ రోజు నిరుద్యోగ సమస్య రాస్తే రామాయణం అవుతుంది, చెబితే మహాభారతంగా ఉంటుంది. ముఖ్యంగా 1952 ఉద్యమం, 1969 ఉద్యమం, 1996 ఉద్యమం, 2001 ఉద్యమం కానివ్వండి ఇవన్నీ తెలంగాణ ప్రత్యేక ఉద్యమాలుగా, పోరాట ఘట్టాలుగా చరిత్రలో నిలచిపోతాయి. పట్టువదలని విక్రమార్కునిలాగా ఆనాడు విశ్వవిద్యాలయాలను కేంద్రాలుగా చేసుకొని పోరాటాలు చేసి, ఆత్మబలిదానాలు చేసి, దాదాపు 1200 మంది యువకులు అమరులై, తెలంగాణను సాధించుకున్నారు. మా భవిష్యత్ పోయినా రాబోయే పిల్లల భవిష్యత్తు

బాగుంటుందనే ఉద్దేశ్యంతో పోరాటాలు చేశారు. భావితరాలకు ఇది పునాది అవుతుందని వారు ఆశించి తెగించి కొట్లాడి తెలంగాణను తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా ఆర్థికమంత్రి ఈటల రాజేందర్‌గారు నవంబర్ 24, 2014 సంవత్సరంలో ఈ సభలో స్పష్టంగా ఒక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత, తెలంగాణ వాటాకు అయిదు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల డెబ్భై అయిదు ఉద్యోగాలు వచ్చాయని టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఎన్నికలకు ముందు జి.ఓ.30, 610కు అనుగుణంగా దాదాపు ఎనభై మూడు వేల ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంత ఉద్యోగాలని, రాష్ట్రం ఏర్పడిన తక్షణమే వారిని ఆ ప్రాంతాలకు పంపినట్లయితే ఈ ఉద్యోగాలన్ని ఖాళీ అయి మన ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని వారు చెప్పడం జరిగింది. అదే రోజు ఆర్థిక మంత్రిగారు దాదాపు 24వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేస్తామని చెప్పారు. అప్పటికి రాష్ట్రంలో రెండు లక్షల నలభై వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) యువత, నిరుద్యోగ సమస్య గురించి మాట్లాడుతుంటే ఎందుకు గొడవ చేస్తున్నారు? మీరు సభ ప్రారంభమైన సమయంలోనే ఆ మాటను ప్రస్తావించ వచ్చు కదా. నేను మాట్లాడుతుంటే ఎందుకు అడ్డు వస్తున్నారు? నిరుద్యోగుల సమస్య చర్చకు రావద్దని మీరు చూస్తున్నారు. నిరుద్యోగుల అంశం చర్చించ వద్దా. ఈ రోజు మనం యువకుల కోసమే తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నాము. వారు బలిదానం అయ్యారు. నిరుద్యోగ సమస్య చర్చకు వచ్చినప్పుడే మీరు అడ్డుపడడం అంటే ఏమి సంకేతం ఇస్తున్నారు. మీకు నెహ్రూ గారిపట్ల అంత ఆవేదన ఉన్నట్లయితే, సమావేశం ప్రారంభమైన మొదలే ఎందుకు మీరు ఈ అంశాన్ని ప్రస్థావించలేదు. నిరుద్యోగుల విషయం చర్చకు వచ్చినప్పుడు ఎందుకు డిస్టర్బ్ చేస్తున్నారు. తెలంగాణ యువత అంతా ఈ చర్చను చూస్తున్నారు, ఈ రకంగా కాంగ్రెస్ పార్టీ అడ్డుపడడమనేది భావ్యం కాదు.

**శ్రీ టి.హరీష్ రావు:–** అధ్యక్షా, నెహ్రూ గారి పుట్టిన రోజును మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటాము. అదే రోజు మన పిల్లల భవిష్యత్ గురించి, మన పిల్లల విద్యా, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాల గురించి చక్కటి చర్చ అసెంబ్లీలో జరుగుతున్నది. ఇదే కాంగ్రెస్ పార్టీ బయట, ఉద్యోగాల మీద చర్చ జరగాలని ప్రతి రోజు చెబుతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఉద్యోగాల మీద చర్చ జరగడం ఇష్టం లేదా, చర్చలో పాల్గొనడానికి సిద్ధంగా లేరా, ఇంత మంచి చర్చ జరుగుతున్నది, బిజెపి పార్టీ తరఫున ఈ రోజు ఈ అంశం అడ్మిట్ అయింది. లక్ష్మణ్‌గారు మాట్లాడుతున్నారు. తర్వాత మీకు అవకాశం వస్తుంది. మీరు మాట్లాడాలి. దయచేసి ఒక్క విషయాన్ని ఆలోచన చేయండి.

12.50 ప.
అధ్యక్షా, అసలు ఎజెండాలో లేని అంశంపైన ప్రొటెస్ట్ ఉంటుందా? ఎజెండాలోని అంశంపై ప్రభుత్వం నుండి సరైన రిప్లై రాకపోతే, దానితో సభ్యులు సంతృప్తిపడకపోతే ప్రొటెస్ట్ చేయడానికి మీరు అవకాశం ఇస్తారు. వారు మాట్లాడినప్పుడు మేము విన్నాము. దానిపై ఉప ముఖ్యమంత్రి గారు స్పందించారు. అసలు ఎప్పుడైనా బర్త్‌డేస్ గురించి సభలో మాట్లాడిన సందర్భం ఉందా? కొత్త వ్యవస్థను తీసుకొస్తున్నారు. ఉద్యోగాల మీద మంచి చర్చ జరుగుతోంది. యువకులందరు శాసనసభ వైపు ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వాలు ఎన్ని ఉద్యోగాలనిచ్చింది, ఈ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది అనే అంశాలపై చర్చ జరగాలి. నేను ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంత ఇంపార్టెంట్ చర్చ జరిగేటప్పుడు వారి అభిప్రాయాలు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, నిబంధనలు లేవు. కాని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఒక మాట చెప్పడానికి పర్మిషన్ ఇవ్వాలని, దానిని అందరూ ఆమోదించాలని నా రిక్వెస్ట్.

**శ్రీ కె. శ్రీహరి:–** అధ్యక్షా, నవంబర్ 14వ తేదీ మన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జయంతి కాబట్టి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటాము. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో రవీంద్రభారతిలో తుమ్మల నాగేశ్వర రావు గారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం జరుగుతోంది. జాతీయ నాయకులకు సంబంధించి జయంతులను జరుపుకునే ట్రెడిషన్స్ మనకు ఉన్నాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని టీచర్స్ డేగా జరుపుకుంటాము. మహాత్మా గాంధీ, అంబేద్కర్ జయంతులను నిర్వహించుకునే సాంప్రదాయం ఉంది. మిగతా జాతీయ నాయకులకు సంబంధించి జయంతులను జరుపుకోవాలనే సాంప్రదాయం, ఉత్తర్వులు లేవు. రెండవది, జానారెడ్డి గారు మనందరి కంటే సీనియర్ శాసనసభ్యులు. ఏ రోజైనా శాసనసభలో నాయకుల జయంతులను పురస్కరించుకొని చర్చ చేపట్టిన సంఘటనలున్నాయా, నాకు తెలిసి లేవు. నేను నాలుగుసార్లు సభకు ఎన్నికయ్యాను. నాకు తెలిసి, ఏ రోజూ కూడా జాతీయ నాయకుల జయంతి రోజున చర్చ జరిపిన సందర్భాలు లేవు. ఉంటే మీరు చెప్పండి. కొత్త సాంప్రదాయం ఏమిటి? అతి ముఖ్యమైన చర్చ సభలో జరుగుతోంది. బయట నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ఈ విషయమై సమాధానాలు రాబడుతుంటే, కొత్త సాంప్రదాయాలు కొత్త చర్చ ఏమిటి? జానారెడ్డి గారు మీరు విజ్ఞులు. దేని మీద మీ ప్రొటెస్ట్? మీరు ఏమైనా ఎజెండా ఇచ్చారా? మీరేమైనా అనుకోండి. నేను ఒక మాట చెబుతున్నాను. నిన్న మీరు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు, ఈరోజు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు, సభలో చర్చ జరిగిన వాటిపైన మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. మీరు ఒకసారి

గమనించండి. మీరు ఏ రకంగా ఎజెండా ఇచ్చారో దానిని బట్టి అర్థం అవుతుంది. ఇది కరెక్ట్ కాదు. నిరుద్యగ యువతకు సంబంధించి అతిముఖ్యమైన చర్చ జరుగుతోంది. తమరి అనుమతితో ఈ చర్చను చేపట్టడం జరిగింది. అది కొనసాగించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా.కె. లక్ష్మణ్:-** అధ్యక్షా, ఈరోజు ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ గారు నవంబర్, 24,2014లో ప్రస్తావించిన అంశంపైన మరొక సారి మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన వంతు వాటాగా అయిదు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. 2014 టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా జీఓ నెం. 36, జీఓ నెం. 86లకు అనుగుణంగా, మన ప్రాంతానికి సంబంధించిన ఉద్యోగాలలో ఆంధ్రా ప్రాంతానికి సంబంధించిన వాళ్లున్నారని, తక్షణమే వారిని పంపించి, ఆ ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. అదే రోజు వారు మాట్లాడుతూ 24,000 టీచర్ పోస్టులను సభసాక్షిగా భర్తీ చేస్తామని వారు చెప్పడం జరిగింది. అప్పటికే రాష్ట్రంలో రెండు లక్షల నలభై వేల ఖాళీలున్నాయి. అందులో సగం అంటే లక్షా ఏడు వేల ఏడు వందల నలభై నాలుగు ఉద్యోగాలను ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ప్రకటించారు. గడచిన ఈ మూడు సంవత్సరాల కాలవ్యవధిలో వివిధ శాఖల్లో భర్తీ చేసినటువంటి ఉద్యోగాలు, వాటి నియామకాల గురించి పత్రికలు అందించిన సంఖ్య చూస్తే 16000కు మించి లేదు. ప్రధానంగా పోలీస్ శాఖకు సంబంధించి 14,000 పైచిలుకు ఉద్యోగాలు ఈ మూడున్నర సంవత్సరాలలో భర్తీ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంఖ్యను పరిశీలించినట్లయితే, దాదాపు యాభైవేల మంది తమ పదవులను విరమణ చేశారు. అవి ఈరోజుకీ ఖాళీలుగా కొనసాగుతున్నాయి. ఈ మూడున్నర సంవత్సరాలలో ప్రభుత్వ విధానాల వల్ల, ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత చర్యల వల్ల, హేతుబద్ధీకరణ పేరుతో, ఇతరత్రా కారణాల వల్ల ఈ రాష్ట్రంలో దాదాపు 4372 పాఠశాలలు, 700 డిగ్రీ కళాశాలలు, దాదాపు 200 ఇంజనీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. సిబ్బంది నుండి మొదలుకొని ఉపాధ్యాయుల వరకూ ఎన్ని వేల ఉద్యోగాలు ఈ మూడున్నర సంవత్సరాలలో మనం కోల్పోయామో పరిశీలన చెయ్యండి. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్‌లో దాదాపు ఇరవై సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి 1179 మందిని ఉన్న పళంగా తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించి 23 వేల మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ 23 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్రం వచ్చిన తరువాత క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంతో రెగ్యులరైజ్ అవుతారని పండుగలు జరుపుకున్నారు. ఆ తరువాత కోర్టు తీర్పుతో నలుగురు కాంట్రాక్ట్ కార్మికులు ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది. తెలంగాణ కోసం కొట్లాడినప్పుడు జరిగిన ఆత్మహత్యలు, తెలంగాణ వచ్చిన తరువాత బతుకుతెరువు కోసం, జీవిత భద్రత కోసం కూడా చేసే పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వం ఈ విషయమై ఏ రకంగా ఆలోచన చేస్తుందో ఒకసారి ఆలోచించాలి. రాష్ట్రం ఏర్పడిన తరువాత 21 కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. 125 మండలాలను ఏర్పాటు చేశారు. 25 రెవెన్యూ డివిజన్లు, 68 సర్కిల్స్, 94 పోలీస్ స్టేషన్లు, 4 పోలీస్ కమీషనరేట్లను 21 జిల్లాలలో ఏర్పాటు చేయడం జరిగింది.

**1.00 మ.** యావరేజ్‌గా ప్రతి జిల్లాకు వెయ్యి మంది ఉద్యోగులు అవసరమైతే కూడా అదనంగా ఈరోజు రమారమి 25వేల వరకు అవసరమున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 13 విశ్వవిద్యాలయాలలో దాదాపు 2వేల ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉంటే 1001 పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు తప్ప ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. అన్ని విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్టు పద్ధతిపైన అధ్యాపకులు పనిచేస్తున్నారు. ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే 560 మంది పార్ట్‌టైం లెక్చరర్లుగా పనిచేస్తున్నారంటే మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందనేది ఆలోచించాలి. గత మూడున్నర సంవత్సరాలలో ప్రాథమిక పాఠశాల నుంచి మొదలుపెడితే విశ్వవిద్యాలయం వరకు ఒక టీచర్ పోస్టు గానీ ఒక ప్రొఫెసర్ పోస్టు గానీ, జెఎల్స్ గానీ, డీఎల్స్ గానీ భర్తీ చేయకుండా ఏ రకమైన నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొస్తామని ప్రభుత్వం ఆలోచిస్తున్నదో నాకైతే అర్థం కావడం లేదు. కేజి టు పీజి ఆంగ్లములో ఉచిత నిర్బంధ విద్య అని చెప్పిన ఈ ప్రభుత్వం కేవలం 5వ తరగతి నుంచి రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలలో కూడా అధ్యాపకులను కాంట్రాక్టు పద్ధతిలోనే నియమిస్తున్నారు. గత మూడున్నర సంవత్సరాలలో ఒక్క డిఎస్‌సిని కూడా నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఏ రకంగా అందిస్తారనేది ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కోరుతున్నాను.

అదే రకంగా పంచాయతీ వ్యవస్థలో మన రాష్ట్రానికి 4,300 పోస్టులు ఆనాడున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా ఉంటే ప్రస్తుతం 2వేల పైచిలుకు ఉద్యోగాలు ఖాళీలు ఏర్పడితే భర్తీ చేయలేదు. రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని గంపెడు ఆశతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు సమైక్య రాష్ట్రంలో ఏ రకమైన అవస్థలు పడ్డారో అంతకంటే ఎక్కువ సమస్యలు ఇప్పుడు తీవ్రరూపం దాల్చి గ్రామాలలో నివసించే పేద కుటుంబాలు వారి పిల్లలు చదువుకొని ఉద్యోగాలు సంపాదిస్తారనే ఉద్దేశ్యంతో వారికున్న భూమిని అమ్మేసి వారి పిల్లలను హైదరాబాదుకు పంపిస్తున్న తరుణంలో వారు కళ్లలో ఒత్తులు వేసుకొని నోటిఫికేషన్‌ల కొరకు ఎదురుచూస్తున్నారు. ఒక్క నోటిఫికేషన్ వస్తే 14 లక్షల మంది ఉన్నత

విద్యను అభ్యసించిన యువత దరఖాస్తు చేసుకున్నారంటే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందనేది ఆలోచించాలి. ఏ అంశాన్ని మనం ప్రధాన అజెండాగా చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో దానిని ఇప్పుడు విస్మరిస్తే ఎలా? పైపెచ్చు ఈ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పింది.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, ఈ విషయం గురించి గతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఎక్కడా ఇంటికో ఉద్యోగమిస్తామని చెప్పలేదు. కావాలంటే మా మేనిఫెస్టోను కూడా మరొక్కసారి చూడండి. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు చెప్పారు తప్ప మా పార్టీ ఎక్కడ కూడా ఆ విధంగా చెప్పలేదు. దయచేసి సభ్యులు తప్పుడు ప్రచారాన్ని చేయొద్దు. వాస్తవాలు ఉంటే చెప్పండి మేం సమాధానం చెబుతాము.

**డా. కె. లక్ష్మణ్:-** అధ్యక్షా, మన రాష్ట్రంలో 83వేల మంది ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులున్నారు, వారిని తక్షణమే జి.ఓ.నెం.36,610 ప్రకారంగా వారి రాష్ట్రానికి పంపిస్తామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఇప్పుడు నిరుద్యోగ యువకులందరికీ ఉద్యోగం కల్పించడమనేది సాధ్యమయ్యే పనేనా, ఇది ఏ రాష్ట్రంలోనైనా సాధ్యమౌతుందా అని మాట్లాడటం సరైంది కాదు. 2015 శాసనసభసమావేశాల సందర్భంలో ముఖ్యమంత్రిగారు స్వయంగా లక్షా 7వేల ఉద్యోగాలను ఖచ్చితంగా భర్తీ చేస్తామని చెప్పారు. కానీ గత మూడున్నర సంవత్సరాలలో టిఎస్‌పిఎస్‌సి ద్వారా నోటిఫికేషన్‌లు వస్తున్నప్పటికీ అవి అవకతవకలతో వస్తున్నందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న సంగతి మనకందరికీ తెలుసు.

కొలువుల కోసం యువకులు వారి ప్రాణాలను అడ్డం పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడి రాష్ట్రాన్ని సాధించారు. ఇటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు మొన్న ఈ సభలో ప్రకటించిందేమిటంటే లక్షా 12వేల ఉద్యోగాలను తొందరలోనే భర్తీ చేస్తాము ఇంకా అవసరమనుకుంటే వెయ్యి ఉద్యోగాలు ఎక్కువగానే భర్తీ చేస్తాం తప్ప ఒక్కటి కూడా తగ్గించనని చెప్పారు. గత మూడున్నర సంవత్సరాలలో 17వేల మందికి ఈ ప్రభుత్వం నియామకపత్రాలను అందిస్తే ఈ ఒకటిన్నర సంవత్సర కాలంలో ఏ రకంగా లక్షా 12వేల ఉద్యోగాలను భర్తీ చేస్తారనేది ప్రభుత్వం స్పష్టం చేయాలి. నిరుద్యోగ యువతకు ఆ భరోసా కల్పించడంతోబాటు స్పష్టమైన క్యాలండర్‌ను కూడా ప్రకటించాల్సిన అవసరమున్నది. ఈ ఉద్యోగాల భర్తీ కోసం టిఎస్‌పిఎస్‌ని ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రిగారు వారి సమాధానంలో చెప్పారు. ఇప్పటివరకు ఒక్క నియామకమైనా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ సక్రమంగా పూర్తి చేసిందా అని అడుగుతున్నాను. ప్రతి నోటిఫికేషన్ లోపభూయిష్టంగానే ఉంటున్నది. ప్రతి దశలో కోర్టు చిక్కులు ఉంటున్నాయి. ప్రశ్నా పత్రాలలో తప్పులు, మూల్యాంకనంలో పొరపాట్లు, వైట్‌నర్ పేరుమీద కూడా వివాదాలు తలెత్తుతున్నాయి. ఇక సాఫ్ట్‌వేర్ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు.

హైదరాబాదు నగరాన్ని విశ్వనగరం, హైటెక్ సిటీ అంటున్నాము. ఐటి రంగంలో దూసుకుపోతున్నామని చెబుతున్న మన ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఒక ఐటి విభాగాన్ని ఏర్పాటు చేయలేదు కాబట్టి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు ఎంట్రస్ట్‌చేసి అంటే టిఎస్‌పిఎస్‌సి చేసే పొరపాట్లన్నీ అలవాటుగా మారిపోయి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గ్రూప్ -I నోటిఫికేషన్ ద్వారా 121 పోస్టులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫై చేస్తే 2011నాటి గ్రూప్ -I అభ్యర్థులు ఇంకా నిరీక్షణ కొనసాగిస్తున్నారు. రెండు రోజుల క్రితం పది మందిని తీసేసి, పది మందిని అదనంగా చేర్చారు. ఉమ్మడి రాష్ట్రంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ కష్టాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా తొలగలేదు. ఆ అభ్యర్థులకు 2016లో మళ్లీ పరీక్ష నిర్వహించి, 2017లో ఇంటర్వ్యూలు నిర్వహించి కమిషన్ నియమాల ప్రకారం మెరిట్ లిస్టును పెట్టి సెలక్షన్ లిస్టు తరువాత పెట్టాలి. కానీ ఘనత వహించిన మన పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేరుగా సెలక్షన్ లిస్టును పూర్తి అవకతవకలతో పెట్టింది. 4వ ర్యాంకు అభ్యర్థికి 11వ స్థానం, 8వ ర్యాంకు అభ్యర్థికి 16వ స్థానం చూపించారు. ఎంపికైన విద్యార్థులు మరొకసారి ఆందోళనకు దిగితే ఆ లిస్టును ఆపేసి రెండు రోజుల క్రితం మళ్లీ ప్రకటించింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేవలం 121 నియామకాలకే ఇంత గందరగోళం సృష్టిస్తే ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా లక్షా 12వేల ఉద్యోగాలు ఎలా భర్తీ చేయగల్గుతారు?

లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు ఆధారపడి ఉన్న పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఒక ఐటి విభాగాన్ని ఏర్పాటు చేయలేక పోతున్నామా? వైఫై ఫ్రీ నగరం అంటున్నాము, ఐటి రంగంలో అనేక రకాలుగా హైదరాబాదు నగరం దూసుకుపోతున్నదని అంటున్నాము. ఈ చిన్న పనిని గుడ్ గవర్నెన్స్‌కు అప్పజెబితే ఎంత రాద్ధాంతం జరిగిందనేది విస్మరిస్తే ఎలా? టిఎస్‌పిఎస్‌సిలో 178 మంది సిబ్బంది అవసరం ఉన్నదని 2015 మార్చి నెలలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే 2015 ఆగస్టులో ప్రభుత్వం మాత్రం 178 సాధ్యం కాదని కేవలం 38 పోస్టులను మాత్రమే మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు అవి భర్తీ చేయలేదు. మరొకసారి పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2017లో 95 పోస్టులనైనా మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. అసలు ఈ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎవరి కోసం ఏర్పాటు చేశారు?

1.10 మ. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో కూడా 10 మంది సభ్యులు లేరు. ఈ చిన్న రాష్ట్రానికి 10 మంది సభ్యులు, బ్రహ్మాండమైన జీతభత్యాలు, డాబు, దర్పం ఉన్నప్పటికీ, డ్రైవర్, అటెండర్, తదితర కావాల్సిన సిబ్బంది లేకుండా లక్షా 12వేల

ఉద్యోగాల భర్తీని సాఫీగా ఏవిధంగా చేస్తారనే విషయాన్ని ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట రోజురోజుకు దిగజారుతోంది. మీ ఎంప్లాయిమెంట్ పాలసీ విధానాన్ని స్పష్టం చేసే నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నోటితో చెప్పి, నొసటితో వెక్కిరించినట్లుగా విద్యా వ్యవస్థ ఉంది. అప్పుడేమో కేజీ టు పీజీ అని, ఇప్పుడేమో నిబంధనలు పెడుతున్నారు. ఈ రోజు రేషనలైజేషన్ పేరుతో 4,500 బడులు మూతపడ్డాయి. డిఎస్సీని ప్రకటించలేదు, టీచర్లను కూడా భర్తీ చేయలేదు. 24వేల టీచర్ పోస్టులను రిక్రూట్‌మెంట్ చేస్తామని సభలో ఆర్థిక మంత్రి గారు గతంలో ప్రకటించారు. కానీ, ఇప్పుడేమో 8,972 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ విధంగా పోస్టులు తగ్గిపోవడానికి గల లోపాలేమి? పదవి విరమణ చేసిన టీచర్ పోస్టులను కూడా భర్తీ చేయకుండా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు చేపడుతోంది.

డిఎస్సీ ప్రకటించడానికి తొందరేముంది, ప్రపంచం ఏమైనా మునిగిపోతుందా అని అభ్యర్థులను అవహేళన చేసే విధంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడ్డం జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని గంపెడు ఆశతో పోరాటం చేసిన వారు ఈ పరిస్థితులను జీర్ణించుకోలేక పోతున్నారు. 5 లక్షల మంది విద్యార్థులు టీచర్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. టీచర్స్ పోస్టుల విషయంలో ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో 24 వేల పోస్టులు ఉన్నాయని, కేబినెట్‌లో 15వేల పోస్టులు ఉన్నాయని చెప్పినప్పటికీ, టి.ఆర్.టి. ద్వారా 8,792 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. నిజంగా ఉన్న ఖాళీలను స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2014వ నవంబర్ మాసంలో జరిగిన శాసనసభలో 24,861 టీచర్ పోస్టులు ఉన్నాయని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కావాలంటే మీరు ఆ రికార్డులను ఒకసారి పరిశీలించండి. విద్యా శాఖ లెక్కల ప్రకారం 2015 ఆగస్టులో 17,702 పోస్టులు ఉన్నాయని చెప్పారు. అనగా ఒక సంవత్సరంలో 7 వేలు పోస్టులు తగ్గాయి. 2015వ సంవత్సరం డిసెంబర్‌లో కేబినెట్ 12,142 పోస్టులను మాత్రమే ఆమోదించింది. 2016 జూలైన అంతరాష్ట్రమండలికి ఈ ప్రభుత్వం 16,172 పోస్టులు ఉన్నట్లు చెప్పడం జరిగింది. 2016 నవంబర్‌లో ఆర్థిక శాఖ, విద్యా శాఖ 11,389 పోస్టులు ఉన్నాయని తేల్చారు. ఇప్పుడేమో టి.ఆర్.టి. నోటిఫికేషన్‌ద్వారా 8,792 పోస్టులను చూపిస్తున్నారు. 24,861 పోస్టుల నుంచి ఏకంగా 8వేల పోస్టులకు తగ్గాయి.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, ఉపాధ్యాయ ఖాళీలకు సంబంధించిన టి.ఆర్.టి నోటిఫికేషన్ గురించి గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అనేక విషయాలు చెప్పారు. సభ్యులు వంశీ చంద్ రెడ్డి గారు, కృష్ణయ్య గారు లాస్ట్ వర్కింగ్ డే రోజున ఇదే ప్రశ్నకు సంబంధించిన చర్చ విషయమై అనేక విషయాలను లేవనెత్తారు. ఖాళీల సంఖ్య, ఖాళీలకు సమాంతరంగా ఎందుకు పోస్టులను భర్తీ చేయడం లేదని, ప్రమోషన్స్ వేకెన్సీలు ఏవిధంగా వస్తాయని, ఈ రోజు వరకు ఎన్ని ఖాళీలు ఉన్నాయని, ఎన్నింటిని ప్రమోషన్స్ ద్వారా నింపబోతున్నామనే విషయాలను స్పష్టంగా నేను చెప్పిన సందర్భంలో లక్ష్మణ్ గారు సభలో ఉన్నారో లేరో నాకు తెలియదు. నేను చెప్పిందే చెబుతూ లక్ష్మణ్ గారు కొత్త కొత్త నెంబర్లను చెప్పడం జరిగింది. రాష్ట్రంలో 4,500 పాఠశాలలను మూసివేశామని లక్ష్మణ్ గారు చెప్పారు. ఎక్కడ మూసేశామనే వివరాలు చెప్పాలని వారిని కోరుతున్నాను. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్నప్పటికీ కూడా ఈ రోజు వరకు ఒక్క పాఠశాలను కూడా మూసివేయలేదు. తప్పుడు ప్రచారం చేయవద్దు, సభను తప్పు దోవ పట్టించవద్దు.

(పాఠశాలలు మూసేయడానికి ప్రపోజల్ పెట్టారని సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడ్డం జరిగింది)

I would like to make it very clear that proposals are different and closure of schools is different.

**డా. కె.లక్ష్మణ్:-** అధ్యక్షా, ఇంత వరకు చెప్పిన లెక్కలు నా సొంత కవిత్వం కాదు. ఆర్థిక శాఖ, విద్యాశాఖ అధికారులు చెప్పేదానికి, చేసే దానికి పొంతన లేదు. లక్షా 7వేల ఉద్యోగాలను పూర్తి చేస్తామని ఒకసారి, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో లక్షా 12వేలు పూర్తి చేస్తామని మరో సారి ప్రభుత్వం చెబుతోంది. విద్యాశాఖలో ఒక్క పి.ఇ.టీ టీచర్ పోస్టైనా భర్తీ చేశారా? ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక్క టీచర్ పోస్టు కానీ, ఒక జూనియర్ లెక్చరర్ పోస్టు కానీ, ఒక్క డిగ్రీ లెక్చరర్ పోస్టుని కానీ భర్తీ చేశారా?

కాంట్రాక్టు పద్ధతిలో అధ్యాపకులను కొనసాగిస్తుంటే విద్యా వ్యవస్థ ఏమి కావాలని ఉప ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. 11,500ల మంది విద్యా వలంటీర్లను భర్తీ చేశామని మీరే సమాధానం చెప్పడం జరిగింది. టీచర్ల పోస్టులను భర్తీ చేయకుండా విద్యా వలంటీర్స్‌ని ఎందుకు తీసుకున్నారు? వారం క్రితం టిఎస్‌పిఎస్‌సి ద్వారా అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఫారెస్ట్ ఆఫీసర్ పోస్టులకి 10 జిల్లాల ఆధారంగా నోటిఫికేషన్ వేశారు. టిఆర్‌టిలో మాత్రం 31 జిల్లాలను నోటిఫై చేయడం వల్ల కోర్టులో ఈ నోటిఫికేషన్ వివాదాస్పదంగా మారింది.

కొన్ని ఉద్యోగాలకు 10 జిల్లాల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చి, టీచర్ల భర్తీకి మాత్రం 31 జిల్లాల ఆధారంగా నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల కొన్ని జిల్లాల్లో సున్న పోస్టులు ఉంటున్నాయి, కొందరు నాన్ లోకల్‌గా అవుతున్నాయని మీరు ఇచ్చిన నోటిఫికేషన్ పట్టిక

చూపిస్తోంది. ఈ విధమైన గందరగోళ పరిస్థితితో నిరుద్యోగులను ఎందుకు అభాసుపాలు చేస్తున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ తగ్గిపోతోంది. 1,633 పోస్టులు అక్కడ ఖాళీగా ఉన్నాయి. మహాత్మా గాంధి విశ్వవిద్యాలయంలో 180 పోస్టులకు గాను 36 మంది పని చేస్తుండగా 144 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా ఉన్నట్లైతే విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలెలా జరుగుతాయి?

**శ్రీ కడియం శ్రీ హరి:–** అధ్యక్షా, లక్ష్మణ్ గారూ, మహాత్మ గాంధీ యూనివర్సిటీలో మీరు చెప్పినన్ని పోస్టులు మంజూరు కాలేదు. ఇబ్బడి ముబ్బడిగా యూనివర్సిటీలు, కళాశాలలు మంజూరు చేశారని, వాటికి భూమి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోస్టులను శాంక్షనాన్ చేయలేదని ఇంతకు ముందు సమాధానంలో చెప్పాను. కావున, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కేసిఆర్ నాయకత్వంలో కొత్తగా శాంక్షనాన్ చేసి పోస్టులను భర్తీ చేస్తున్నాము.

**డా. కె.లక్ష్మణ్:–** అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారికి తన విద్యా శాఖకు సంబధించి ఆవేదన, ఆవేశం ఉన్నప్పటికీ ఆచరణలో అది అమలు జరగడం లేదనేది మా ఆవేదన. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో చదువు కుంటున్న విద్యార్థుల సంఖ్యకు 180 మంది అధ్యాపకులు కావాల్సి ఉండగా కేవలం 36 మంది పని చేస్తుండటం వాస్తవమా, కాదా? అక్కడా ఇంకా 144 మంది అధ్యాపకులు కావాలి. శాతవాహన విశ్వ విద్యాలయంలో కేవలం 11 మంది అధ్యాపకులు మాత్రమే పని చేస్తున్నారు. తెలంగాణలో విశ్వ విద్యాలయాల వ్యవస్థ ఇదా? ఆ విశ్వ విద్యాలయంలో 169 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

వెనకబడిన పాలమూరు విశ్వ విద్యాలయంలో 8 మంది అధ్యాపకులు పని చేస్తున్నారు. ఈ విషయమై పాలమూరు శాసనసభ్యులు గొంతెత్తాలి. విశ్వ విద్యాలయాల పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉంది. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అధ్యాపకులు లేకుండా ఈ విధంగా విద్యా విధానాన్ని కొనసాగిస్తామంటే ఎలా? విద్యా విధానాన్ని ఎటు వైపుగా తీసుకు వెళ్తున్నాము, పైపెచ్చు కాంట్రాక్టు టీచర్లు, లెక్చరర్లు. ఉస్మానియా యూనివర్సిటిలో సెంటినరీ సెలబ్రేషన్స్ జరుపుకున్న సందర్భంగా అయిన పోస్టులను భర్తీ చేస్తారని అనుకున్నప్పటికీ అక్కడ కూడా భర్తీ చేయలేదు.

1.20 ప.
తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రమని, కుప్పలు తెప్పలుగా పెట్టుబడులు వస్తున్నాయని, కొత్త కంపెనీలు వస్తున్నాయని చెప్తున్నారు, హైదరాబాదుకు రావాల్సిన ఆపిల్ కంపెనీ బెంగళూరుకు ఎందుకు తరలింపబడిందని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇటు ప్రైవేటు రంగంలో, అటు ప్రభుత్వ రంగంలో గాని, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా కల్పించాల్సిన ప్రభుత్వమే ఈ విధంగా చేస్తోంది. ప్రభుత్వ సంస్థల్లో ఎస్.సి., ఎస్.టి., బి.సి., ప్రక్రియ ఆ విధంగానే ఉంది. ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయకపోగా ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో గ్రామాల్లో నివసించే బడుగు, బలహీన వర్గాలు ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొత్త జీ.ఓ. తీసుకొచ్చి వందల, వేల ఉద్యోగాలను తొలగించే పరిస్థితి సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో, ప్రైవేటు సంస్థల్లో కనపడుతోంది. దేశ వ్యాప్తంగా ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రం క్రింది నుండి మొదటి స్థానంలోకి వస్తుంది. మనమేమో తెలంగాణ గురించి గొప్పగా చెప్పుకుంటున్నాము. దేశ వ్యాప్తంగా తెలంగాణ వాటా కేవలం 3.74 శాతం మాత్రమే ఉందని ఈ సంస్థ చేపట్టిన సర్వేలో నిగ్గు తేల్చింది. అంటే తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులకు కావాల్సిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాములు కల్పించి, నాణ్యత పెంచి, వారికి శిక్షణను ఇచ్చి ఐ.టి. రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నట్లైతే గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపడుతుంది. గతంలో తెలంగాణ ఇంజనీరింగ్ కాలేజీల్లో వందల సంఖ్యలో ప్లేస్‌మెంట్స్ ఉండేవి. ప్రస్తుతం ఏ ఇంజనీరింగ్ కాలేజీలోనూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ లేవు.

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తరువాత పదుల సంఖ్యలో కూడా ప్లేస్‌మెంట్స్ లేవు. పైపెచ్చు ఆటోమేషన్, కారణంగా ఐ.టి.లో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. దానికి అనుగుణంగా మార్పులు చేసుకుని ప్రభుత్వం ఆ దిశలో పోవాల్సింది పోయి, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి కల్పన కార్యాలయాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. వాటిని ఆధునికీకరించి ఉద్యోగ కల్పన చేయాలి. జార్ఖండ్, ఉత్తరాఖండ్ వంటి చిన్న రాష్ట్రాలు ఆన్‌లైన్ వ్యవస్థతో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేస్తున్నాయి. మన తెలంగాణ ఉద్యోగ కల్పన కార్యాలయాన్ని ఒక సెల్‌గా మార్చి, ఆ రకమైన కౌన్సిలింగ్ ఇచ్చి, గైడ్ చేయకపోవడం వలన ఆ కార్యాలయం నిర్వీర్యం అయిపోయింది. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం లక్ష ఉద్యోగాల ప్రక్రియ పూర్తి చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం నుండి నామ మాత్రానికి కూడా ఒక్క ఉద్యోగానికి కూడా సెలెక్ట్ కావడం లేదు. మనకు ఉన్న వ్యవస్థ, అవగాహనా లోపం వల్ల ఈ విధంగా జరుగుతోంది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా 50వేల ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తోంది. అందులో 5శాతం ఉద్యోగాలు కూడా మన తెలంగాణ నిరుద్యోగులకు దొరకడంలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో అవగాహనా రాహిత్యంతో దృష్టిసారించకపోవడం వలన 2014-15 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో 57వేల ఉద్యోగాలు భర్తీ అయితే, అందులో తెలంగాణ నిరుద్యోగులు వెయ్యి మంది కూడా లేరు. అంటే మన

పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో తెలుస్తోంది. 2018 సంవత్సరంలో పోలీసు ఉద్యోగాలు కలిపి 4వేల పోస్టులను భర్తీ చేయబోతున్నారు. చదువుకున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ శిక్షణతో బాటు కల్పించి, స్కిల్ డెవలెప్‌మెంట్‌ను కల్పించండి. ఆ 4లక్షల ఉద్యోగాల్లో మన ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోండి. పేద, బడుగు, బలహీన వర్గాలు, దళితుల కోసం ముద్రస్కీమును ప్రవేశ పెడితే 8కోట్ల 50లక్షల మంది, 10లక్షల నుండి 50లక్షల రూపాయల ఋణాలు పొంది, ఉపాధి అవకాశాలు పొందడమే కాకుండా, మరొక ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నారు. ఉపాధి కల్పన అంటే ఆ విధంగా ఉండాలి. 8కోట్ల 50లక్షల రూపాయల ఋణాలు ఇస్తే, ఇందులో ఎస్.సి., ఎస్.టి., ఓ.బి.సీలే 67 శాతం మంది ఉన్నారని ఆర్థిక మంత్రి గమనించాలి. 79 శాతం మహిళలు ఈ ముద్ర స్కీము ద్వారా బెనిఫిట్ పొందుతున్నారు.

ఉపాధి కల్పించడానికి నరేంద్రమోదీ గారి ప్రభుత్వం ఏ విధంగా చొరవ తీసుకుంటుందో అదే విధంగా మీ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేయండి. ఎస్.సి., ఎస్.టి. మహిళల కోసం ఉదాత్తమైన మనస్తత్వంతో ఎస్.సి., ఎస్.టి. విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఇస్తున్నారు. దీనికి ఎవరు బాధ్యత తీసుకొంటారని అంటే, నేను దీనికి బాధ్యత అని మోదీగారు సెక్యూరిటీ ఇచ్చారు. దేశ వ్యాప్తంగా 40,716 మంది ఎస్.సి., ఎస్.టి. పారిశ్రామిక వేత్తలకు ఋణం మంజూరు అయితే, అందులో 5827 మంది ఎస్.సి.మహిళలు, 1748 మంది ఎస్.టి. మహిళలు గొప్ప పారిశ్రామిక వేత్తలుగా మారుతున్నారు. 33 వేల మంది విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ పారిశ్రామికవేత్తలుగా మారిన చరిత్ర ఉంటే, మన రాష్ట్రప్రభుత్వంలో ఎస్.సి., ఎస్.టి., బి.సి., కార్పొరేషన్లు కనీసం మార్జిన్ మనీ ఇవ్వలేని దుస్థితిలో ఉండడాన్ని మనం గమనించుకోవాలి. మూడున్నర సంవత్సరాల నుండి కళ్లల్లో వత్తులు పెట్టుకుని చూస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి. జనాభా 85 శాతం ఉందని ముఖ్యమంత్రి గారు చెప్తున్నారు.

తెలంగాణ వీకర్ సెక్షన్ స్టేట్ అని చెప్పున్నప్పుడు వేల మంది దరఖాస్తులు పెట్టుకుంటే, కనీసం మార్జిన్ మనీ ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారు. ఎమ్.బి.సి.లకు వెయ్యి కోట్ల రూపాయలని అన్నారు. అసలు ఎమ్.బి.సి.లు ఎవరు? వెయ్యి కోట్ల రూపాయలను ఎప్పుడు ఖర్చు పెడతారు. 113 బి.సి.కులాల్లో ఎమ్.బి.సి. లను గుర్తింపే ఇంత వరకు కాలేదు. కమిషన్ వేశామని చెప్తున్నారు. 9 నెలల సమయం గడిచిపోయింది. ప్రజలను మభ్య పెట్టి, మసి పూసి మారేడు కాయ చేయడం తప్పితే నిజంగా వాళ్లపట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ పనులన్నీ చేస్తారు. సంచార జాతుల ఫెడరేషన్ ఏర్పాటు చేస్తే 5కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని సభ సాక్షిగా ప్రకటించిన ఆర్థిక మంత్రి గారు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. సామాజిక పరమైన స్పృహ లేకపోవడం, సామాజిక పరమైన చైతన్యం కల్పించకపోవడం, ఈరోజు నరేంద్రమోదీ గారు ఆలోచించిన విధంగా సామాజికుల లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి ఉండే విధంగా సమతౌల్య ఆలోచన ఉండాలి. కానీ, మీరు ఒకేవైపే ఆలోచిస్తామంటే అది సాధ్యం కాదు. ఆర్టీసీలో సంజీవ్ అనే ఒక వ్యక్తి, ఆర్టీసీ నష్టపోతోందని సోషల్ మీడియాలో ఒక వ్యాఖ్య పెడితే, ఆ వ్యక్తిని సస్పెండ్ చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందంటే, ఇది ప్రజా పాలనా? ప్రజా స్వామ్యంలో తన భావ ప్రకటన, స్వేచ్ఛ ప్రకటన చేస్తే సస్పెన్డ్ చేయడం అనేది ప్రజా స్వామ్యమా, నియంతృత్వమా ఒక్క సారి ఆలోచించాలని కోరుతున్నాను.

**1.30 మ.** 1998వ సంవత్సరం డి.ఎస్.సి అభ్యర్థులు, 19 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. వారికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఆ హామీని నిలబెట్టుకోలేదు. ముఖ్యమంత్రి ప్రకటించినా కూడా న్యాయం జరగలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, విని, వారి సమస్యలు పట్టించుకునే నాథుడే లేడు. అదేవిధంగా దివ్యాంగులకు టి.ఆర్.టిలో ప్రత్యేక బి.ఇడి, డి.ఇడి పట్టభద్రుల అభ్యర్థులకు ఎందుకు అవకాశం కల్పించడం లేదనే విషయంలో ప్రభుత్వాన్ని హైకోర్టు కూడా ప్రశ్నించింది. వారిపట్ల మాకు పూర్తి సానుభూతి వుంది. కనుక Physically challenged children కోసం మానవతా దృక్పథంతో విద్యను అభ్యసించడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. 339 దివ్యాంగుల ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయాలి.

రాష్ట్రాల విభజన తరువాత, ట్రైబ్యునల్ జడ్జిమెంట్ ప్రకారం దివ్యాంగులకు పక్క రాష్ట్రం 5శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాల్లో కల్పిస్తుంటే, ఇక్కడ ఆ విషయమై ఉత్తచేయి చూపించారు. బ్యాక్‌లాగ్ పోస్టులు, దివ్యాంగుల పోస్టుల్ని భర్తీ చేయలేదు. ఉత్తర తెలంగాణలో 12జిల్లాల్లో వున్న గల్ఫ్ బాధితులకు పుట్టిన గడ్డపై సరైన ఉపాధి, ఉద్యోగాలు లేక వలస పోతుంటే, మీరు ఎన్నికల మేనిఫెస్టోలో రూ.500కోట్లు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆదుకుంటామని పెట్టారు. కాని ఈ మూడున్నర సంవత్సరాల్లో 431మంది గల్ఫ్‌లో చనిపోయారు. దయనీయ పరిస్థితుల్లో వున్న కొంతమంది వివరాలను మీకు పంపుతాను. ఈ వివరాలను ఆర్.టి.ఐ ద్వారా సేకరించాను. కనుక ఏజెంట్ల బారిన పడి మోసపోతున్న బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. అదేవిధంగా వారి రూ.6 లక్షలు ఇస్తామన్నారు.

అదేవిధంగా ఎన్.ఆర్.ఐ పాలసీని తెస్తామన్నారు, కాని ఇంతవరకు దాని ధ్యాసే లేదు.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 4,264 సెర్ప్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని అన్నారు, కానీ ఇంతవరకు క్రమబద్ధీకరించలేదు. శాసనసభలో కూడా ఖాళీగా వున్న ఉద్యోగాలను భర్తీ చేయలేక పోతున్నారు. ఐ.ఇ.డి.ఎస్.ఎస్ ప్రత్యేక అవసరాల విద్యను పిల్లల కోసం ఏర్పాటు చేయాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కమ్యూనిటీ ఆర్గనైజర్స్‌గా యు.సి.డి. క్రింద పనిచేస్తున్నారు. మహిళ సంఘాలకు, ఇతరత్రా అనేక సేవా కార్యక్రమాల్లో పనిచేస్తున్న వారికి కేవలం రూ.11వేలు వేతనం ఇస్తున్నారు. కాని వారికి అన్ని కటింగ్స్ పోయి రూ.7వేలు మాత్రమే చేతికి అందితే, ఏ విధంగా వారు బ్రతుకుతారు. హైదరాబాద్ ప్రజలు ఓటు వేసినందుకు గెలిచామని గొప్పగా చెప్పుకుంటున్నారు. కాని వారు ఎలా బ్రతుకుతారు, ఇది వారి పరిస్థితి అని తెలియజేస్తున్నాను. ఎల్.ఇ.డి ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న స్ట్రీట్‌లైట్స్‌ను మెయిన్‌టైన్ చేసే దాదాపు 751మంది కార్మికులు 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వందలమంది కార్మికుల్ని తీసేసి, మరో కాంట్రాక్టరుకు ఇస్తే వారు ఎలా బ్రతుకుతారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు వారు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ భద్రత లేదు, చాలీచాలని జీతాలతో గుట్టుగా జీవితాలను సాగిస్తున్నారు. కొన్ని సంస్థలు వేతనాలు కూడా ఇవ్వడం లేదు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? వారికి ప్లాట్లు, వెల్ఫేర్ ఫండ్స్ ఇస్తామన్నారు, కానీ అవి ఏవి కూడా అమలు కాలేదు. హెల్త్ కార్డ్స్, అక్రిడిషన్ కార్డుల విషయంలో కూడా టి.ఆర్.ఎస్ పార్టీ వెన్నుపోటు పొడుస్తున్నది.

గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో ఓ స్త్రీ రేపురా అనే నినాదం ప్రజలు వ్రాసుకుని వుంటారు. ప్రభుత్వం చేస్తున్న హామీలు, ప్రకటనలు ఆ విధంగా వుంటున్నాయి. కనుక ఈ ప్రభుత్వంపై ప్రజలు ఈ విధమైన భావనను కలిగి ఉన్నారు. బాసర ఐ.ఐ.ఐ.టిలో పర్మినెంట్ ఉద్యోగుల కంటే, ఒప్పంద ఉద్యోగులే ఎక్కువగా పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా ఉన్న వాటర్‌వర్క్స్‌లో, 400 మంది ఒప్పంద ఉద్యోగులు పని చేస్తున్నారు. లైన్‌మెన్, రిజర్వ్‌మెన్‌లను, క్రమబద్ధీకరిస్తామన్నారు, కానీ చేయలేదు. కనుక చాలిచాలని జీతాలతో వారి జీవితాలు గడిచిపోతున్నాయి.

వ్యవసాయ రంగంలో సివిల్ ఇంజనీర్ల నోటిఫికేషన్‌లో అవకతవకలు జరిగాయి. ఎస్.ఐ ఉద్యోగాల కోసం పరీక్షలు నిర్వహించినప్పటికీ ఇంత వరకు ఫలితాలు ప్రకటించలేదు. గురుకుల ఉపాధ్యాయుల కోసం మూడు సార్లు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, అర్హత పరీక్ష ఒకసారి నిర్వహించి దానిని కూడా రద్దు చేశారు. గ్రూప్-2 పోస్టుల గురించి అందరికీ తెలిసిందే. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పకడ్బందీగా పాటించాలంటే ముందు మెరిట్ లిస్ట్‌ను ప్రకటించాలి. కాని దానికి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

సాంఘిక, సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు ఎంత తీవ్రంగా వున్నాయో మీకు తెలుసు. కనుక అన్ని విషయాలపై స్పష్టత రావాలి. కనుక సంవత్సర క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎన్ని ఖాళీలు వున్నాయనే విషయాలను తెలిపే శ్వేతపత్రం ప్రకటించాలి. శాసనసభలో మాట్లాడే మాటలకు విలువలేకుండా వుంటే, ప్రజలకు మీపై, మరియు వ్యవస్థపై విశ్వాసం పోతుంది. ఉద్యోగాల భర్తీ కోసం స్పష్టమైన క్యాలెండర్ దయచేసి ప్రభుత్వం ప్రకటించాలి. స్థానికంగా ఏ పరిశ్రమ స్థాపించినా తెలంగాణ బిడ్డలకు మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఒప్పంద, పొరుగుసేవల విధానాలను కొనసాగించమని చెప్పారు. దయచేసి పొరుగుసేవల్లో పనిచేస్తున్న వారందరికీ వెంటనే వేతనాలు పెంచి, ఒప్పంద ఉద్యోగుల్ని క్రమబద్ధీకరించి ప్రభుత్వ పేరుని నిలబెట్టుకోవాలని తెలియజేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో 1,12,000మంది ఒప్పంద, పొరుగుసేవల్లో పనిచేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి సభలో చెప్పారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య విషయాలను దృష్టిలో పెట్టుకుని, మా పార్టీ ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడితే ఎన్నో నిర్బంధాలు, ఎన్నో ఆంక్షలు, ఎన్నో గొంతునొక్కే కార్యక్రమాలు, చేసి వేలమందిని అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురిచేశారు. కనుక ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ప్రభుత్వం ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పి, ఇప్పుడు చెప్పలేదంటున్న విషయాలను ప్రజలు గమనిస్తున్నారు. ఈ రోజు అన్ని లెక్కల్ని చూస్తే, 3లక్షల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత 5లక్షల పైచిలుకు ఖాళీగా వున్న ఉద్యోగాలు, పదవీ విరమణ జరిగిన పోస్టుల ఖాళీలను దృష్టిలో పెట్టుకుని ఒక లక్షా 12వేల ఉద్యోగాలను ఈ సంవత్సరంలోపు భర్తీ చేస్తారనే విషయాన్ని ప్రభుత్వం ప్రకటించాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి:-** అధ్యక్షా, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిగారు సభలో ఇంతకు మునుపు ఒక ప్రకటన చేయడం జరిగింది. దానిని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను. ఈ రోజు మా పార్టీ తరపున "కార్పొరేట్ కళాశాలల అధిక ఫీజుల వసూళ్ల మూలంగా, విద్యార్థులను వేధింపులకు గురిచేయడం మూలంగా, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని

అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామే, తప్ప ఖాళీ పోస్టుల గురించి, ప్రభుత్వ పోస్టుల గురించిన విషయాలు కాదని, ఉపముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్లు కొన్ని డిమాండ్ల గురించి సమ్మె చేస్తున్నారు. కనుక వారి డిమాండ్లను తీర్చడానికి ప్రభుత్వం వెంటనే సభను వాయిదా వేసి చర్చించాలని నిన్న వాయిదా ప్రతిపాదన ఇచ్చాము. కాని దానిని పొరపాటుగా చదివినట్లు వున్నారు. కనుక దానిని తొలగించాలని కోరుతున్నాను.

"పండిత్ జవహర్ నెహ్రూ" గారి జన్మదినం రోజు నిరుద్యోగ సమస్య గురించి, ఖాళీ పోస్టుల భర్తీ గురించి మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించిన నీళ్లు, నిధులు, నియామకాల గురించి అమరులైన శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, ఇషాంత్‌రెడ్డి, సిరిపురం యాదయ్య, ఆలేటి అనిల్ గార్లకు తెలంగాణ శాసనసభ పక్షం నుండి నివాళులు అర్పిస్తున్నాను. ఈరోజు దేశంలో, రాష్ట్రంలో అన్నిటికంటే ఎక్కువగా బాధ పడుతున్న సమస్య నిరుద్యోగ సమస్య అని తెలియజేస్తున్నాను. తెలంగాణ నిరుద్యోగ సమస్య ఎంత జటిలమైనదో, మన ఉద్యమ చరిత్ర చెబుతుంది. తెలంగాణలో 18-40 సంవత్సరాల మధ్య వయసు వున్న 50 లక్షలమంది నిరుద్యోగుల్లో, పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారు కనీసం 14లక్షల మంది వున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ప్రధాన కారణాల్లో ఈ దుర్భర నిరుద్యోగ స్థితి ఒకటి. పనిచేసే వారికి చేతినిండా పని కల్పించకపోతే ఆ వ్యక్తులు ఈ సమాజానికి తీవ్ర నష్టాన్ని, అసంతృప్తిని కలుగజేస్తారు.

1.40 మ. ఉద్యోగ భర్తీ ప్రక్రియ సక్రమంగా లేనందున, నిరుద్యోగ యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉన్నది. ప్రభుత్వ తీరు పట్ల వారు ఆగ్రహంగా ఉన్నారు. ఏటా ఉద్యోగ నియామకాలు చేస్తామని చెప్పి ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేకపోతున్నది. తెలంగాణ రాష్ట్రం రాగానే నిరుద్యోగుల సమస్య పరిష్కరిస్తామని ముఖ్యమంత్రిగారు ఎన్నో వాగ్దానాలు చేశారు. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గారు కూడా శాసనసభలో లక్షా ఏడు వేల ఉద్యోగాలు ఉన్నాయని వాటిని త్వరలోనే ప్రకటిస్తామన్న మాట చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మన ఉద్యోగాలను భర్తీ చేసుకుని, మన వాళ్లకు ఇంకా ఎక్కువ సహాయసహకారాలు అందించవచ్చన్న మాట తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు ఎన్నో చోట్ల ప్రకటనలు చేయడం జరిగింది. సీమాంధ్రులు మన కొలువులను కొల్లగొట్టారని, మోసం చేశారని ఎన్నోసార్లు మనమంతా మాట్లాడుకోవడం జరిగింది. ఈ రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలైనా కూడా లక్షా ఏడు వేల ఉద్యోగాల్లో కేవలం పదహారు వేల ఉద్యోగాలు మాత్రమే నేటి వరకు భర్తీ చేయడం జరిగింది. స్వతంత్ర అంచనాల ప్రకారం మన రాష్ట్రంలో లక్షా అరవై వేల ఇంజనీరింగ్ పట్టభద్రులు, లక్షా అరవై వేల పోస్ట్ గ్రాడ్యుయేట్స్, పన్నెండు లక్షల మంది గ్రాడ్యుయేట్స్ ప్రతి సంవత్సరం పట్టా పొంది బయటకు వస్తున్నారని సర్వే రిపోర్టులో తేలింది. తెలంగాణలో ప్రస్తుతమున్న నిరుద్యోగ గణాంకాలను పరిశీలిస్తే, పట్టణ ప్రాంతాల్లో 17.2 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో మూడు శాతం నిరుద్యోగ సమస్య కలదు. జిల్లాల వారీగా నిరుద్యోగ సంఖ్య గమనిస్తే ఆదిలాబాద్ జిల్లాలో 97,252 మంది, హైదరాబాద్‌లో 1,54,752 మంది, కరీంనగర్‌లో 12,277 మంది, ఖమ్మం జిల్లాలో 1,55,477 మంది, మహబూబ్‌నగర్ జిల్లాలో 12,609 మంది, మెదక్ జిల్లాలో 13,978మంది, నల్గొండ జిల్లాలో 87,203 మంది, నిజామాబాద్ జిల్లాలో 40,728 మంది, రంగారెడ్డి జిల్లాలో 43,444 మంది, వరంగల్ జిల్లాలో 63,199 మంది, మొత్తం 8,78,919 మంది నిరుద్యోగ యువకులు మన రాష్ట్రంలో ఉన్నారు. 31 జిల్లాలు ఏర్పడిన సందర్భంగా ఇంకా ఎక్కువ ఉద్యోగాలు పెరిగే అవకాశం ఉన్నది.

ప్రభుత్వ పథకమైన చేపల పెంపకంను గమనించినట్లయితే, ఫిషరీస్ ఆఫీసర్ల కొరత ఉన్నది. వికారాబాద్ జిల్లాలో ఒక్క సూపరింటెండ్ కూడా లేడు, సీనియర్ అసిస్టెంట్ లేరు. పరిగిలో ఉండే అసిస్టెంట్ ఇంజనీర్లు వికారాబాద్ హెడ్‌క్వాటర్‌కు బదిలీ అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ నియామకాలు చేయకుండా, పథకాలను ప్రకటిస్తే ప్రజాధనం దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉన్నది. గొర్రెల పెంపకం గురించి వికారాబాద్ జిల్లా అధికారుతో మాట్లాడడం జరిగింది. టార్గెట్ ప్రకారం పది శాతం మాత్రమే ఇంతవరకు ప్రొక్యూర్‌మెంట్ జరిగింది. మిగతా ప్రొక్యూర్‌మెంట్ జరగలేదు. అక్కడ నాలుగు వెటర్నరీ డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హెడ్‌క్వాటర్ అయిన పరిగిలోనే వెటర్నరీ డాక్టర్ లేరు. ఏ విధంగా పథకాలను పూర్తి చేయగల్గుతామన్న విషయాన్ని మనం ఆలోచన చేయాలి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, అగ్రికల్చరల్ ఆఫీసర్లు, స్టాటిస్టికల్ ఆఫీసర్లు, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. సుమారు మూడున్నర సంవత్సరం కాలంలో 35 నోటిఫికేషన్లు ఇస్తే అందులో 22నోటిఫికేషన్లు కోర్టు వివాదాల్లో ఉన్నాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్ గంటా చక్రపాణిగారు స్వయంగా పేర్కొనడం జరిగింది. కేవలం పదహారు వేల ఉద్యోగాలను మాత్రమే రెక్రూట్‌మెంట్ చేశారు. గతంలో ఉన్న జి.ఓ ప్రకారం, At a meeting of leaders of all the political parties of legislature held on 19th January, 1969 to consider the measure of ensuring effective implementation of Telangana safeguards, the following decision has been taken with regard to employment in posts reserved for the domicile of Telangana region.

అంటే, ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టి ఏవిధంగా ఈ నియామకాలు చేయాలన్నది 1969 సంవత్సరం జి.ఓ.36లో చెప్పడం జరిగింది. 610జి.ఓ.లో కూడా According to the provisions of the Presidential Order, local cadres have to be organized to the various categories of posts in Government Departments and allotment of personnel has to be made as per the guidelines contained in paragraph 4 of the said Order. అని చాలా క్లియర్‌గా అందులో పేర్కొనడం జరిగింది. "As a result of the above exercise, vacancies if any arising, shall be filled as per the procedure laid in the Presidential Order". అని పేర్కొనడం జరిగింది. సుమారు 80 వేల మంది సీమాంధ్రులు ఇక్కడ పని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వీళ్లందర్ని ఆంధ్రప్రదేశ్‌కు పంపించడం జరుగుతుంది. ఇక్కడున్న తెలంగాణ వాళ్లందరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని టిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. నేను ఈ రోజు రికార్డు పూర్వకంగానే ఈ విషయాలను చెబుతున్నాను. అప్పలనాయుడు అనే తహసీల్దారు ఆంధ్ర ప్రాంత వ్యక్తి అయి తెలంగాణలోని వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్నాడు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ముఖ్యమైన పదవుల్లో సీమాంధ్రులు పని చేస్తున్నారన్న విషయాన్ని మీ ద్వారా నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. నిరుద్యోగ సమస్య ఏవిధంగా ఉందంటే, గత మే నెలలో ప్రకటించిన పది వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు అయిదు లక్షల అరవై మూడు వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎంపికైన వారిలో 1462 మంది బిటెక్ గ్రాడ్యుయేట్లు, 895 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 242మంది ఎంబిఏలు, 161 మంది ఎమ్‌టెక్‌లు, 103 మంది ఎంసిఏలు, 100 మంది బిఎడ్‌లు, 47మంది ఫార్మసిస్ట్‌లు, 5గురు లా గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో సుమారు 50,60 వేల మంది రిటైర్ అయిన ఉద్యోగులు ఉంటారు. తప్పకుండా దాన్ని పరిగణలోకి తీసుకోవల్సిన అవసరం ఉంది. లక్షా ఎనిమిది వేల ఒక్క వంద ముప్పై రెండు ఖాళీలు ఉన్నాయన్న విషయాన్ని ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో పేర్కొనడం జరిగింది. పదహారు వేల ఉద్యోగాలను మాత్రం నింపారు. రిటైర్ అయిన ఉద్యోగాలు 50 వేలు ఉన్నాయి. మొత్తం అన్ని కలిపి లక్షా ఎనిమిది వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మనం రాష్ట్రపతిగారిని ఉస్మానియా యూనివర్సిటీకి పిలిచి, ఉస్మానియా యూనివర్సిటీలో సెంటినరీ సెలబ్రేషన్స్ ఏర్పాటు చేసుకొన్నాము. గతంలో తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని రాజకీయ పక్షాలందరూ పోరాటం చేసి తెలంగాణ సాధించుకోవడం జరిగింది. ఆ రోజు విద్యార్థుల యొక్క మనోవేదన గమనించి ముఖ్యమంత్రిగారు సభలో మాట్లాడలేని పరిస్థితిని మనం గమనించాము. ఉద్యోగ ప్రక్రియ సుమారు 60 శాతం పూర్తి చేసి ఉంటే, విద్యార్థులంతా ఎంతో సంతోషంగా ఉండేవాళ్లు. జెఎసి ఛైర్మన్ కోదండరామ్ గారు, గద్దర్ గారు, విమలక్కగారు వంటి వారు తెలంగాణ రాష్ట్రం కోసం ఆ రోజు పల్లెపల్లెకు పోయి ఉద్యమాలు చేశారు. వాళ్లందర్ని సగర్వంగా అక్కడకు పిలిచి, అలాగే, తెలంగాణ అమరవీరుల తల్లిదండ్రులను పిలిచి వాళ్లకు కూడా గౌరవంగా ఒకపూలదండవేసి, వీళ్లమూలంగానే మనకు ఈ రోజు తెలంగాణ వచ్చింది, ఇన్ని ఉద్యోగాలు మీకు కల్పించామని గర్వంగా ఆరోజు చెప్పింటే ఎంతో బాగుండేది.

1.50 మ. డీఎస్సీ నోటిఫికేషన్ పడగానే చాలా మంది గ్రామీణ ప్రాంతం నుండి ఎంతో కష్టపడి పట్టణాలకు వచ్చారు. పేద తల్లిదండ్రులు వాళ్లకు ఉన్న ఆస్తులను అమ్మి బీఈడి చదివించి ఏ విధంగా అయినా సరే, వారి పిల్లలను ఉపాధ్యాయులుగా చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ డీఎస్సీ గురించి పట్టణాలకు పంపించారు. 13 మార్చి 2016 నుండి నేటి వరకూ సుమారు నలభై సార్లు దీనికి సంబంధించిన నోటిఫికేషన్స్ ఇవ్వడం, పోస్ట్‌పోన్ చెయ్యడం జరిగింది. నా నియోజకవర్గంలోని నిరుద్యోగులు, నలభై సార్లు నోటిఫికేషన్స్ ఇచ్చిన లిస్ట్‌ని నాకు ఇచ్చారు. ప్రభుత్వం నలభై సార్లు నోటిఫికేషన్ ఇచ్చింది. "గురుకుల నియామకాల తరువాత డీఎస్సీ", "మూడు నెలల్లో భర్తీ చేయండి", "డీఎస్సీకి సీయం పచ్చజెండా", "కొత్త గురుకులాల్లో గెస్ట్ లెక్చరర్లు" - ఈ విధంగా నలభై సార్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. శ్రీనివాసులు అనే వ్యక్తి మహ్మదాబాద్, గండేడు మండలానికి చెందిన నిరుద్యోగి. ఇతను 13-3-2016 నుండి 18-5-2016, 18-6-2016,28-6-2016 ఈ వివిధ డేట్లతో ఉన్నటువంటి నలభై ప్రకటనలతో కూడిన నోటిఫికేషన్లతో చాలా బాధతో నిరుద్యోగ యువకులున్నారని తెలియజేస్తున్నాను. 31 జిల్లాలను పరిగణనలోకి తీసుకొని టీచర్ పోస్టుల భర్తీ గురించి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? కాలయాపన చేసే విధంగా ప్రభుత్వం ఈ విధంగా చేస్తుందని సర్వత్రా చర్చలు జరగడం అనేది గమనిస్తున్నాము.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, రామ్మోహన్ రెడ్డి గారు టీఆర్‌టి విషయానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, 31 జిల్లాల వారీగా నోటిఫికేషన్ ఇచ్చారు, పది జిల్లాలుగా ఇవ్వవలసిందని ఒక మాట చెప్పారు. ప్రస్తుతం ఆ విషయం కోర్టులో ఉంది. ఎల్‌ఓపి గారు ఇక్కడున్నారు. టీఆర్‌టి పైన కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటి? ముప్పై జిల్లాల వారీగా నోటిఫికేషన్ ఇవ్వాలా లేక పది జిల్లాల వారీగా నోటిఫికేషన్ ఇవ్వాలా అని మీ స్టాండ్‌ని చెప్పి మాట్లాడితే బాగుంటుంది. ఇప్పటికైనా మీ వైఖరి ఏమిటో చెప్పండి. ప్రతిసారి తప్పించుకునే ప్రయత్నం చెయ్యకండి. రాష్ట్రప్రభుత్వం ఏజెన్సీ ఏరియాస్, బ్యాక్‌వార్డ్ ఏరియాస్, బ్యాక్‌వార్డ్ డిస్ట్రిక్ట్స్‌కి సంబంధించి అక్కడ స్థానికంగా ఉన్న విద్యార్థులకు అవకాశాలు రావాలనే ఉద్దేశ్యంతో పరిపాలనా సౌలభ్యం కోసం చేశాము. 31 జిల్లాలను దృష్టిలో తీసుకొని నోటిఫికేషన్ ఇచ్చాము. కొంత మంది కోర్టుకెళ్లారు, ఆ ఇష్యూ కోర్టులో ఉంది. మీ స్టాండ్ ఏమిటో చెప్పండని నేను కాంగ్రెస్ పార్టీని

అడుగుతున్నాను. అది మాకు కూడా ఉపయోగపడుతుంది. మేము కూడా రేపు కోర్టులో చెప్పడానికి వీలవుతుంది. మీ స్టాండ్ ఏమిటో చెప్పండి.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, మంత్రి గారు సలహా అడిగారు. 31 జిల్లాలు కానివ్వండి, 10 జిల్లాలు కానివ్వండి, ఉద్యోగులు చాలా ఆందోళనగా ఉన్నారు. సత్వరమే ఉద్యోగ నియామకాలను చేపట్టండి. ఇప్పుడున్న నిబంధనలు, చట్టం ఇతరత్రా అంశాలన్నీ ఉపయోగపడతాయో లేదో చూడండి. కోర్టు ఏమి చెప్పిందో చూడండి. మీరు 31 జిల్లాలను తీసుకోండి, 10 జిల్లాలను తీసుకోండి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. సాధ్యమైనంత త్వరగా నియామకాలు జరగాలి. వివిధ కారణాల వల్ల డిలే అయితే ప్రభుత్వాన్ని మేము ఏమీ అడగడం లేదని అనుకుంటారు. మా స్టాండ్ ఏమిటంటే, వారికి వెంటనే ఉద్యోగాలివ్వాలి. మీరు ఎట్లా చేస్తారో చెయ్యండి. కోర్టును కన్విన్స్ చెయ్యండి. ఎట్లా చేసినా పరవా లేదు.

**శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి:-** అధ్యక్షా, గ్రూప్-1, గ్రూప్-2 నిరుద్యోగుల జీవితాలలో వెలుగునింపే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి. మా ప్రభుత్వం 2004-07, 2009-11లో నాలుగు సార్లు నోటిఫికేషన్ ఇచ్చి, సుమారు 3150 గ్రూప్ 2 పోస్టులను, అదే విధంగా 813 గ్రూప్-1 పోస్టులను ఫిల్ చేయడం జరిగింది. గ్రూప్-2 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన ప్రభుత్వం, 1032 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినా ఇప్పటివరకూ ఆ పోస్టులను ఫిల్ చేయలేదు. ఇంకొక హాస్యాస్పద విషయం ఏమిటంటే, ఇప్పటివరకూ ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేయలేదు. దీనిని బట్టి చూస్తే, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. ఎందుకంటే సర్వీస్ కమీషన్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకూ కూడా విడుదలైన నోటిఫికేషన్స్ అన్ని కూడా వివాదాస్పదమే. మా ప్రభుత్వం ఈ పోస్టులతోపాటు ఎఫ్ఆర్ఓ, ఏఓ మరియు ఇతర నాన్‌గెజిటెడ్ పోస్టులను ఫిల్ చేసింది. 1998 డీఎస్సీ బాధితుల కష్టాలు వర్ణనాతీతం. వారికి ఉద్యోగాలు కల్పిస్తామని సీయం గారు క్యాంప్ కార్యాలయంలో హామీ ఇవ్వడం జరిగింది. నాకు ఆ విద్యార్థులే స్వయంగా చెప్పారు. భోజనం చేశారా అని అడిగి, పది వేల రూపాయలు ఇవ్వబోతే, సార్ మాకు భోజనం వద్దు, మాకు ఉద్యోగాలు వస్తే చాలు సార్ అని చెబితే, సరే మీరు మంజీరా గెస్ట్ హౌస్‌కి వెళ్లండి అని ముఖ్యమంత్రి గారు మంజీరా గెస్ట్‌హౌస్‌కి పంపించడం జరిగింది. వారికి వయసు అయిపోతుంది. వాళ్లను కన్సిడర్ చేసి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ యావత్తు నిరుద్యోగ సమస్య పైన ఖచ్చితంగా ప్రత్యేక దృష్టి వహిస్తామని, 1998 డీఎస్సీ వారిని కూడా కన్సిడర్ చేస్తామని మంత్రి గారు ప్రకటన చేయడం జరిగింది. బీఈడి చదివి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులలో ముఖ్యమంత్రి గారే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి డీఎస్సీ వెయ్యకపోతే కొంపలు మునుగుతాయా అని చెప్పారు. చాలా బాధాకరం అధ్యక్షా. నిరుద్యోగ విద్యార్థులు ఈ విషయాన్ని చాలా బాధతో చర్చించుకోవడం జరుగుతోంది. 21-10-2010న టీఆర్‌టి నోటిఫికేషన్ జారీచేయడం జరిగింది. మానవతా దృక్పథంతో ఆలోచించాలి. మానసిక వైకల్యం కలిగినటువంటి స్పెషల్ బీఈడి విద్యార్థులు వాళ్లు. అంగవైకల్యం, చెవిటి వారు, కళ్లు లేని వారు చాలా మంది ఉన్నారు. వారికి వెంటనే ఉద్యోగావకాశాలు వచ్చే విధంగా కృషిచేయాలని కోరుతున్నాను. వీరికి విద్యాబోధన చెయ్యవలసిన అవసరం ఉంది. జారీ చేసిన నోటిఫికేషన్‌కి సంబంధించి స్పెషల్ బీఈడి ప్రస్తావన రాలేదు. ఆఖరి సంవత్సరం బీఈడి చదువుతున్న వారికి కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. నాణ్యమైన విద్యతోనే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ప్రభుత్వం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను సరైన సమయంలో ఇవ్వనందువల్ల చాలా మంది విద్యార్థులు సగంలోనే విద్యను క్లోజ్ చేసుకొని గ్రామాలకు తరలి వెళ్లారు. గ్రామాలలో పనిచేయలేక, ఇటు సమాజంలో తలెత్తుకోని పరిస్థితులు వారికి ఏర్పడ్డాయి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ గురించి గతంలో ముఖ్యమంత్రి గారు శాసనసభలో చెప్పడం జరిగింది. దాన్ని జీరో డౌన్ చేస్తామన్న మాట ముఖ్యమంత్రి గారు శాసనసభలో చెప్పారు. తరువాత మళ్లీ కాంగ్రెస్ వాళ్లు ఏ విధంగా చేశారో మేము కూడా ఆ విధంగానే చేస్తామని ముఖ్యమంత్రి గారు మళ్లీ ఆ విధంగా మాట్లాడడం, ఆయన స్థానానికి, ఆయన స్టేటస్‌కి సరైనది కాదని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు శాసనసభలో ఒక మాట అంటే, అది జీఓ లాగ రావాలి. అది అమలు కావాలి. వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. అక్కడున్న కళాశాలల యాజమాన్యం ఏ విధంగా అధ్యాపకులకు జీతాలు చెల్లిస్తారు? వారు విద్యను అందించకపోతే విద్యార్థులు ఏ విధంగా చదువుకుంటారు? కాబట్టి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తే నాణ్యమైన విద్యను కొనసాగించే అవకాశం ఏర్పడుతుందని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

**2.00 మ.** చాలా దేశాలలో నిరుద్యోగ భృతి కూడా ఇస్తున్నారు. అమెరికా దేశంలో కూడా ఒక నిరుద్యోగికి నిరుద్యోగ భృతి కింద అతనికి భవిష్యత్తులో వచ్చే ఉద్యోగంలోని బేసిక్ సాలరీలో 48 శాతం నిరుద్యోగ భృతి కింద ప్రభుత్వం ఇస్తున్నది. ఇజ్రాయిల్ దేశంలో 82 శాతం చొప్పున కనీసం 26 మాసాలకు నిరుద్యోగ భృతి ప్రభుత్వం ఇస్తున్నది. కాబట్టి మన రాష్ట్రంలో కూడా కనీసం ఆ 26 మాసాలకైనా నిరుద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా 2006-07లో మన దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలను 345కి పెంచడం జరిగింది. 2011-12లో అవి 645కి, కేంద్ర విశ్వవిద్యాలయాలు 19 నుంచి 40కి పెంచడం జరిగింది.

ఎన్.ఐ.ఐ.టి.లు 20 నుంచి 30కి, ఐఐటిలు 7 నుంచి 15కి పెంచడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రంలో కంది దగ్గర ఐఐటి కళాశాలను సోనియాగాంధీ గారి చేతులమీదుగా శంకుస్థాపన చేసుకున్నాము. ఇది చాలా సంతోషించదగిన విషయం.

మొత్తం మీద ఐఐటిలు, ఐఐఎమ్‌లు కలుపుకొని 51 కళాశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేయడం జరిగింది. 18 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాల వరకు 12.3 శాతం నుంచి 17.9 శాతం వరకు విద్యార్థులు ఈ సంస్థలో విద్యాభ్యాసం చేయడం జరిగింది. అదే విధంగా యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యా వ్యాప్తి గురించి ఎంతో కృషి చేయడం జరిగింది. ప్రతి మండల కేంద్రంలో ఒక మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మోడల్ స్కూల్‌లో టీచర్లు కూడా 1వ తరగతి నుంచి పీజీ వరకు ఇంగ్లీష్‌మీడియం చదివిన అధ్యాపకులనే నియమించడం జరిగింది. నా పరిగి నియోజకవర్గంలోని 5 మండలాలకు గాను 4 మండలాలలో మోడల్ స్కూల్స్ ఉన్నాయి. కేజి నుంచి పీజి వరకు ఉచిత నిర్బంధ విద్య అని ఈ ప్రభుత్వం ప్రకటించినప్పుడు నేను ఏమనుకున్నానంటే సోషల్ వెల్ఫేర్ స్కూల్స్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్, బి.సి గురుకుల విద్యాసంస్థలు అన్నింటిని కలిపి ఒక విశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ ఫెసిలిటీస్‌తో వసతులు కల్పిస్తారని అనుకున్నాను. కానీ ఇప్పుడు నా నియోజకవర్గంలో బి.సి గురుకుల పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయంటే ఒక బిల్డింగులో కింద మొత్తం షాపులుంటే పైన గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఇవి కూడా కేవలం అయిదారు తరగతుల వరకే ఉన్నాయి. ట్రైబల్, మైనారిటీ స్కూల్స్ కూడా ఇదే పరిస్థితిలో ఉన్నాయి. కేవలం అద్దె భవనాలలో రెండు, మూడు తరగతులను మొదలుపెట్టి ఇన్ని పాఠశాలలను ప్రారంభించామని చెప్పడం కాదు. మోడల్ స్కూల్స్ విశాలమైన స్థలంలో అంటే అయిదారు ఎకరాల విస్తీర్ణంలో పర్మినెంట్ బిల్డింగులు కట్టి, స్పోర్ట్స్ ఫెసిలిటీలు ఏర్పాటుచేసి ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మోడల్‌స్కూల్స్‌ని ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకొని అక్కడ ఒక డిగ్రీ, పీజి కళాశాలను ఏర్పాటుచేసి దానినే కేజి టు పీజి ఉచిత నిర్బంధ విద్యగా మార్చినట్లైతే ఉపయోగకరంగా ఉంటుంది.

మరీ ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐటిఐఆర్ అనే ఒక ప్రాజెక్టును సుమారు రూ. 2 లక్షలా 20 కోట్లతో హైదరాబాదు నగరంలో 50 లక్షల మందికి డైరెక్టుగా గానీ, ఇండైరెక్టుగా గానీ ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కేంద్రంలో ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం దానిని పక్కన పెట్టడం జరిగింది. కాబట్టి టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టును మన తెలంగాణ రాష్ట్రానికి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపడితే బాగుంటుంది. ఎందుకంటే ఇప్పుడున్న టెక్నాలజీ అప్‌గ్రెడేషన్ మూలంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గానీ, ఇంకొక రకంగా గానీ మన ఉద్యోగాలు పోతున్నాయనే విషయాన్ని మనం గుర్తించి ఈ ఉద్యోగావకాశాలు పోకుండా ఉండాలంటే ఐటిఐఆర్ ప్రాజెక్టు ఏర్పాటు గురించి కృషి చేయాలి. దీని గురించి ప్రభుత్వం వెంటనే ఒక క్యాలెండర్ ప్రకటించి ఏ విధంగానైతే ఈ ప్రభుత్వం లక్షా ఎనిమిది వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందో ఆ లక్షా ఎనిమిది వేలతోబాటు గత మూడున్నర సంవత్సరాలలో రిటైర్ అయిన తరువాత ఏర్పడిన ఖాళీలు 50వేలను కలుపుకొని భర్తీ చేయడానికి క్యాలెండర్ ప్రకటించాలి. అది కూడా ఈ శాసనసభ సమావేశాలలోనే ప్రకటించి నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అమరవీరులైనారో వారి తల్లిదండ్రులను కూడా పిలిచి వారి సమక్షంలోనే లక్షా 50వేల ఉద్యోగాలను భర్తీచేసే కార్యక్రమాన్ని కొద్ది మాసాలలోనే పూర్తిచేసే విధంగా ఒక క్యాలెండర్ ప్రభుత్వం ప్రకటించి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. నా నియోజకవర్గంలో వీరమణి అనే ఒక పేద అమ్మాయికి 45 రోజులు భోజనం పెట్టి కోచింగ్ ఇప్పిస్తే చాలా సంతోషించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చింది.

**శ్రీ గాదరి కిశోర్:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల మీద జరుగుతున్న లఘు చర్చ సందర్భంగా నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించేరోజు నాటి ఉద్యమ రథసారధి, నేటి ముఖ్యమంత్రి గారు పెట్టుకున్న శీర్షికనే నీళ్లు, నిధులు, నియామకాలు. మా నీళ్లు మాకు కావాలి, మా నిధులు మాకు కావాలి, మా నియామకాలు మాకు కావాలి అనే అంశాలపైనే మొత్తం తెలంగాణ ప్రజలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నేపథ్యాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. నీళ్ల విషయంలో స్పష్టత వచ్చింది. తాగునీటి కోసం దాదాపు రూ. 40 వేల కోట్ల బడ్జెట్‌తో ప్రతి ఇంటికీ, ప్రతి మనిషికీ, ప్రతిరోజూ వంద లీటర్ల చొప్పున నీళ్లు ఇవ్వలేకపోతే నేను వచ్చే ఎన్నికలలో ఓట్లు అడగనని ప్రకటించిన ముఖ్యమంత్రి భారతదేశం మొత్తంలో కేవలం కేసీఆర్ గారే. మిషన్ భగీరథ పేరుమీద ప్రభుత్వం అందరికీ మంచినీటిని అందించే పనులను చేపట్టింది.

సాగునీటికి సంబంధించి పనులు రెండు రకాలు. అవి ఒకటి మేజర్ ఇరిగేషన్, రెండవది మైనర్ ఇరిగేషన్. మిషన్ కాకతీయ పేరుతో చెరువులలో పూడికతీసి అదే సందర్భంలో ఉన్నటువంటి ప్రాజెక్టులను పునర్జీవనం కల్పించి కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణను మారుస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. దీనికి స్పష్టత వచ్చింది. ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నారు. మన

బడ్జెట్‌ను మనం ఖర్చు పెట్టుకుంటున్నాం, మన అవకాశాలను మనం ఉపయోగించుకుంటున్నాం. కాబట్టి మన నిధులు మనకు వచ్చాయి. చివరకు మిగిలింది మన నియామకాలు. ఆ నియామకాల మీద స్పష్టమైన అవగాహన ఉన్నది కాబట్టే ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంలో చెప్పిన మాటలకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశమున్నందున లక్షమందికి ఉద్యోగాలిచ్చి తీరుతామని చాలా స్పష్టంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. దానికి కట్టుబడి సరికొత్త పంథాలో పాత పద్ధతిలో ఉన్న పొరపాట్లను సవరించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ నియామకాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారే స్వయంగా ఈ సభ ద్వారా ప్రకటించారు. అసాధ్యమైన విషయాన్ని సాధ్యమయ్యేటట్లుగా చెప్పాల్సిన అవసరం వారికి లేదు. ఏది సాధ్యమైతుందో దానినే ముందుకు తీసుకపోతామని చెప్పారు. ఈ మధ్య కూడా లక్షా 12వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంకా ఏ మాత్రం అవకాశమున్నా వెయ్యి ఉద్యోగాలు ఎక్కువగానే భర్తీ చేస్తాం తప్ప తక్కువ చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఏం నియామకాలు చేశామనేది చర్చించాము. ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్‌లు వచ్చాయి, ఎన్ని పెండింగులో ఉన్నాయనేది మాట్లాడటం జరిగింది. ఇప్పటివరకు 73 నోటిఫికేషన్‌లు ఇస్తే కావలసిన అవకాశాలను బట్టి 73 నోటిఫికేషన్‌లను 2015, జూలై నుంచి 2015, ఆగస్టు నాటికి ఇవ్వగా ఇప్పటివరకు 27,660 నియామకాలు జరిగితే ఇంకా చేయాల్సినవి 1 లక్షా, 12వేలా 536 ఉద్యోగాలు పూర్తి స్థాయిలో ఖాళీలుగా చూపించుకున్నప్పుడు ఇంకా మిగిలిపోయిన 84వేలా 876 ఉద్యోగాలను ప్రభుత్వం నోటిఫికేషన్‌ల ద్వారా నింపుకోవలసిన అవసరమున్నది.

2.10 ప. దాంట్లో కూడా ఇప్పటి వరకు 36,806 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మిగిలిన 48,070 పోస్టులను ఏ విధంగా భర్తీ చేస్తే బాగుంటుందని వివిధ శాఖలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వివిధ శాఖల్లో అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 27,660 పోస్టులను భర్తీ చేసుకుని, 36,806 పోస్టులకు నోటిఫికేషన్స్ ఇచ్చి, మిగతా 40,070 పోస్టులను ఏవిధంగా భర్తీ చేయాలనే విషయమై ఆదేశాలు ఇచ్చిందని మనవి చేస్తున్నాను. టిఎస్‌పిఎస్‌సి ద్వారానే కాకుండా, పోలీసు శాఖలో 10,499 ఉద్యోగాలు, విద్యుత్ శాఖలో 2,681 ఉద్యోగాలు, సింగరేణిలో 5,515 ఉద్యోగాలు, ఆర్‌టిసిలో 3,950 ఉద్యోగాలు భర్తీచేస్తూ వివిధ శాఖల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ముందుకు పోయే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది.

SRI AKBARUDDIN OWAISI:- Madam Deputy Speaker, in fact, there is no quorum in the House and only 17 Members are present from the Ruling Party.

جناب کڈیم سری ہری(Janab Kadiyam Srihari): اکبرالدین جی! کورم ہاؤز کا رہتا، پارٹی کا کورم نہیں رہتا۔

جناب اکبرالدین اویسی(Janab Akbaruddin Owaisi): ہاؤز کا ہی کورم بول رہا ہوں صاحب میں ۔

جناب کڈیم سری ہری(Janab Kadiyam Srihari): آپ پوری گنتی کرلو۔ ہاؤز کا کورم برابر ہے ۔

SRI AKBARUDDIN OWAISI:- Kadiyam Srihari Saab, you are a very senior Member in this House and the mike was not given to me. Madam, I wanted to know what is the actual quorum maintained in the House? Madam, Srihari Saab has taken my name and therefore, you have to give the mike. What is the actual quorum maintained in the House?

MADAM DEPUTY SPEAKER:- I think it is 10%.

SRI AKBARUDDIN OWAISI:- Okay, is it maintained in the House? Just now, I have counted and only 31 Members are present in the House. I am saying that the quorum should be maintained in the House, Then only it shows the seriousness of the issues. Kadiyam Srihari Saab, I think, today you are so aggressive.

**శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఎస్‌పిఎస్‌సి, వివిధ శాఖల ద్వారా ఎన్ని నియామకాలు జరిపిందనే విషయమై పూర్తి లిస్ట్ ఉన్నది. ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్పష్టతతో ముందుకు పోతోంది.

ఎ.పి.పి.ఎస్.సి. ఏర్పడిన 58 సంవత్సరాల్లో పని చేసిన 17 మంది ఛైర్మన్లల్లో పేర్వారం రాములు, ఎన్‌సిఎన్ రెడ్డి, రామ కృష్ణయ్య గార్లు మాత్రమే తెలంగాణకు సంబంధించినవారు. మిగతా పిరియడ్ మొత్తం వారే ఉండి ఇచ్చిన ఉద్యోగాలను కూడా గమనించాల్సిన అవసరం ఉన్నది. పేర్వారం రాములు గారు ఛైర్మెన్‌గా పని చేసిన కాలంలో ఒక్క నియామకం కూడా జరగలేదు. ఆ విధంగా చేసిన ప్రభుత్వాలకు నిరుద్యోగులపై గల కన్సర్న్ ఏమనేది కనబడుతోంది. పూర్తి టర్మ్‌లో ఒక్క ఉద్యోగాన్ని కూడా నింపని గత పరిస్థితులను మనం అర్థం చేసుకోవచ్చు. గతంలో "పైరవీలు, పైసలు కొట్టు, ఉద్యోగం పట్టు" అని వార్తా పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఏ మొహమాటం లేకుండా, మంత్రులు కొలువులు పంచుకోండి, బంధువులకు ఛైర్మన్ పదవులు ఇవ్వండి, ప్రక్కవాళ్లకు లోపల లోపల మాట్లాడుకొని ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం జరిగింది. ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన 73 నోటిఫికేషన్స్‌లలో కొన్ని సాంకేతిక, న్యాయపరమైన చిక్కుల

వల్ల ఆగాయే కానీ పాలకమండలిపై ఎటువంటి చిన్న ఆరోపణ కూడా రాకుండా టిఎస్‌పిఎస్‌సి ముందుకు సాగుతున్న తరుణంలో, గతంలో ఉద్యోగ నియామకాలెలా జరిగాయి, ప్రస్తుతం ఏ విధంగా జరుగుతున్నాయనే విషయాన్ని సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

2004-14వ సంవత్సరం వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పూర్తి కాలంలో 2004-05వ సంవత్సరంలో 1,675 ఉద్యోగాలు, 2005-06 సంవత్సరంలో 536 ఉద్యోగాలు, 2006-07 సంవత్సరంలో 876 ఉద్యోగాలు, 2007-08 సంవత్సరంలో 2,840 ఉద్యోగాలు, 2008-09 సంవత్సరంలో 1,759 ఉద్యోగాలు, ఈ విధంగా 5 సంవత్సరాల కాలంలో 7,688 పోస్టులను ఏ.పి.పి.ఎస్.సి. ద్వారా రిక్రూట్ చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వచ్చిన తరువాత, కొట్లాట గట్టిగా అయిన తరువాత, ఉద్యమం బాగా ముందుకు సాగుతున్న సందర్భంలో, భయాందోళనలకు గురైన సమైక్యాంధ్ర పాలకులు కొద్దిగా ఉద్యోగ నియామకాల శాతాన్ని పెంచుతూ, 2010-11 సంవత్సరంలో 1,432, 2011-12 సంవత్సరంలో 2,436, 2012-13 సంవత్సరంలో 6,139, 2013-14 సంవత్సరంలో 5,598 పోస్టులు కలిపి మొత్తం 15,605 పోస్టులను, 23 జిల్లాలు గల ఆంధ్రప్రదేశ్‌లో వేయడం జరిగింది. చివరగా ఆ 5 సంవత్సరాల కాలంలో తెలంగాణకు 15వేల ఉద్యోగాలు మాత్రమే ఇవ్వడం జరిగింది. 2004వ సంవత్సరంలో ఎన్నికల ప్రచార సందర్భంలో రాజశేఖర్ రెడ్డి గారు 2 లక్షల 50వేల ఉద్యోగాలను ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పది సంవత్సరాల కాలంలో 2 లక్షల 50 వేల ఉద్యోగాల నుంచి కేవలం 15 వేల ఉద్యోగాలకు మాత్రమే పరిమితం అయ్యారు.

2 లక్షల 50 వేల ఉద్యోగాలిస్తామని ప్రకటించిన విషయం ఏమైందని మీడియా మిత్రులు ప్రశ్నిస్తే, ఆదర్శ రైతులు, అంగన్ వాడి, ఆశ కార్యకర్తల ఉద్యోగాలు ఇస్తున్నాము కదా వీటన్నింటిని కలుపుకుంటే అంతే అవుతుందని అవహేళనగా చెప్పడం జరిగింది. ఈ అంశం ద్వారా నిరుద్యోగులపై ఆ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ అర్థం అవుతోంది.

ఆ తరువాత వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డి గారు చాలా అద్భుతమైన రాజీవ్ యువ కిరణాలు– "అవధుల్లేని అవకాశాలు" అనే ట్యాగ్ లైన్‌తో పథకాన్ని ప్రవేశ పెట్టారు. ఆ రోజు రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి, బట్టల షాప్స్, హోటల్స్‌లో పని చేసే ఉద్యోగాలన్నింటిని కలుపుకొని ప్రైవేట్ రంగంలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నామని బయట చెబితే అక్కడ కూర్చున్న అధికారులందరూ విస్మయానికి గురయ్యారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకున్న వారిని ప్రైవేట్ రంగంలోని బట్టల షాపుల్లో, హోటల్స్‌లో దాదాపుగా 70 వేల మందిని నియమించడం జరిగింది. ఆ విషయాలను మనం గమనించి, అర్థం చేసుకుని నిరుద్యోగుల పట్ల కమిట్‌మెంట్‌తో ఏ ప్రభుత్వాలు పని చేస్తున్నాయి, ఏ ప్రభుత్వాలు నిరుద్యోగుల కోసం అవకాశాలను క్రియేట్ చేసి ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

ఏటా 1.9 శాతం ప్రభుత్వోద్యోగాలను తగ్గించుకుంటూ 2000వ సంవత్సరం మార్చి నాటికే 20 వేల ఉద్యోగాలను తగ్గిస్తామని అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకొని ఆ దిశగా ప్రయత్నం చేసిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉన్నటువంటి అవకాశాల గురించి మాట్లాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం నుంచి మేము గొప్పగా ప్రయత్నం చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని ఇంతకు ముందు బిజెపి సభ్యులు చెప్పారు.

ఏటా కోటి మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ప్రధాన మంత్రి మోదీ గారు ఎన్నికల ప్రచార సందర్భంలో భాగంగా మాట్లాడిన విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏటా కోటి మందికి ఉద్యోగాలు కల్పిస్తామని 4 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించిన విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

**2.20 మ.** ఎన్నికల సందర్భంగా మాట్లాడుతూ, 50 సంవత్సరాల వ్యక్తికి ఉద్యోగం ఇవ్వలేమేమో గాని, 20 సంవత్సరాల వ్యక్తికి మాత్రం ఉద్యోగం ఇస్తామని చాల గొప్పగా ప్రకటించారు. వాస్తవమే 20 సంవత్సరాల వ్యక్తికి ఉద్యోగం ఇవ్వాల్సిందే. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఇప్పటి వరకు 4 లక్షల ఉద్యోగాలను మాత్రమే కల్పించారు. 4 లక్షల ఉద్యోగాలు పోను మిగిలిన ఉద్యోగాలు ఎప్పుడు కల్పిస్తారు? ఇప్పటివరకు మీరు కల్పించిన 4 లక్షల ఉద్యోగాల నిష్పత్తి ప్రకారం చూస్తే, 20 సంవత్సరాల వ్యక్తికి ఉద్యోగం వచ్చే సరికి మరొక 50 సంవత్సరాలు పడుతుంది. అంటే ప్రస్తుతం 20 సంవత్సరాలు గల వ్యక్తికి 70 సంవత్సరాలు వస్తాయి. 70 సంవత్సరాల వ్యక్తికి మీరు ఉద్యోగం ఇవ్వలేరు. కానీ, మేము వృద్ధాప్య పింఛను ఇస్తాము. కాబట్టి, ఎదుటి వాని మీద మాట్లాడేటప్పుడు, మనం చేస్తున్నది ఏమిటి, చెప్తున్నది ఏమిటి, మనం ఎంత వరకు సహకరిస్తున్నామనే విషయాలను గమనంలోకి తీసుకుంటే బాగుంటుంది. 2017, మే, 27వ తేదీ నాడు దేశంలో ఉన్న నిరుద్యోగంపై కేంద్ర కార్మిక శాఖ ఒక నివేదిక ఇచ్చింది. తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తగ్గిందని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన లెక్కల్లో చాలా స్పష్టంగా ఆ నివేదిక తెలిపింది. ఆ విషయం మేము చెప్పింది కాదు. కేంద్ర కార్మిక శాఖ నుండి వచ్చిన నివేదిక.

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు సంబంధించి 2013-14 సంవత్సరంలో 3.1శాతం ఉంటే 2015-16 సంవత్సరం నాటికి 2.71 శాతం మాత్రమే ఉంది. అంటే నిరుద్యోగ సమస్య తగ్గిందని కేంద్ర ప్రభుత్వమే చెప్పింది. ఇదే సందర్భంలో జాతీయ సగటు కనుక చూస్తే, 3.7శాతం ఉన్నది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, 3.7 శాతం ఉన్నది, మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత 0.3శాతం పెరిగింది. కానీ, మేము చాలా గొప్పగా చేస్తున్నామని వారు చెప్తున్నారు. నిరుద్యోగుల శాతం తగ్గింది అంటే కేవలం ప్రభుత్వ శాఖల్లోనే కాకుండా ప్రైవేటు రంగంలో ఉన్న అన్ని రకాల కల్పనలో నిరుద్యోగుల అర్హత ప్రకారం ఏ రాష్ట్రంలో ఎంత ఉద్యోగ కల్పన జరుగుతున్నదో బేరీజు వేసుకుని ఇచ్చే ప్రణాళిక. దాని ప్రకారం కేంద్ర కార్మిక శాఖకు సంబంధించిన నివేదిక ఉంది. మొన్నటి వరకు కేంద్ర మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయ గారు మాజీ లాయరు. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని భావిస్తున్న మన లక్ష్మణ్ అన్న బండారు దత్తాత్రేయ గారికి మంత్రి పదవిని తీసేస్తే మాత్రం మాట్లాడలేకపోయాడు. అందుకు నేను విచారం వ్యక్తం చేస్తున్నాను.

(బి.జె.పి. సభ్యుల నుండి అంతరాయం.)

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఏకైక మంత్రి పదవి గురించి మనం మాట్లాడుకుంటే బాగుంటుందని మాట్లాడాను. అయినా అది మీ పార్టీ అంతర్గత విషయం కాబట్టి, పరిశీలనలోకి తీసుకుని తరువాత మాట్లాడుకోండి నాకేమీ అభ్యంతరం లేదు. కానీ, ఆ శాఖకు సంబంధించిన వారు ఇచ్చిన నివేదికను సభ ద్వారా ప్రజల దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, అవాస్తవాలను మాట్లాడి తెలంగాణ రాష్ట్రం ఏమీ చేయడం లేదని బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి, దానికి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం సభ్యులుగా మాకు కూడా ఉంది. కాబట్టి, మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను.

(బి.జె.పి. సభ్యుల నుండి అంతరాయం.)

ఉస్మానియా యూనివర్సిటీలో 2004 సంవత్సరం నుండి 2014 సంవత్సరం వరకు కొట్లాడి, కె.సి.ఆర్ గారు చేసిన ఉద్యమానికి బాసటగా నిలబడి, అడుగులో అడుగు వేసి కొట్లాడిన విద్యార్థి నాయకునిగా చెప్తున్నాను. ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చే ధైర్యం కూడా కిషనన్న, లక్ష్మణన్న చేయలేదు. నాకు అందరి సంగతీ తెలుసు. చరిత్ర అందరికీ తెలుసు కదా, ఎందుకున్నా ఆ విధంగా మాట్లాడడం. ఆరోజు మనం పారిపోయాము కదా. I perusing my Ph.D. in Arts College. నేను ఇంకా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినే. మీతో చెప్పించుకునే దయనీయమైన పరిస్థితిలో నేను లేను. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ శాతం తగ్గిందని, కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఇచ్చిన నివేదికను నేను చెప్తున్నాను. దానికి సంబంధించి మీ దగ్గర సమాధానం ఉంటే చెప్పండి. కేంద్రంలో, సెంట్రల్ లేబర్ లెక్కల ప్రకారం 2015 సంవత్సరానికి 1.55 లక్షల ఉద్యోగాలు ఉన్నాయి. నోట్ల రద్దు తరువాత లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని మాట్లాడారు. కావాలంటే రికార్డు ఉంది. వాస్తవమా కాదా అనేది తీసి చూసుకోండి. ఆ విషయం వదిలిపెట్టి, ఇదంతా మాట్లాడుతున్నారు. కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా గారు నోట్ల రద్దు తరువాత ఉద్యోగావకాశాలు తగ్గాయని మాట్లాడారా లేదా? ఉద్యోగావకాశాలను తగ్గించి ఈరోజు మొసలి కన్నీరు కారుస్తూ, నిరుద్యోగుల పట్ల మాకే ప్రేమ ఉందనే ఈ పనికి రాని మాటలు మాట్లాడుతున్నారు. నిరుద్యోగులు మీరు మాట్లాడింది, మేము మాట్లాడింది చూస్తున్నారు, రేపు వాళ్లే నిర్ణయం తీసుకుంటారు. రాజకీయంగా మాట్లాడుతూ లేని దానిలో వేలు పెట్టే ప్రయత్నం చేస్తే, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోడానికి ముందుకు వస్తున్న వారందరూ చదువుకునే వారు, ఎవరు దేని కోసం ప్రయత్నం చేస్తున్నారనే స్పష్టత వాళ్లకు ఉంది. 2014 సంవత్సరంలో మోదీ గారు అధికారం చేపట్టిన తరువాత వస్త్ర పరిశ్రమ, లోహాల పరిశ్రమ, తోళ్ల పరిశ్రమ, ఆటోమొబైల్ ఇంకా అన్ని రకాల పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు తగ్గిపోయాయని వాళ్లే చెప్తున్నారు. మేము చెప్పడం లేదు. కాబట్టి, ఈ విషయాలన్నింటినీ గమనంలోకి తీసుకుని మాట్లాడితే బాగుంటుంది. సెంటినరీ సెలబ్రేషన్లు ఉస్మానియా యూనివర్సిటీలో తగ్గిపోయాయని, యూనివర్సిటీ ఇమేజ్ తగ్గిపోయిందని మాట్లాడారు. ఇమేజ్ ఏమీ తగ్గిపోలేదు. "నాక్" కమిటీ వచ్చిన తరువాత గతంలో వచ్చిన అక్రిడేషన్ స్థాయి పెరిగింది. అక్రిడేషన్ స్థాయి పెరిగిందంటే ఉద్యోగావకాశాలు తగ్గాయనే కొత్త నిర్వచనం ఇవ్వాలేమో, మరి నాకు తెలియదు. ఈ మూడు సంవత్సరాల కాలంలో మనం చేసిన అక్రిడేషన్ స్థాయి పెరిగింది. అలహాబాదు యూనివర్సిటీ 100 సంవత్సరాల వేడుకలు జరుపుకుంటే, 200 కోట్ల రూపాయలు మంజూరు చేసి శతాబ్ది ఉత్సవాలు బాగా చేసుకోండని వారికి చెప్తారు. మరి ఉస్మానియా యూనివర్సిటీకి ఎందుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వరు. కాబట్టి, ఇటువంటి విషయాలన్నీ గమనంలోకి తీసుకోవాలని చెప్తున్నాను. ఏదో ఒకపుల్ల పెట్టాలనే ప్రయత్నిస్తే ఎలా? ఇప్పుడు ఇస్తున్న నోటిఫికేషన్లకు సంబంధించి ఏ విధంగా చేసుకుంటే బాగుంటుంది, యువతను ముందుకు తీసుకెళ్లడానికి ఎటువంటి స్కీములను ప్రవేశపెడదాము అని ఆలోచించాలి. నిరుద్యోగులకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే రావు. కనుక ప్రైవేటు ఉద్యోగాల పట్ల కూడా మనం అవగాహన పెంచుకోవాలి. వాటి గురించి సీనియర్ సభ్యులు సలహాలు, సూచనలు ఇస్తారని అనుకుని కొత్త శాసన సభ్యుడినిగా, విద్యార్థి నాయకునిగా నేను కూడా చాలా ఆశగా ఎదురు చూశాను. ఏదో ఒకటి చేసి రాజకీయ లబ్ధి పొందుదామనే ఆలోచనతో

మాట్లాడుతున్నారు తప్పితే ప్రజలకు సంబంధించిన ప్రస్ఫుటమైన సూచనలు చేసే అంశం కనిపించడం లేదు. బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలల గురించి పట్టించుకోవడం లేదు, విద్యా వ్యవస్థ అదే విధంగా ఉందని మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. మోడల్ స్కూల్ అనేది సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున 25 శాతం డబ్బులు పెట్టుకుంటే, కేంద్ర ప్రభుత్వం తరఫున 75 శాతం డబ్బులు పెట్టుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. బి.జె.పి. ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు ప్రభుత్వాలు సగం సగం పెట్టుకుందామంటే సరే అంది రాష్ట్ర ప్రభుత్వం. రాను రాను తరువాత సంవత్సరం నుండి చేతులు ఎత్తేసి మోడల్ స్కూల్స్ మీరు పెట్టుకుంటే పెట్టుకొండి లేకపోతే లేదని చేతులు ఎత్తేశారు. ఈ విధంగా చేసిన వాళ్ల విద్యా వ్యవస్థ మీద నమ్మకం ఉందని, విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామని చెప్తున్నారు.

(బి.జె.పి. సభ్యుల నుండి అంతరాయం)

అక్కడి నుండి మీరు ఎంత కామెంట్ చేస్తే అంత అప్రదిష్టపాలు అవుతారు, నా వద్ద అంత సబ్జెక్టు ఉంది. నన్ను కెలకకుండా ఉంటేనే మీకు మంచిది. మోడల్ స్కూళ్లకు సంబంధించిన ఉద్యోగస్తులను కేంద్ర ప్రభుత్వ పరిధిలో గాని, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో గాని పెట్టకుండా గాల్లోకి వదిలేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారి సమస్యలను గుర్తించి వాళ్ల యొక్క సర్వీసు రూల్స్‌ను ఏర్పాటు చేసుకుని, వాళ్ల జీతాలను పెంచి ఎంత భారమైనప్పటికీ మరల మోడల్ స్కూళ్లను ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నాము. ఈ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంటును అర్థం చేసుకోకుండా అభాండం వేసే విధంగా మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు కూడా చూస్తున్నారనే విషయాన్ని గమనించుకోవాలి.

2.30 ము. 506 గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశాము. పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరువాత విద్యార్థినులు చదువు మానేస్తున్నారని 30 కళాశాలలు పూర్తిగా మహిళలకే కేటాయించడం జరిగింది. ఒకేసారి అన్నింటిని ప్రారంభించినందున బిల్డింగ్స్ సమస్య వచ్చింది. కావున, మంజూరు చేసుకొని కొత్త భవనాలు నిర్మించాలని అనుకున్నారు. రాష్ట్రం మొత్తం మనదే అని భావించి నియోజకవర్గాలన్నింటికి గురుకులాలను శాంక్షన్ చేయడం జరిగింది.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్నారు కదా, అది ఏమైందని మాట్లాడారు. వీటికి ఆద్యులెవరు, వీటిని పెంచి పోషించిందెవరు, ఇంతకు ముందు మాట్లాడిన సభ్యుడికి ఒక ఇనిస్టిట్యూషన్ కూడా ఉంది, వారి సంస్థలో అవసరం ఉన్నంత మందిని పెట్టుకున్నారా, ఎక్కువ మందిని పెట్టుకున్నారా? రేషనలైజేషన్ పేరుతో బడులు తీసేశారని మాట్లాడుతున్నారు. మొదటగా 24 వేలని, తరువాత 12 వేలని, ఇప్పుడు 8 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. ఉన్నటువంటి అవకాశాలను, ప్రమోషన్స్ కోసం కొన్ని ఖాళీలను విడిచిపెట్టి, మిగిలిన ఖాళీలకు 31 జిల్లాల ప్రకారం నోటిఫికేషన్ పిలుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి గారు మొన్న స్పష్టంగా చెప్పారు. స్థానికతకు సంబంధించిన విషయంలో కోర్టుకు వెళ్లి నోటిఫికేషన్‌ని అడ్డుకోబోగా, 31 జిల్లాల ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వొచ్చని కోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వం ఇంత సానుకూలంగా పనిచేస్తుంటే, దీనిని రాజకీయంగా వాడుకోవచ్చని, ప్రభుత్వం దొరికిపోతుందని, లఘుచర్చలో బాగా మాట్లాడుకోవచ్చని, లేనిపోని నాలుగైదు అబద్ధాలు రాసుకొని వచ్చి సభను పక్కదోవ పట్టించడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

ఆర్.టి.సి నష్టాల పాలౌతుంది, ఆర్.టి.సి ఫండ్స్‌ని తరలిస్తున్నారని ఇంతకు ముందు సభ్యులు మాట్లాడ్డం జరిగింది. ఆర్.టి.సి. నష్టాల పాలు కాకుండా, గతంలో ఆర్.టి.సి. కి వచ్చిన లాభాలను, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వచ్చిన లాభాలను బేరీజు వేసుకోవాలని, ఆ లెక్కలను తెప్పించుకుని చూసుకోవాలని కోరుతున్నాను. ఆయా పట్టణాల్లోని ఆర్.టి.సి. కి వచ్చిన నష్టాలను ఆయా కార్పొరేషన్సే భరిస్తున్న విధంగా మన దగ్గర ఆ ప్రయత్నం ఎందుకు చేయకూడదని, మంచి ప్రయత్నం చేసి జిహెచ్ఎంసి బడ్జెట్ నుంచి ఆర్టీసికి రూ.200 కోట్లు ఇప్పించడం జరిగింది. 60 నుంచి 70 సంవత్సరాలు పాలించినప్పటికీ ఈ ఆలోచన వారికి రాలేదు. ఈ విధంగా నష్టాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేస్తుంటే కావాలని సభను పక్కదోవ పట్టించాలని చూస్తున్నారు.

సెర్ప్ ఉద్యోగస్తుల గురించి మీరు మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు. సెర్ప్ కేంద్రానికి సంబంధించిన పథకం. ఆ పథకం కొనసాగినంత కాలం అందులో ఉన్న ఉద్యోగస్తులు పని చేస్తారు. ఆ పథకాన్ని 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకుందామని, 55 సంవత్సరాల వరకు కొనసాగిద్దామన్నారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తామని స్పష్టంగా మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. సెర్ప్ ఉద్యోగులు పూర్తి ప్రభుత్వ సంస్థగా కాకుండా కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద వారు పని చేస్తున్నారు. వారికి సహాయం చేయాల్సిందే. వారికి సహాయం చేయడం న్యాయమే. సమాన పనికి సమాన వేతనం ఇస్తూ ఆ రకంగా అయినా వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సెర్ప్‌లోని నాలుగు వేల మంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వేగ్గా మనపై పడేస్తే ఎలా? వారిని పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. కేంద్ర ప్రభుత్వ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వంపై పడేసి వేగ్గా మమ్మల్ని బద్నాం చేసే ప్రయత్నం సరికాదని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఉపాధ్యాయలకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము గురించి మాట్లాడుతున్నారు. వాజ్‌పేయి గారి ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే సమయంలో ఈ చట్టాన్ని తయారు చేశారు. ఆ తరువాత వచ్చిన యూపిఏ-1 ప్రభుత్వం దానిని ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇష్టం ఉన్నట్లైతే దీనిని అడాప్ట్ చేసుకోవాలనీ, లేనట్లైతే పరిశీలించి పాత విధానాన్నే కొనసాగించాలని ఆనాడు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ రోజు కేంద్రంలో మరియు రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నందున తీసుకోకపోతే బాగుండదనేమో కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని తీసుకుంది. ఇప్పుడు దాన్ని ఎందుకు మీరు కొనసాగిస్తున్నారని, దీన్ని మార్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటే మనం మార్చుకోవాలి కానీ, మనకు మనమే బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. ఇవన్నీ తెలిసినా, వారికి సంబంధించిన ఉపాధ్యాయ సంఘం బయట మీటింగ్‌లు పెట్టి ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినదని, ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్న విషయాన్ని ఉపాధ్యాయులందరూ గుర్తించాలి. మేము ఈ పథకం నుంచి బయటకు వస్తున్నామని, మాకు అవకాశం కల్పించాలని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి రెండు సంవత్సరాలైనప్పటికీ నేటికి కేంద్రం నుంచి రిప్లై రాలేదు.

విద్యా వ్యవస్థలో పొరబాట్లు ఎక్కడ జరుగుతున్నాయి, పరిష్కరించాల్సిన ప్రభుత్వాలేవి, దాని కోసం మనం ఎలాంటి ప్రయత్నం చేయాలి, వీటన్నింటిని పట్టించుకోకుండా, సిపిఎస్‌ను రద్దు చేయాలని అసెంబ్లీలో మాట్లాడండి అనగానే దాని గురించి మనపై ప్రెజర్ పెట్టే ప్రయత్నం చేయడం న్యాయమైనది కాదని మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు తమ నియోజకవర్గంలోని వెటర్నరి ఆసుపత్రిలో ఉద్యోగులు లేరని చెప్పారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత 250 వెటర్నరి అసిస్టెంట్‌లను నిర్ణయించాం. మరో 489 వెటర్నరి అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాము. సీనియర్ సభ్యులైన కడియం శ్రీహరి గారు గతంలో విద్యా శాఖ మంత్రి గా పని చేసి మళ్లీ విద్యా శాఖ మంత్రిగా గొప్పగా ముందుకు పోతున్నారు. నిరుద్యోగులను తికమక పెట్టే పరిస్థితి మీరు చేస్తున్నారు.

నిరుద్యోగుల ప్రతినిధిగా నేను ఇక్కడికి వచ్చాను. కాబట్టి మా నిరుద్యోగులకు అన్ని అంశాలపై స్పష్టత ఇస్తూ ప్రభుత్వం ఏవిధంగా ముందుకు సాగుతుందనే విషయాలను సభ ముందుకు తీసుకువచ్చాను. టిఎస్‌పిఎస్‌సి ద్వారా వచ్చిన నోటిఫికేషన్ల విషయమై కోర్టు కేసుల్లో ఎవరెవరు భాగస్వాములయ్యారనే విషయం మనందరికి తెలుసు. నాతోబాటుగా సహచర ఉద్యమకారులుగా ఉన్నటు వంటి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కోర్టుల్లో కేసులు వేసి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో వారి పేరుతో సహా సభలో చెప్పారు. నోటిఫికేషన్స్‌ని అడ్డుకోకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చి అభివృద్ధి చెందాలనే కమిట్‌మెంట్ మీకు ఉంటే వాటిని అడ్డుకోవద్దని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

కొలువుల కొట్లాట పేరుతో నిరుద్యోగులకు కొలువులు కావాలని రకరకాల సంఘాల పేర్లతో ఉద్యమాలు చేస్తున్నారు. కొట్లాడే వారికి రాజకీయంగా కొలువు కావాలో, విద్యార్థులకు కొలువులు కావాలనే స్పష్టత లేదు. గతంలో జరిగిందేమి, ప్రస్తుతం ఏమి జరుగుతోంది, దాని వెనకాల ఉండి ఎవరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు, తెలంగాణ ఉద్యమ క్రమంలో చావులకు కారణం అయిన వాళ్లే, వెనక నిలబడి ఈ విధంగా మాట్లాడ్డం చాలా దయనీయం. ప్రస్తుతం భర్తీ చేయాల్సిన ఉద్యోగాలని, వచ్చే సంవత్సరం పదవీ విరమణ వల్ల ఖాళీ అయ్యే ఉద్యోగాలను ముందే పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ముందుకు పోయే విషయాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగితే బాగుంటుందని మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్., కడియం శ్రీహరి గార్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు సాగుతున్న విషయాన్ని మీ ద్వారా సభ ముందుకు తీసుకువస్తున్నాను. ధన్యవాదములు.

2.40 మ. SRI AKBARUDDIN OWAISI:- Madam, at the outset, I may recall that this issue of filling up of vacancies of Government posts in Telangana State has been figuring in almost every Session of the Legislative Assembly and Council. We have debated on this under short discussion and calling attention not once but twice and thrice also. We had discussion on the same subject during question hour also. This is a crucial issue as it is concerned with thousands and lakhs of youth and it is the responsibility of the Government to ensure jobs to all eligible youth in the Government as well as in Private sectors, so that at least one member of every family is gainfully employed.

The Hon'ble Chief Minister has stated in the august House on 24th of November, 2014 that there were 11,68,235 unemployed youth in the State, if I may be wrong it is subject to correction, that the number has reached approximately to 14 lakhs. When we talk about this subject, we also have to remember and not forget that these youth are also responsible for the creation of the Telangana State. Some youth have also

sacrificed their lives for the Statehood of Telangana. The youth have also taken active participation for the Telangana State. These youth had built up hopes and dreams that once the Telangana State comes into existence their aspirations, hopes and dreams would come to a reality. This is very important subject and being a friend of Telangana Government, I would like to come on record and say that please do not feel bad or think wrong about me. On this one subject you are at back and you need to focus on this because this is very important subject. Let it be the State Government or the Government of India. The Government of India had also promised of creating one crore jobs in the Country, but they have also failed. I request the State Government to kindly take initiative and see that the dreams and aspirations of the youth of Telangana are not shattered. At the same time, I would also come on record and say that

تلنگانہ کی عوام کے توقعات بہت زیادہ ہو گئے ہیں ۔

Their expectations are very high. I would like to say that in my entire career I have never seen so much of expectations from any Government as to what has been seen or expected out of the creation of the State of Telangana. This is where the Government need to think that when there is so much of expectation and hope because everybody thought that if Telangana State comes they will get jobs. They thought if Telangana State forms their lives would change and their expectations are very high. We have to meet those expectations.

Madam, I would like to say that the TRS manifesto in 2014 General Elections had promised to fill up all the vacancies in Government. After the undivided State of Andhra Pradesh was bifurcated and Telangana State was formed on 2nd June 2014, the process of division of employees of united Andhra Pradesh between the State of Telangana and the residuary A.P. took lot of time. The State Advisory Committee under the Chairmanship of Sri K. Kamalnathan took up the process of pending final allocation. The Government of India allotted 5,23,675 posts and ordered 4,14,931 employees to serve in Telangana. As a part of this process totally one lakh seven thousand seven hundred and seventy four (1,07,744) vacancies were identified in Telangana State.

Madam Deputy Speaker, I may point out that the cadre strength in the erstwhile united Andhra Pradesh including the then Telangana region was fixed in the year 1971. There was no revision of cadre strength subsequently and fresh recruitment was banned for many years and non-filling of vacancies was imposed by successive Governments under the Telugu Desam Party and Congress Party. My Party has been demanding every time whenever this subject comes under short discussion or question hour that we need to have a fresh cadre strength. We cannot work on the 1971 cadre strength. I hope that the Government would make a note of this subject which has been repeatedly raised. I have been demanding that a new cadre strength needs to be created.

At the same time, the most important thing which needs to be brought to the notice of the aspirants is that seeking or running for a Government job is not easy and at the same time the moment they get the job, I would like to come on record and say that may people might feel bad, not everybody, but there are also many Government officials, who after getting the Government job, do not take their work as serious as they ought to take. They should also be made accountable. At the same time, with regard to filling up of vacancies the vacancies in the Quasi Government organizations, 91 Companies and Corporations included in the 9th Schedule of A,P. Reorganization Act have to be taken into account. The Advisory Committee under the Chairmanship of Sheela Bhede had taken up the allocation of employees between the two successive States. Answering a question in the State Assembly in November 2015, the Hon'ble Finance Minister, Sri Etala Rajender Sahib had given the department wise details of sanctioned posts, filled up posts and vacant posts in 33 Government departments in the State. In September 2014, the Government had issued orders according permission to some departments making temporary appointment or ad-hoc appointment of the local, district, zonal or multi-zonal cadre posts which fall entirely

under the State of Telangana which and do not come under the purview of process of allocation of employees between the Successive States.

However, when this issue figured in the Assembly the Hon'ble Chief Minister Sahib had assured that over one lakh vacancies in the Government departments and organizations would be filled up. The Governor in his address to the Legislature in March this year, had stated that the Government was committed to fill up one lakh vacancies, in the Government sector, over a period of five years after State formation. The Government had proposed to regularize the services of 27,826 contract employees in various departments and organizations and over 24,000 outsourcing employees in the Power Sector. Moreover, 24,000 posts have been sanctioned for the newly established Residential Schools for Minorities and Backward Classes out of which 8,000 posts are to be filled up this year and the remaining16,000 posts in the next two years. I may recall that the Telangana Government had constituted a separate Public Service Commission for the State in August 2014 and appointed Chairman and Members that year according to the Statement given by the Hon'ble Finance Minister in the short discussion today.

2.50 మ. The Government has created 37,981 new posts in Government Departments and 34,633 new posts in various Organizations under Government and both of which come to a total of 72,614 posts since formation of Telangana State till date.

We are told that the detailed cadre strength and vacancy position in all Government Departments are obtained and compiled. At the same time, I would like to point out that I have all the details right from the Notification issued by the Government. Many legal issues come up and the appointments are challenged in the Court and the Court gives Stay. When the Hon'ble Minister is going to give a reply, I request him to give the details of all the posts which were notified and the process for which started and the Orders of Stay which were issued by the Court. Because, it is necessary that the people of the State need to know what is happening, who is going to the Court and who is stopping this Recruitment. Let whatever number it is. My Friends would critise and say that it is a very small number. Whether it is a very small number or big number, the people need to know as to how many such appointments have been stopped.

The total sanctioned strength in all Departments is stated to be 4,41,995 against which 3,33,863 employees are working and 1,08,132 vacancies are available in all the Departments. Further, as per the details furnished regarding Direct Recruitment, the vacancies permitted to be filled up by the Government and Organizations and Corporations and Autonomous Institutions, Universities etc., as are 63,153 and out of which selection process for 27,875 employees has been completed. If I am wrong, I may be corrected. The Government Departments completed selections of 18,874 employees out of 45,539 vacancies notified. Similarly, Corporations and other Government Organizations completed selections of 9,000 employees out of 20,614 vacancies notified.

Further, details have been given about Direct Recruitment through Telangana State Public Service Commission, Selection Committees in the Telangana State and Police Recruitment Board. The Hon'ble Minister for Finance assured that the remaining vacancies would be filled in due course in a phased manner as Recruitment is a continuous process. According to my information, 93,739 vacancies have been identified by the Government so far. The Government permitted the concerned Departments and Recruiting Agencies to fill up 63,025 vacancies and Notification has been issued to fill up 48,025 vacancies and the Selection Process has been completed for 24,374 posts.

Department-wise information reveals that out of 27 Departments, the Government has permitted filling up of 54,662 vacancies in 23 Departments. Out of this, 39,672 vacancies have been notified, but the Selection Process has been completed only for 16,011 posts. This is my point. I think, the Hon'ble Minister would make a note and give reply to this also. In 14 Departments, Madam Deputy Speaker, no posts have been filled up so far, as Selection is yet to commence in 15 days. Am I right or wrong?

In addition, 4500 posts were filled up in Singareni Collieries, 3915 in TSRTC, and 2681 in Power Utilities viz., Transco, Genco and Discoms. The Latest Data suggests that 1079 appointments have been made through regularization in terms of G.O.Ms.No.212, G.O.Ms.No.112 and G.O.Ms.No.16. The number of posts filled up in Singareni Collieries is put at 7,266 and out of which, 874 posts were filled up so far. So also, 12152 posts in Police Department and 9,000 in Government Undertakings and Institutions such as RTC, Singareni Collieries, Power Utilities have been filled up. Thus, in the last 3½ of years, 27,874 posts have been filled up and as many as 80,258 posts are to be filled up in the next 1½ years. This is the question. 80,258 posts are to be filled up in the next 1½ years. The question that arises is that when in 3½ of years, only 27,874 posts have been filled up, in the remaining 1½ years, 80,258 posts how will they fill? Can they fill these? Will they fill these? This is the question to be answered.

For a long time the Contract and Outsourcing Employees have been demanding for regularization. The TRS made a Poll Promise. The Hon'ble Chief Minister has assured on the Floor of the House also on several occasions that the Government has taken a policy decision to regularize the services of all personnel working on contract and outsourcing basis in various Government Departments and other Undertakings in the State. I may recall that a Committee headed by the Chief Secretary was constituted for evolving a scheme for regularization of contract personnel in August, 2014. It was also assured that certain vacancies allocated to Telangana as per the Andhra Pradesh Reorganization Act would be filled up by regularizing the services of Contract Personnel. After the Officials' Committee submitted its Report in the State Cabinet on 2nd of January, 2016 regarding the regularization of the services of Contract and Outsourcing employees, the Government enhanced their salary. Government issued G.O.Ms.No.16 in February, 2016, inter alia, providing regularization of services of personnel appointed on contract basis and if the candidates fulfilled certain conditions prescribed, regularization would be considered only in respect of those who have been appointed on full time contract basis on monthly remuneration and who have fulfilled the eligibility criteria as on 2nd June, 2014 immediately before formation of Telangana State.

In February, 2016, Deputy Speaker Madam, Government has issued orders enhancing remuneration of contract and outsourcing employees, as already mentioned by me. They were made into three categories and remuneration was enhanced to Rs.12,000, Rs.15,000 and Rs.17,500 per month for these categories from 1st January, 2016. This has placed an additional burden of Rs.310.00 crore annually on the State Exchequer.

I would like to point out that the Government pooled up vacancies in various Departments to regularize the services of Contract Employees. The appointments in Singareni Collieries are facing legal hurdles. In March this year, the High Court has struck down the Order issued by the Singareni Collieries providing jobs to the children of dependents who opted for voluntary retirement. About 5,000 employees have applied for VRS and that their children have been appointed in April, 2017 in Singareni Collieries. The Supreme Court upheld the Judgment of the High Court which rejected hereditary job scheme of Singareni Collieries' Employees. The question that arises is how are they going to fulfill the promise made to these employee Because they have given a word? They have made a promise to them. The Courts have struck down their promise, but they have to fulfill this. Politically they have to see how they are going to do that. If they don't do that, it would be a very big disappointment for the people and the employees opting for this voluntary retirement. I may recall that in April, 2017 the High Court directed Telangana Government not to go for regularization of contract employees. If I am wrong, I may be corrected. The Division Bench headed by Acting Chief Justice directed that only those employees who have been appointed on or before 1996 and who have completed 10 years of service alone are eligible to be regularized as per the Supreme Court Order in the case of State of Karnataka vs. Uma Devi.

3.00 మ. Madam, am I right or wrong? I need a clarification from the Hon'ble Finance Minister when he rises to give his reply. Again, Madam Deputy Speaker, in August, 2017 the High Court suspended the order issued by the Power Utilities like the Telangana Transco and Discoms for absorbing 20,903 out-sourcing employees in Discoms in regular posts. The Division Bench headed by the Acting Chief Justice also stayed all the process with regard to absorption of outsourcing employees till further orders. Our MIM Party has been demanding that in the matter of regularization of contract and outsourcing employees by the Government the rule of reservation shall be followed in respect of SCs/STs/BCs including the backward group of Muslims in B.C. category whenever the process of regularization of contract and out-sourcing employees is taken up in various Departments and Undertakings. For this demand the Hon'ble Leader of the House and Chief Minister, KCR Saab rose and said that yes, the Government would take all measures to see that the rule of reservation is followed and see that not a single SC or ST or BC or Minority loses the opportunity. When they are regularized they get their due share in this. We would like to point out that while taking up the recruitment the issue of zonalization has to be sorted out. The 10 districts have been re-organized into 31 districts and the number of revenue mandals have been increased requiring additional strength. In view of these changes new cadre strength for all departments has to be fixed for the State and its subordinate services keeping in view the future requirements. Already, the State is spending a big chunk of the State Exchequer on salaries and wages. In the current financial year of 2017-18 the estimated expenditure in the State Budget on salaries and wages is Rs. 23,887 crores. The actual expenditure in six months from April to September, 2017 has been worked out to Rs. 13,471 crores. The financial year closes with an expenditure of Rs. 27,000 crores. Again, this is subject to correction. The Hon'ble Finance Minister Saab knows the exact figures. Lastly, I would like to know from the Hon'ble Finance Minister what is the additional expenditure on salaries. I would like to know from the Hon'ble Finance Minister about the likely additional expenditure on salaries and wages of Government employees if all one lakh vacancies are filled up. This is very important thing, Madam.

اور آخر میں محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں آپ کے ذریعہ حکومت سے پھر یہی کہنا چاہتا ہوں کہ یہ مسئلہ بہت سنگین ہے اور بہت اہم ہے۔ نوجوانوں کو روزگار دینا حکومت کی ذمہ داری ہے۔ بہت سے توقعات کو وابستہ کرکے، جوڑ کر ہر نوجوان نے یہ سمجھا کہ تلنگانہ آئے گا تو ہم کو روزی ملے گی، روٹی ملے گی، خوشحالی آئے گی اور نوکری ملے گی، اور آج نوجوان بے چین ہے۔ حکومت کو چاہئے کہ ان بے چین نوجوانوں کی بے چینی کو دور کرتے ہوئے ان کے خوابوں کو حقیقت میں تبدیل کرے اور ان کو روزی روٹی مہیا کرے۔ مجھے امید ہے کہ حکومت اس مسئلہ کی اہمیت کو محسوس کرے گی، اور محسوس کرتے ہوئے جلد از جلد ایسے اقدامات کرے گی جن کے ذریعہ ہم زیادہ سے زیادہ نوجوانوں کو روزی دلا سکتے ہیں۔ میں آخر میں یہ بھی ضرور کہوں گا کہ Ease of doing business میں ریاست تلنگانہ کو No.1 State کا درجہ ملا ہے۔ میں اس کے لئے ریاست تلنگانہ کو مبارکباد دیتا ہوں، لیکن اس کے ساتھ ہی ساتھ یہ بھی کہوں گا کہ creation of jobs کا مطلب یہ نہیں ہے کہ صرف سرکاری ملازمتوں کا انتظام کرنا، بلکہ حکومت کی ذمہ داری ہے کہ وہ private sector میں بھی روزگار کے نئے مواقع فراہم کرنے کی کوششیں کرے، چاہے وہ I.T.sector ہو، چاہے وہ industrial sector ہو، small scale industries ہوں یا large scale industries ہوں، جتنا زیادہ investment آئے گا، industries آئیں گے، اتنی ہی روزی ہمارے نوجوانوں کو ملے گی۔ تو میں آخر میں پھر سے آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے اس important subject پر بات کرنے کا مجھے موقع دیا۔ شکریہ ڈپٹی اسپیکر میڈم۔

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, ఈరోజు చాలా ముఖ్యమైన అంశం మీద మనం మాట్లాడుతున్నాము. దీనిమీద రాజకీయాలకు అతీతంగా నిర్మాణాత్మకమైన సూచనలు చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే ఉద్యోగాల భర్తీ అనేది కేవలం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నామనే కోణంలో చూడవలసిన అంశం కాదు. పటిష్టమైన, సమర్థవంతమైన యంత్రాంగముంటే ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా, నిజాయితీగా, అంకిత భావంతో చేసే అవకాశం కలుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని శాఖలలో రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది, నేను కాదనడం లేదు. కానీ చాలా శాఖలలో ఉన్న ఖాళీలను ఇప్పటివరకు భర్తీ చేసే ప్రయత్నం చేయలేదు. సచివాలయంలో ఏ సెక్షన్‌కి వెళ్లినా, ఏ డైరెక్టరేట్‌కు వెళ్లినా సగంకంటే ఎక్కువ వేకెన్సీలున్నాయి. పది జిల్లాలను 31 జిల్లాలుగా చేశారు. ఏ ఒక్క జిల్లాకు వెళ్లి చూసినా అక్కడి ప్రభుత్వ శాఖలలో ఖాళీ కుర్చీలు కనబడుతున్నాయి. ఇది ఎమ్మెల్యేలందరికీ సంబంధించిన అంశం. ఎందుకంటే పటిష్టమైన, సమర్థవంతమైన యంత్రాంగం లేకపోతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సరిగా అమలు చేయలేము. ముఖ్యమంత్రిగారు అనేక విషయాల మీద సమీక్షచేస్తున్నారు. కాబట్టి ఈ ఉద్యోగాల భర్తీ గురించి కూడా ఒకసారి సమగ్రమైన సమీక్ష చేపట్టాలి. ఏ శాఖలో ఎంతమంది ఉద్యోగులు ఉండాలి, ఏయే కేటగిరీకి చెందిన వారిని ఎంతమందిని భర్తీ చేయాలి అనే కోణంలో చూడాలి. ఎందుకంటే మూడున్నర సంవత్సరాల నుంచి గ్రూప్-I నోటిఫికేషన్ వేయలేదు. గ్రూప్-II నోటిఫికేషన్ వచ్చినా అది పెండింగులో ఉన్నది. గ్రూప్-IIIలో చాలా వేకెన్సీలున్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదు. గ్రూప్-IV క్లరికల్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు సుమారు 35వేల పోస్టులు ఖాళీలున్నాయి. ఈ పోస్టులను గత 25 సంవత్సరాల నుంచి జిల్లా ఆఫీసులలో భర్తీ చేయడం లేదు. కేవలం డైరెక్టరేట్లలో, సచివాలయంలోనే భర్తీ చేస్తున్నారు. ఇవి చాలా ముఖ్యమైన పోస్టులు. జూనియర్ అసిస్టెంట్ పోస్టు అంటే ఫైల్‌పుటప్ చేసే దశ. కాబట్టి జూనియర్ అసిస్టెంటు పోస్టుకు నియమింపబడే వారు మంచి గ్రాడ్యుయేట్స్ అయి ఉండి సమర్థవంతంగా పనిచేయాలి

కానీ ప్రస్తుతం ఔట్‌సోర్సింగులో వచ్చిన వాళ్లు, అటెండర్లు, ఓపెన్ యూనివర్సిటీలలో పాసైనవారు జూనియర్ అసిస్టెంటు పోస్టులలో పనిచేస్తున్నందున ప్రభుత్వ యంత్రాంగం చాలా బలహీనంగా ఉన్నదని మనం గ్రహించాలి. కాబట్టి ఈ పోస్టులను ఎలా భర్తీ చేయాలి, ఏయే శాఖలలో ఎంత జాబ్ పొటెన్షియాలిటీ ఉన్నది, ఎన్ని వేకెన్సీలు అరైజ్ అవుతాయి అనే అంశాల మీద ఎప్పుడూ అధ్యయనం జరగలేదు. పటిష్టమైన ప్రభుత్వ యంత్రాంగం ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి పనులను చేయగల్గుతాము. అంతే కాకుండా ప్రభుత్వ యంత్రాంగంలో యువ రక్తం రావాలి.

పెద్దలు ఒక సామెత చెబుతారు. ఏ వ్యక్తి అయినా 40 సంవత్సరాల వరకు ప్రజల గురించి ఆలోచిస్తాడు, 40 సంవత్సరాల తరువాత తన గురించి ఆలోచిస్తాడని చెప్పారు. అందుకే యువరక్తాన్ని అడ్మినిస్ట్రేషన్‌లో ప్రవేశపెట్టినప్పుడు ఉరుకులు, పరుగులతో అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొంటారు. అందుకే గ్రూప్-I, గ్రూప్-II, గ్రూప్-III, గ్రూప్-IV డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఎంత ఉండాలనే దాని గురించి రెవ్యూ చేయాలి. ఒకప్పుడు యాభై శాతం ఉన్నవి ఇప్పుడు డెబ్బై శాతం ప్రమోషన్‌లు, 30 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంటు అని తగ్గించుకుంటూ వచ్చారు. అనేక రకాలైన పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంటు కోటా నుంచి తొలగించారు. కాబట్టి మరలా డైరెక్టు రిక్రూట్‌మెంటుకు 50 శాతం ఇచ్చినప్పుడు మాత్రమే ఎక్కువ మంది యువకులు అడ్మినిస్ట్రేషన్‌లోకి వచ్చే అవకాశముంటుంది. కాబట్టి గ్రూప్-I, గ్రూప్-II, గ్రూప్-III, గ్రూప్-IV పోస్టులను యుద్ధప్రాతిపదిక మీద భర్తీ చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా కసరత్తు చేయాలి.

యూనివర్సిటీలకు సంబంధించి కొంత కాలం తరువాత యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు ఎవరూ ఉండరు. ఇప్పుడు కొంతమంది అసిస్టెంటు ప్రొఫెసర్లు, కొంతమంది కాంట్రాక్టు లెక్చరర్లు, పార్ట్‌టైం లెక్చరర్లు మాత్రమే అక్కడ ఉన్నారు. కొంత కాలం తరువాత అక్కడి ప్రొఫెసర్లకు ప్రమోషన్ ఇద్దామంటే కూడా ఎవరూ ఉండరు. ఈ యూనివర్సిటీలలో రిక్రూట్‌మెంట్ జరగక చాలా కాలం అయింది. కాంట్రాక్టు లెక్చరర్లు, పార్ట్‌టైం లెక్చరర్లను పర్మినెంట్ చేస్తూ కొన్ని పోస్టులలో కొత్త వారిని రిక్రూట్ చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదు. రెండవది కాంట్రాక్టు వారిని రెగ్యులరైజ్ చేసే విషయంలో న్యాయపరమైన, చట్టపరమైన అవరోధాలు ఏర్పడుతున్నాయి. కాబట్టి వీటిని అధిగమించడానికి ఈ శాసనసభలో లేదంటే పార్లమెంటులో చట్టాన్ని తీసుకొచ్చి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగు కాకుండా NMRలు, డెయిలీవేజ్‌వారు, పార్ట్‌టైం, కంటింజెన్సీ వంటివారందరినీ రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నది. వీళ్లలో చాలామంది రెగ్యులరైజ్ కాకుండానే రిటైర్ అవుతున్నారు. కాబట్టి వీరందరినీ చట్ట పరిధిలోకి తీసుకొచ్చి రెగ్యులరైజ్ చేసినట్లైతే జాబ్ పొటెన్షియాలిటీ పెరగడానికి అవకాశముంటుంది. ఉదాహరణకు బి.సి.వెల్ఫేర్ గానీ సోషల్‌వెల్ఫేర్‌ను గానీ తీసుకున్నట్లైతే ఒక వార్డెన్ అయిదు హాస్టళ్లకు ఇంచార్జ్‌గా ఉన్నాడు. ఒక పరిగి నియోజకవర్గంలోనే ఒక వార్డెన్‌కు నాలుగు, ఇంకొక వార్డెన్‌కు అయిదు హాస్టళ్ల ఇంచార్జ్ ఉన్నాయి. అందువల్ల కొన్ని చోట్ల జాబులు సృష్టించాల్సిన అవసరమున్నది. ఉదాహరణకు హైదరాబాదులో సుష్మా హాస్టల్ అని ఉన్నది, ఇందులో 270 మంది విద్యార్థులుంటే కేవలం ఇద్దరు మాత్రమే వర్కర్లు ఉన్నారు. అదే మాదిరిగా నా నియోజకవర్గంలోని పి అండ్ టి కాలనీలోని ఒక హాస్టల్‌లో 280 మంది విద్యార్థులుంటే కేవలం ఇద్దరు మాత్రమే వర్కర్లు ఉన్నారు. ఈ హాస్టల్‌లో ఇంజనీరింగ్, MBA, MCA విద్యార్థులున్నారు. ఈ హాస్టల్‌లో ఉండే విద్యార్థులలో కొందరికి బ్యాంకు ఆఫీసర్లుగా, ఎస్సైలుగా జాబులు వచ్చాయి. మంచి క్వాలిటీ ప్రొడక్షన్ వస్తున్నది. కానీ వీరికి టైంకు భోజనం అందించే వారు లేక, హాస్టళ్లను శుభ్రపరిచే వారు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ హాస్టళ్లకు ఎంతమంది సిబ్బంది కావాలనే దానిమీద రెవ్యూ జరగపోవడం వల్లనే ఈ రకమైన ఇబ్బంది వస్తున్నది. ఎవరైనా రిటైర్ అయితే వారి స్థానంలో కొత్త వారిని నియమించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బంది వస్తున్నది.

మన ఆర్థిక శాఖా మంత్రిగారు రాష్ట్రం ఏర్పడిన కొత్తల్లోనే మన రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలు 1 లక్షా, 07 వేలు అని చెప్పారు. గడచిన మూడున్నర సంవత్సరాలలో మరొక 50 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయి ఖాళీలు ఏర్పడి ఉంటాయి. అంతే కాకుండా కొత్తగా 21 జిల్లాలను ఏర్పాటు చేసినప్పుడు దానికి అనుబంధంగా ప్రతి జిల్లాలలో 40 డిపార్ట్‌మెంట్లు వస్తాయి. అంటే దాదాపు 1 లక్షా, 80వేల నుంచి 1 లక్షా, 90 వేల వరకు ఖాళీలు స్పష్టంగా కనబడుతున్నాయి. కొత్త జిల్లాలలో ఆఫీసులు ఓపెన్ చేశారు. కానీ కొత్త సిబ్బందిని మాత్రం రిక్రూట్ చేయలేదు. కొత్త సిబ్బంది రిక్రూట్‌మెంట్ చేయకపోతే అడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా జరుగుతుంది, ఏ విధంగా పరిపాలనా సౌకర్యం ఉంటుంది. ముఖ్యమంత్రి గారు ప్రజల వద్దకు పాలన ఉండాలనే ఉద్దేశ్యంతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. అధికారులు లేకుండా ప్రజల వద్దకు పాలన అనేది కష్టతరమైనది. కాబట్టి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని ప్రభుత్వం మొత్తం రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మీద రెవ్యూ చేసి ఏ డిపార్ట్‌మెంటుకు ఎన్ని పోస్టులు అవసరం, ఏయే కేటగిరీలు అవసరం, ఎలాంటి పోస్టులు భర్తీ చేయాలనే విషయం గురించి ప్రభుత్వం సీరియస్‌గా రెవ్యూ చేసి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి నవంబర్, 24న ఇదే సభలో దాదాపుగా 24 వేల టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పారు. మళ్లీ ఆ తరువాత ఒకసారి కేబినెట్ సమావేశంలో 16 వేలు అన్నారు. ఇంకొకసారి కేబినెట్ సమావేశంలో 12 వేలు అన్నారు. ఇప్పుడేమో

8,700లకు పైగా ఉన్నాయని ప్రకటించారు. ప్రభుత్వం ఏం చెబుతున్నదంటే చాలా పాఠశాలలో విద్యార్థులు లేరు కాబట్టి టీచర్లను ఎందుకు రిక్రూట్ చేయాలని అంటున్నారు. ప్రజలు ఏమంటున్నారంటే చాలా పాఠశాలలో టీచర్లు లేరు కాబట్టి మేం మా పిల్లలను పాఠశాలలకు పంపడం లేదని చెబుతున్నారు. టీచర్లు ఉంటే తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలలకు పంపిస్తారు. ప్రభుత్వం దీనిని కాంప్లికేటెడ్ ఇష్యూ మాదిరిగా చూడొద్దు. ఎందుకంటే విద్య, వైద్యం రాజ్యాంగబద్ధమైన బాధ్యత. అదే రెసిడెన్షియల్ పాఠశాలలో పెద్దఎత్తున అడ్మిషన్‌లకు పోటీ ఎందుకు ఉన్నదంటే అక్కడ టీచర్లు కరెక్టుగా ఉండటం వలన క్వాలిటీ ఎడ్యుకేషన్ దొరుకుతుందని అందరు తల్లిదండ్రులు వారి పిల్లలను అక్కడ జాయిన్ చేయడానికి ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో కూడా టీచర్లను రిక్రూట్‌చేయడంతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. ప్రభుత్వం కేవలం 8,700 టీచర్ పోస్టులు ఖాళీలున్నాయని ప్రకటించింది. విద్యా వాలంటీర్లు 12వేల మంది ఉన్నారు. ఈ మధ్య SGT టీచర్లను ప్రకటించింది 5వేలు. విద్యా వాలంటీర్లు 12వేలు ఉంటే SGT టీచర్లను 5వేల మంది ఎలా రిక్రూట్ చేస్తారు? విద్యా వాలంటీర్లు ఎంతమంది ఉన్నారో SGT టీచర్లు కూడా అంతమంది ఖాళీ ఉన్నట్లు లెక్క. దీని గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి. లైబ్రరీలు లేవు. ప్రభుత్వ పాఠశాలలలో 4వేల కంప్యూటర్లను పెట్టారు కానీ కంప్యూటర్ టీచర్లను మాత్రం రిక్రూట్‌చేయలేదు. ఆర్ట్స్, క్రాఫ్ట్స్, డ్రాయింగ్ టీచర్లను అపాయింట్ చేయలేదు. పిఇటి టీచర్లు 12వేల మంది అవసరముంటే కేవలం 2వేల మందిని మాత్రమే పనిచేస్తున్నారు. సుమారు 10వేల పోస్టులు రావాలి. ఎందుకంటే ఒలంపిక్ గేమ్స్‌లలో ఒక్క స్వర్ణ పతకం కూడా మనకు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు మన దేశంలో కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాముఖ్యత ఇవ్వకపోవడం వల్లనే అన్ని పోటీలలో మనం వెనుకబడిపోతున్నాము. కాబట్టి స్పోర్ట్స్‌కి ప్రాధాన్యత ఇవ్వాలంటే పిఇటి టీచర్ పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాల్సిన అవసరమున్నది. ఆ దిశగా విద్యాశాఖ రెవ్యూచేసి ప్రభుత్వ పాఠశాలలను స్ట్రెంగ్తెన్ చేయడానికి ఒక కమీషన్‌వేయాలి. మనందరం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదుకున్నవాళ్లమే. ఎంతో మందికి గోల్డ్ మెడల్స్ వచ్చాయి. కాబట్టి ఎలాంటి మార్పులు ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తే విద్యా ప్రమాణాలు పెరుగుతాయనేది పరిగణనలోనికి తీసుకొని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**3.10 మ.** విద్య దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తుంది. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తయారౌతుందని డా. సర్వేపల్లి రాధా కృష్ణగారు తెలియజేశారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దినప్పుడే సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా, శాస్త్రవేత్తగా తయారయ్యే అవకాశం ఉంది. పటిష్టమైనా విద్యా వ్యవస్థ పునాదుల వల్లనే జపాన్, చైనా, జర్మని, అమెరికా అగ్రదేశాలుగా అయ్యాయి. కావున, విద్యావ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వ పరంగా ఇక్కడ కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయమై మేధావులు, సంఘ సంస్కర్తలతో డిబేట్ జరగాలి. విద్యపై ప్రభుత్వం పది వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తోంది. విద్య వ్యవస్థలో ఉన్న లొసుగుల గురించి మాట్లాడితే చాలా మంది టీచర్లు చదువు చెప్పకుండా యూనియన్ యాక్టివిటీస్‌ల్లోకి వెళ్తున్నారు. టీచర్లు తమ పిల్లలను అదే పాఠశాలలో చదివిస్తున్నారా, యూనియన్ యాక్టివిటీస్‌లో తిరుగుతున్నారా, లోటుపాట్లు ఏమనే విషయాలపై ఆలోచన చేసి, తగు చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం సీరియస్‌గా పని చేయాలి. అవసరమైతే మేధావులు, సంఘ సంస్కర్తలతో ఒక కమిటి వేయాలి. ప్రభుత్వ పాఠశాలలకు ఉన్నటువంటి కోట్లాది రూపాయల విలువైన భవనాలు, పరికరాలను ఊరికే వదిలేస్తే సరిపోదు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి. అదే విధంగా జూనియర్ కళాశాలల్లో మంచి ప్రమాణాలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో ఎయిడెడ్ జూనియర్, ఎయిడెడ్ డిగ్రి కళాశాలల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల, లెక్చరర్ల నియామకం జరగాలి. ప్రభుత్వ పాఠశాలల్లో రిక్రూట్‌మెంట్ జరుగుతున్నప్పటికీ, ఎయిడెడ్ పాఠశాలల్లో గత 20 సంవత్సరాలుగా టీచర్ల రిక్రూట్‌మెంట్ జరగడం లేదు. లోపభూయిష్టంగా ఉన్న ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలను స్వాధీనం చేసుకోవాలి లేదా సంస్కరించి పటిష్టం చేసే దిశగా తగు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పొడిగింపు ఇస్తున్నారనే విమర్శ ప్రభుత్వంపై ఉంది. ఒకవైపు యూనివర్సిటి విద్యార్థులకు, చదువుకున్న యువకులకు 35 సంవత్సరాలు వచ్చినప్పటికీ ఉద్యోగం లేకపోవడంతో పెళ్లి చేసుకోకుండా రోడ్లపై తిరుగుతున్నారు. కావున వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా, పదవి విరమణ పొందిన వారికి పొడిగింపు ఇవ్వడం సరైనది కాదు. టెక్నికల్‌గా అవసరమైన సందర్భంలో అనగా చీఫ్ ఇంజనీర్‌గా సర్వీసు చేసిన వారికి చాలా అనుభవం, జ్ఞానం ఉంటుంది కాబట్టి అలాంటి వారికి ఒకరిద్దరికి పొడిగింపు ఇచ్చినా అర్థం ఉంటుంది. కానీ, పరిపాలనకు సంబంధించిన వారికి కూడా పొడిగింపు ఇవ్వడం సరైనది కాదు.

ప్రభుత్వం పోస్టుల భర్తీకి వేగవంతంగా చర్యలు తీసుకోవాలి. పాలన, సర్వీస్ ఓరియంటెడ్ పోస్టుల క్యాటగిరీలపై రెవ్యూ చేయాలి. ఉదాహరణకు రెవెన్యూ శాఖలో కొత్తగా ఏర్పడిన రెవెన్యూ మండలాలు, ఆర్‌డిఓ ఆఫీసులకు స్టాఫ్ ఎంత అవసరం, వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు స్టాఫ్ ఎంత అవసరం, ప్రతి శాఖ గురించి ఒకసారి ఎక్స్‌పర్ట్ కమిటీతో రెవ్యూ చేసి రిటైర్‌మెంట్ అయిన వారు ఎంత మంది, అదనంగా

అవసరమైన సిబ్బంది ఎంత అనే విషయమై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

పోలీసు డిపార్టుమెంట్‌కు ముఖ్యమంత్రి గారు పెద్దఎత్తున పోస్టులు శాంక్షన్ చేసిన విధంగానే అన్ని డిపార్టుమెంట్‌లకు పోస్టులు మంజూరు చేయాలి. ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా, నీతివంతంగా అమలు చేయడానికి ఉపయోగపడుతాయి. రాష్ట్రాభివృద్ధి అనేది ప్రభుత్వ ఉద్యోగుల వేగం, అంకిత భావంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి కార్యక్రమంలోనూ వారే ఇన్‌వాల్వ్ అవుతారు కాబట్టి ఆ దిశగా పటిష్టమైన యంత్రాంగాన్ని సమకూర్చుకోవడానికి శాఖల వారీగా ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేయాలి.

డీఎస్సీ-1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టులు ఇచ్చి పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చెప్పారు. కావున, వారికి పోస్టులు ఇవ్వాలని కోరుతున్నాను.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డెయిలీవేజ్, ఎన్ఎమ్ఆర్, కంటిజెన్సీ, పార్ట్‌టైమ్ మొదలైన టెంపరీ ఉద్యోగులను పర్మినెంట్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, నిరుద్యోగ సమస్యకు సంబంధించిన లఘు చర్చపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు అని ఈ టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఆనాడు నినాదం ఇచ్చారు. కానీ, మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం ఏ ఒక్క ఉద్యోగం కూడా నింపలేదు. రాష్ట్రంలో 35 లక్షల మంది ఉన్నత విద్యనభ్యసించిన యువతీయువకులు ఉన్నారు. వారికి ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? వైద్యశాఖలో 4వేల పోస్టులు, విద్యా వ్యవస్థలో 24 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

3.20 ము. ఉప ముఖ్య మంత్రి గారేమో 8700 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్తున్నారు. మీ లెక్కల ప్రకారం 2 లక్షల 63 వేల మంది రాష్ట్ర ప్రభుత్వ రంగంలో పని చేస్తున్నారు. నిరాశ నిస్పృహ చెందుతూ ఇబ్బందులు పడుతున్న యువతకు ఉద్యోగ కల్పన చేయాల్సిన అవసరం ఉంది. ప్యారా మిలటరీ ఆసుపత్రులు లేవు. మంత్రి గారు మాట్లాడుతూ ఉన్నామని చెప్తున్నారు. ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు 23 వేలు ఖాళీగా ఉన్నాయి. ఎస్.సి., ఎస్.టి.లంటే వాడుకునే వస్తువులని అనుకుంటున్నారా? ఎస్.సి., ఎస్.టి.లు సమాజంలో కీలక పాత్ర కలిగిన వారు. 10 జిల్లాలను పరిపాలనా సౌలభ్యం కోసం 31 జిల్లాలుగా చేసి ఉన్న పి.ఓ.లను తీసేసి కలెక్టర్లను నియమించారు. భద్రాచలం, ఉట్నూరు ఐ.టి.డి.ఎ.ల్లో 35 శాతం జనాభా ఉన్నారు. ఐ.టి.డి.ఏ.ల్లో పి.ఓ.లను, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లను నియమించలేదు. రెవెన్యూ డివిజన్‌లో సబ్ కలెక్టరు, ఆర్డీఓ మాత్రమే ఉన్నారు. మిగతా పోస్టుల విషయమేమిటి? కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత 20 నుండి 25 వేల పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. 8700 పోస్టులను భర్తీ చేసి ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ రంగంలో పూర్తిగా ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ పద్ధతి ఉంది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ మాటే రానివ్వమని చెప్పారు. మూడున్నర సంవత్సరాలు గడిచిపోయింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగంలో కూడా ఎవ్వరినీ నియమించలేదు. 738 మంది ఆడ పిల్లలు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో 11 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు, ఆడ పిల్లలని కూడా వారు చూడకుండా బస్సు దిగినా, రైలు దిగినా ఆదుకోవాల్సిన ఆడ పిల్లలను అరెస్ట్ చేస్తున్నారు. పూర్ణిమ అనే ఒక గిరిజన అమ్మాయి ఎవరెస్టు శిఖరం ఎక్కింది. ఆ అమ్మాయికి ట్రైనింగ్ ఇచ్చిన సురేఖ, పి.ఇ.టి. నాలుగు నెలల గర్భవతి చనిపోయింది. ఈ విషయాన్ని వాళ్లు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పారు. కానీ, బాధల తెలంగాణగా ఉంది. ఈ విధంగా అరెస్ట్ చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. 1998 డి.ఎస్.సి.లో ఆడపిల్లలు ఉన్నారు. వాళ్లందరూ 25, 30 సంవత్సరాల నుండి పని చేస్తూ, మొన్నీమధ్య ముఖ్యమంత్రి గారిని కలిశారు. ఇప్పుడు వచ్చే డి.ఎస్.సి.లో ఈ 8700 మంది ఉన్నారో లేదో తెలియడం లేదు. కాలేజీల్లో లెక్చరర్లు, హైస్కూల్లో టీచర్లు లేరు. గుమ్మడిదొడ్డి అనే గ్రామానికి నేను విజిట్‌కి వెళితే అక్కడ 6 నుండి 7 మంది టీచర్లు ఉండాల్సిన చోట విద్యా వాలెంటీర్లు ఉన్నారు. చర్ల మండలంలో వెంకట చెరువు గ్రామ పాఠశాలలో చదువుకుని ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ ఫ్రీ సీటు సంపాదించిన పిల్లవాడు చదువుకున్న పాఠశాలను ఎత్తేశారు. వెంకటాపురం మండలంలో పాఠశాల లేదు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటినప్పటికీ సరైన విద్య, వైద్యం అందించని ప్రభుత్వం తన తప్పులను సరి చేసుకోవాలని కోరుతున్నాను. హోంగార్డులు ఆందోళన చేయగా చేయగా గత సంవత్సరం 12 వేల రూపాయల జీతం ఇస్తామని చెప్పారు. ఈనాడు పెరిగిన ధరలకు 12 వేల రూపాయల జీతం సరిపోతుందా? ఎస్.పి., డి.ఎస్.పి.ల చుట్టూ తిరిగేది వాళ్లే. ఒక హోంగార్డు ఒక ఎ.ఎస్.ఐ. క్రింద పని చేయడం అనేది చాలా దుర్మార్గంగా ఉంది. హోంగార్డులను రెగ్యులర్ చేయాలని కోరుతున్నాను. 24 వేల రూపాయల జీతం ఇచ్చి వారిని రెగ్యులరైజ్ చేయండి. వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో 12 వందల మంది ఉన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పని చేసే వారు వేలల్లో ఉన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తూనే ఒక్కొక్కరికీ 25 నుండి 30 సంవత్సరాల సర్వీసు గడిచిపోయింది. ఇప్పటికైనా వారికి ఉద్యోగాలు ఇస్తే, వాళ్ల విషయంలో ఒక కట్ ఆఫ్ డేట్ పెట్టి వారిని

రెగ్యులరైజ్ చేయండి. వాళ్లు రిటైర్ అయ్యే వరకు పని చేసుకుంటే వాళ్ల పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. హాస్టళ్లలో పని చేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు సరైన జీతాలు ఇవ్వాలి, రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులను వన్ టైమ్ సెటిల్‌మెంట్ క్రింద భర్తీ చేయాలి. నిరుద్యోగులకు ఉద్యోగాల క్యాలండర్ ఇయర్‌ను ప్రకటించాలి. అసెంబ్లీలో చర్చ జరిగి నిరుద్యోగులకు మేలు జరుగుతుందని నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు నిరాశ కాకుండా వాళ్లందరికీ భరోసా ఇచ్చే పద్ధతిలో ప్రభుత్వం వద్ద నుండి స్పష్టత రావాలి. నిరుద్యోగులంతా రోడ్డు మీదకు వచ్చి ఉద్యోగాల గురించి ధర్నాలు చేయకుండా వారికి ఒక స్పష్టత ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు సభలో ఉంటే బాగుండేది. ఆర్థిక మంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు అన్ని విషయాలు వ్రాసుకున్నారు. లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయాలి. ప్రైవేటు ఫ్యాక్టరీలలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉంది. మన నీళ్లు, మన నియామకాలు, మన విద్యుత్తు, మన భూమి అని చెప్పి ఫ్యాక్టరీలకు భూమి ఇచ్చినప్పుడు ఉద్యోగాలు కూడా నింపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ సంస్థలతో పాటు, ప్రైవేటు రంగంలో కూడా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. ఎస్.సి.లకు 16 శాతం, ఎస్.టి.లకు 10 శాతం అదే విధంగా బి.సి., మైనారిటీలకు వారి అర్హతను బట్టి రిజర్వేషన్లు కల్పించాలి. కాలేజీల్లో లెక్చరర్లుగా పని చేస్తున్న వాళ్లకు గంటకు 3 నుండి 4 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. వారికి జీతాలు పెంచాల్సిందిగా కోరుతున్నాను.

3.30 ప.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, ప్రతినిత్యం అందరూ ఎదుర్కొంటున్న సమస్య నిరుద్యోగ సమస్య. ఈ చర్చలో బి.జె.పి పార్టీ నుంచి గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు, కాంగ్రెస్ పార్టీ నుంచి రాంమోహన్ రెడ్డి గారు, టి.డి.పి పార్టీ నుంచి ఆర్.కృష్ణయ్య గారు, ఎమ్.ఐ.ఎమ్.పార్టీ నుంచి సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు, సి.పి.ఎమ్. పార్టీ నుంచి సున్నం రాజయ్య గారు, టి.ఆర్.ఎస్. పార్టీ నుంచి గాదరి కిషోర్‌కుమార్ గారు, మూడు గంటల పాటు అనేక రకాల సూచనలు, సలహాలు, కొన్ని అవాస్తవాలు కూడా ప్రస్థావించారు.

అన్ని సమస్యలపై రాజకీయ పరంగా మాట్లాడుకోవడం కంటే, ప్రజలు ఎదురు చూస్తున్న, మనం నిత్యం ఆలోచిస్తున్న సమస్యలపై కొంత హుందాగా, బాధ్యతాయుతంగా, ప్రాక్టికల్‌గా మాట్లాడుకుంటే బాగుంటుందని ప్రభుత్వ పరంగా భావిస్తున్నాము. మొట్టమొదట సభ్యులు లక్ష్మణ్ గారు, టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అనేక రంగాలలో వెనుకబడి పోయిందని, ఆర్భాటాలకు, ప్రచారాలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితమైందనే మాట మాట్లాడారు. ఈ విషయంలో మీ అంతరాత్మను పరిశీలించుకోవాలని, ఈ మాటలన్నీ అవాస్తవాలని తెలియజేస్తున్నాను. చదువుకోవడమంటే ఉద్యోగం కాదని అందరూ చెప్పారు.

ప్రపంచంలో ఏ దేశంలో అయినా ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ పరంగా ఉద్యోగాల కల్పన ఒకటి, ఒకటిన్నర శాతంగా వుంటాయి. గొప్పగా అభివృద్ధి చెందిన రాష్ట్రంలో అయితే రెండుశాతం ఉద్యోగాలు వుంటాయి. ఔట్‌సోర్సింగ్, కార్పొరేషన్లు, కాంట్రాక్టు ఉద్యోగాలు కూడా ఒకటి నుంచి ఒకటిన్నర శాతం కంటే ఎక్కువ వుండవు. మొత్తంగా అన్ని విషయాలను గమనిస్తే, ఈరోజు రెండున్నర, మూడు శాతం ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైన్ నీళ్లు, నిధులు నియామకాలు అని చెప్పిన మాట అక్షరం సత్యం. కాని ఒక్క విషయాన్ని సభ్యులు ఎందుకు అంగీకరించడం లేదు. నీటిపై ఏవిధంగా అధికారం సిద్ధించిందో, నిధులపై ఏవిధంగా అధికారం సిద్ధించిందో, ఉద్యోగాల నియామకంలో తెలంగాణ బిడ్డలు ఉద్యోగాలు పొందుతున్న విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఈ ఉద్యోగాలు ఎక్కడికి పోవు.

మొట్టమొదటిసారిగా ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగస్థులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి, ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారం తీసుకోబడ్డారో, శాంక్షన్ పోస్టులకు అగెనెస్ట్‌గా వున్న వారిని పర్మినెంట్ చేయాలని చెప్పిన మాట వాస్తవం. ఈ విషయంలో కోర్టులకు వెళ్లి అడ్డుకున్న వివరాల్లోకి వెళ్లదల్చుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు ఉద్యమ సందర్భంలో కె.సి.ఆర్ గారు ఇచ్చిన ఆ మాటకు కట్టుబడి సి.ఎస్ గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి, ఆ కమిటీలో నేను అప్పుడప్పుడు పాల్గొని అనేక రకాల ప్రయత్నాలు చేసి, 500పైచిలుకు కొంత చేసుకున్నాము. మిగతా వాటి విషయంలో, 1996 సంవత్సరం కంటే ముందు నియామకంలో వున్న వారిని పర్మినెంట్ చేయాలని కోర్టు ఆర్డర్ వేసిన విషయాన్ని ఓవైసి గారు గుర్తు చేశారు. కనుక ఆ కోర్టు తీర్పు వచ్చేంతలోపు దాదాపు 2 లక్షల 20 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఆనరోరియమ్ తీసుకొని పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు పెంచినందుకు ఖజానాపై రూ.1000 కోట్లు భారం పడింది. అదేవిధంగా వెట్టి చాకిరీ నుంచి విముక్తి కలిగించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారని మనవి చేస్తున్నాను.

ఈ రోజు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, ఉపాధి కల్పనపై దృష్టి పెట్టలేదని అన్నారు. ఈ మాట తప్పు. ఎన్ని అవాస్తవాలు మాట్లాడారంటే, ఈ రాష్ట్రం ఐ.టి రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన విషయంలో మొదటిస్థానంలో వుందని ప్రకటిస్తున్నాను. అదే విధంగా యాపిల్ కంపెనీ, బెంగుళూరు ప్రాంతానికి వెళ్లిపోయిందని చెబుతున్నారు, కానీ ఈ విషయంలో అమెరికా యాపిల్ సంస్థ బయట పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు వచ్చిన నగరం హైదరాబాద్ నగరమని, మొదటిసారి సంస్థను ఇక్కడ స్థాపించినందుకు గర్వంగా చెప్పుకోవాలని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 57వేల కోట్లు ఎక్స్‌పోర్ట్ వుంటే.....

(కొంతమంది బి.జె.పి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** మంత్రి గారిని అంశాలను పూర్తిగా వివరించనివ్వండి. లక్ష్మణ్ గారు మీ డౌట్స్‌ను క్లారిఫికేషన్స్‌లో అడగండి.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, 2014 వరకు రూ.57వేల కోట్లు ఎక్స్‌పోర్ట్స్ వుంటే, ఇప్పుడు రూ.87వేల కోట్లు వుంది. అంటే, రూ.30వేల కోట్లు పెరిగిన మాట వాస్తవం. ఈ వివరాలను తమరికి పంపుతాను. బి.జె.పి పార్టీ కేంద్రంలో అధికారంలో వుంది. సుష్కవాగ్దానాలు, శూన్య హస్తాలు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమనుకున్నాము. కనుక మీరు అలాంటి వాటికి పోకండని మనవి చేస్తున్నాను. కనుక ఎక్స్‌పోర్ట్స్ విషయాలను హర్షించాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యమ సందర్భంలో కానీ, ఇప్పుడు కానీ మాట్లాడుతున్నప్పుడు బంగారు తెలంగాణవైపు బాటలు వేయడమంటే, ఇక్కడ వున్న ప్రతి బిడ్డకు ఉపాధి కల్పించడం అంటారు. అదేవిధంగా రెండున్నర మూడు శాతం ప్రభుత్వ పరమైన ఉద్యోగాలు అనుకున్నా, ఇంకొకరెండు నుంచి మూడు శాతం ప్రైవేట్ సంస్థల్లో అనుకున్నా, ఈ రాష్ట్ర జనాభాలో దాదాపుగా మిగతా అన్ని రంగాల్లో కూడా 54 శాతం పనిచేస్తున్న వారందరూ కూడా వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతుకుతున్న విషయాన్ని మర్చిపోకూడదు. సర్వీస్ సెక్టార్, అగ్రికల్చర్ సెక్టార్, మిగిలిన కార్మిక వర్గాలను కలుపుకుంటే దాదాపుగా 90 శాతం మంది వున్నారు. ఆ రంగాలపై దృష్టి పెట్టడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఏ విధమైన పెద్ద పీట వేస్తోందో, మొన్ననే ముఖ్యమంత్రి గారు చెప్పినందున ఆ విషయాల లోతుల్లోకి వెళ్లాలని నేను భావించడం లేదు.

రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచింది, ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారనే మాటను మాట్లాడుతున్నారు. ఇది పాత రాష్ట్రం కాదు, ఒక ప్రభుత్వం పోయి, మరో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సాదకబాధకాలు నడుస్తున్నాయి. కొత్త రాష్ట్రంగా ఏర్పడి అనేక రకాల అవరోధాలను అధిగమించి, కుట్రలు, కుతంత్రాలు చేధించుకుని ఈరోజు రాష్ట్రాన్ని రీ-ఓరియెంటేషన్ చేసుకుంటూ, ఏ విధంగా ఉద్యోగాల విభజన జరగాలనే విషయంలో తపనపడి కమలనాథన్ కమిటి దాదాపు 31సార్లు కూర్చుని ఉద్యోగాల విభజన చేసినప్పటికీ ఈనాటికి వందశాతం ఉద్యోగాల విభజన కాలేదు.

**3.40 ప.** దాదాపు 1400మంది గ్రూప్ -1 ఆఫీసర్లు, డి.ఎస్.పి.లు, అసిస్టెంట్ ఎక్సైజ్ కమీషనర్లు వంటి ఉద్యోగుల పంపకాలు జరిగాయి. డిపార్ట్‌మెంట్ వారీగా మొత్తం లెక్కంతా తీసుకొని ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి, ఎలా వాటిని భర్తీ చేయాలని భావించుకొని ఈ రోజు టిఎస్‌పిఎస్సీని ఏర్పాటు చేసుకొన్నాము. దేశంలోనే టిఎస్‌పిఎస్సీ గొప్పగా పని చేస్తుంటే, ఇది చాలా నిష్క్రియా పరత్వంగా పనిచేస్తున్నదని, ఇది అప్ టూ డేట్‌గా పని చేయడం లేదని లక్ష్మణ్‌గారు చెప్పడం చాలా బాధాకరంగా ఉన్నది. టిఎస్‌పిఎస్సీ ఎట్లా పని చేస్తుందో గతంలో కేంద్రమంత్రిగా పని చేసిన దత్తాత్రేయ గారిని అడగండి. వారు ఏమి సమాధానం ఇస్తారో చూడండి. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకి చెందిన మంత్రులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు, మన టిఎస్‌పిఎస్సీ అడాప్ట్ చేసుకున్న పద్ధతిని చూసి అబ్బురపడి, వారు కూడా ఈ విధానాన్నే అడాప్ట్ చేసుకుంటున్నారు. వాళ్లందరూ వచ్చి ఇక్కడ సమావేశాలు ఏర్పాటు చేసుకొని మన ఛైర్మన్‌గారిని, వైస్ ఛైర్మన్‌గా కేంద్రం నియమించుకుంటుంటే మీరు, ఈ విధంగా ఆరోపణలు చేయడం తగదని చెప్పదలచుకున్నాను.

నిరుద్యోగసమస్య పెరిగిందని ఒకమాటను చెప్పారు. నిరుద్యోగ సమస్య తగ్గిన రాష్ట్రాల్లో గుజరాత్ మొదటి స్థానంలో ఉన్నది. చత్తీస్‌ఘడ్ రెండవస్థానంలో ఉన్నది, తెలంగాణ రాష్ట్రం 8 వ స్థానంలో ఉన్నది. చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు లేని రాష్ట్రాలల్లో కేరళ ప్రథమ స్థానంలో, హిమాచల్ ప్రదేశ్ 10స్థానంలో ఉన్నది. త్రిపుర రాష్ట్రం కూడా చివరి స్థానంలో ఉన్నది. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ అతి భయంకరమైన స్థానంలో ఉన్న మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్రంలో అర్బనైజేషన్ చాలా ఫాస్ట్‌గా అవుతున్నది. ఉద్యోగాల నియామకాల విషయంలో 4,41,995ఉద్యోగాల్లో, 3,03,843 ఉద్యోగాలకు సంబంధించిన లెక్కను మీకు ఇచ్చాను. దాంట్లో ఖాళీగా ఉన్నవి 1,08,132, ఇప్పటి వరకు 63,153 పదవులను భర్తీ చేయడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. దాంట్లో ఇప్పటి వరకు 27,874ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది. 34,625 ఖాళీలకు సంబంధించి ప్రాసెస్ జరుగుతున్నది. త్వరలోనే వాటిని పూర్తి చేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఉద్యోగాలు, సింగరేణికి సంబంధించిన ఉద్యోగాలు, ఆర్టీసికి సంబంధించిన ఉద్యోగాలు కూడా ఉన్నాయి. కార్పోరేషన్లతోపాటుగా ప్రభుత్వ పరంగా ప్రత్యక్షంగా నియామకం చేసుకున్నవి కూడా కొన్ని ఉన్నాయని తెలియజేస్తున్నాను. 63,153ఉద్యోగాలను నియామకం చేయాల్సి ఉండగా, మిగతా 35వేల ఉద్యోగాలకు త్వరలోనే పరీక్షలు నిర్వహించి రిజల్ట్‌వచ్చాక ప్రాసెస్ పూర్తి చేసుకొని నియామకాలు చేపడుతామని తెలియజేస్తున్నాను. మిగతా 72వేలు ఉద్యోగాల్లో, 9వేల ఉద్యోగాలకు త్వరలోనే నోటిఫికేషన్లు జారీ చేసి పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాము.

564 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఓపెన్ చేసుకున్నాము. మీరు ఖాళీలున్నాయని అంటున్నారు. ఖాళీలు ఉంటే పాఠశాలలు నడుస్తాయా, 564 రెసిడెన్షియల్ స్కూళ్లల్లో బిల్డింగ్‌లు కొత్తవి కట్టుకోకపోయినప్పటికి, కట్టుకోవడం సాధ్యం కానప్పటికీ, ఒక

సంవత్సర కాలంలోనే గొప్ప ప్రాంతాల్లో గొప్ప అకామడేషన్‌ను చూసుకొనడం జరిగింది. వాటిల్లో కూడా పూర్తి స్థాయిలో విద్యార్థులను నింపుకొని బ్రహ్మాండంగా పాఠశాలలను నడుపుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ నియామకాలు జరిగే లోపు, అందులో కొంత మంది అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో, కొంత మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పెట్టి చాకిరి చేస్తున్నారు. ఆ విషయం తమరికి తెలుసు. వాళ్ల సంఖ్య దాదాపుగా రెండు లక్షల ఇరవై వేల మూడు వందల అరవై ఏడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ఖాళీలను పూర్తి చేయవద్దు, పైసల కోసమే ఆలోచించే పద్ధతి గనుక ఉంటే, డబ్బే ఏజెండా" అయితే ఇన్ని రకాల నిర్ణయాలు తీసుకునే ఆస్కారం లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో మినిమమ్ శాలరీ ఉండేది. గతంలో రూ.6700లు ఉండెను. ఈరోజు మినిమమ్ శాలరీ రూ.12000లుగా ఉన్నది. రూ. 7,900 ఉన్న వాళ్లకు రూ. 15000లు చేశాము. 10900 ఉన్న వాళ్లకు, 17,500 పెంచాము. వాటితోపాటుగా జూనియర్ లెక్చరర్లు కోర్టుల్లో కేసు వేసినందున, వాళ్లను పర్మినెంట్ చేయడానికి కొంత డిలే అవుతున్నది. కాబట్టి వాళ్ల జీతభత్యాలు సరిపోవడం లేదని రూ.18,030 ఉంటే, రూ.37,100లు పెంచిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఎవరూ చేయలేదు. పాలిటెక్నిక్ లెక్చరర్లకు 19050 రూపాయలు ఉంటే, 40,270 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది. ఏ విధంగా పెంచామో ఒక సారి చూడండి. డిగ్రి కాలేజీ లెక్చలర్లకు 20,680 రూపాయలు ఉంటే రూ.40270లు పెంచాము. జిహెచ్ఎంసి శానిటరీ వర్కర్స్ జీతం రూ.8500లు ఉంటే, రూ.14000లుగా పెంచాము. అర్బన్ లోకల్ బాడీస్‌లో పని చేసే వాళ్లకు రు.8300లు ఉంటే, రూ.12000లుగా పెంచాము. ఈ విధంగా అనేక రకాలుగా పని చేస్తున్న రెండు లక్షల ఇరవై వేల మందికి వెయ్యి కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పెట్టుకొని జీతభత్యాలను చెల్లిస్తున్నాము.

అక్బరుద్దీన్ ఓవైసి గారు ఒక మాట అన్నారు. ఈ పోస్టులన్నీ ఫిలప్ చేస్తే ఎంత ఖర్చు అవుతుంది. ఇప్పటికే 2017, 2018 సంవత్సరాల్లో పోస్టులను రిక్రూట్ చేయడం కోసం రూ.1500 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. మొత్తం రిక్రూట్‌మెంట్ అయితే మూడు వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుందని అంచనా వేశాము. యావత్ తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి నాయకులకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరంగా చాలా మంది చాలా రకాలుగా రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కానీ వాస్తవాలు ఏమిటో గమనించాలని కోరుతున్నాను. అవాస్తవాల మీద ఆధారపడి నిర్ణయాలు తీసుకోవడం కాకుండా అసలు ఏమి జరుగుతోంది, ఎవరు ఎవరి కోసం పని చేస్తున్నారో ఒక సారి ఆలోచన చేయాలి. ఇది పని చేసే ప్రభుత్వమా కాదా అనడానికి ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు 20 రకాల సమస్యల గురించి ప్రస్తావించారు. ఒక్క కరెంటు అంశమే చాలు, ఈ ప్రభుత్వానికి ఎంత నిజాయితి, ఎంత కమిట్‌మెంట్ ఉందో, ఈ ప్రభుత్వం ఎట్లా పని చేస్తుందో అనడానికి వంద చెప్పాల్సిన అవసరం లేదు. 24 గంటలు కరెంట్ రైతాంగానికి ఇవ్వడం అంటేనే ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్ ఏమిటో అర్థమవుతోంది.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విషయంలో ఇప్పటికే దాదాపు 40 వేల కోట్ల పై చిలుకు ప్రైవేటుపరమైనపెట్టుబడులు వచ్చాయి. దాదాపుగా ఇప్పటికే 19000 ఇన్‌స్టిట్యూషన్లు ఓపెన్ అయ్యాయి. అందులో రెండు లక్షల పై చిలుకు ఉద్యోగాలు రకరకాల పద్ధతిలో వస్తాయని అంచనా వేస్తున్నాము. ఈ రోజు కేంద్రప్రభుత్వ తీసుకున్న డీమ్యానిటైజేషన్, ఇతరత్రా నిర్ణయాల వల్ల, 7శాతం నుంచి 5.7 శాతం వరకు గ్రోత్ ఏదైతే పడిపోయిందో, దాని వల్ల అనేక రకాల ఇబ్బందులు వచ్చాయి. ఈ రోజు ఉద్యోగ అవకాశాలు దెబ్బతినే అవకాశం కూడా ఉన్నందున దాని నుంచి ఎలా బయట పడాలా అని ప్రత్యామ్నాయ మార్గాల వైపు తెలంగాణ ప్రభుత్వం అన్వేషిస్తోందని మనవి చేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఐటి చదువుకుంటా, నేను అమెరికా పోతానని చెబుతుంటారు, అమెరికా లాంటి దేశాలకు, యూరోపియన్ కంట్రీస్‌కు, అరేబియన్ కంట్రీస్‌లన్నింటిలో చాలా రెస్ట్రిక్షన్స్ ఉంటాయి. ఎక్కడా కూడా ఉద్యోగాలు లేవు. అమెరికా కూడా లోకల్ వాళ్లకే ఉద్యోగాలు ఇవ్వాలనే పరిస్థితి వచ్చింది. అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాల విషయంలో ఎంత దయనీయ పరిస్థితి ఉందో అర్థం చేసుకోండి. మేము బ్రహ్మాండమైన ఉద్యోగాలు ఇస్తున్నాము, బ్రహ్మాండమైన కృషిచేస్తున్నామని మీరు చెబుతున్నారు. అది అవాస్తవం. మీ నిర్ణయాల వల్ల అనేక పరిశ్రమలు మూత పడి అనేకమంది ఉపాధి కోల్పోయి, అన్నమో రామచంద్రా అనే పరిస్థితి వచ్చింది.

**3.50 ప.** అంతమాత్రాన కేంద్రప్రభుత్వం ఏమి చెయ్యడం లేదని బుల్‌డోజ్ చేసే ప్రయత్నం మేము చెయ్యము. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని అర్థం చేసుకొని, నిరుద్యోగ యువతకు ఎట్లా ఉపాధి కల్పించాలి, ప్రభుత్వ ఉద్యోగాలు ఎంత మేరకు వస్తాయి, ప్రైవేట్ ఉద్యోగాలు ఏ మేరకు వస్తాయో ఆలోచించాలి. అడ్డగోలుగా మాట్లాడే ప్రయత్నం చేయవద్దని చెబుతున్నాను. సున్నం రాజయ్య గారు మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, కంటింజెంట్ ఎంప్లాయిస్, డెయిలీ లేబర్‌కి సంబంధించి జీతాలు పెంచిన ఘనత ఎవరిదో ఒకసారి అర్థం చేసుకోవాలి. మంచిని మంచి అనే ప్రయత్నం చేయాలి. రిపీటెడ్‌గా ఒకే పద్ధతిలో మాట్లాడడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

చివరిగా ఈ వేదిక ద్వారా ఒకే మాట చెబుతాను. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పారదర్శకంగా ఉంది. 272 కేసులున్నప్పటికీ, 73 నోటిఫికేషన్స్ ఇవ్వడం జరిగింది. ఎన్ని రకాల అవరోధాలున్నప్పటికీ వేగంగా పనిచేసి రిక్రూట్‌మెంట్ చెయ్యాలనే ఆలోచనలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఉంది. ఆనాటి లాగ ఉద్యోగాలు అమ్ముకుంటున్న వార్తలు, అక్రమాలు జరిగాయన్న వార్తలు, లంచాలు ఇస్తున్నారన్న వార్తలు, ఇప్పటికీ సంస్థ మీద రాలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మీద ఇక్కడున్న నిరుద్యోగ యువకులకు, ప్రజానీకానికి అపారమైన విశ్వాసం ఉంది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ వాళ్లు ఏవైతే పోస్టులను కోరారో, తప్పకుండా ఆ పోస్టులను త్వరలో మేము ఇస్తాము. రాబోయే కాలంలో మరింత వేగంగా పెంచుకుంటాము. ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేసి కళ్లలో మట్టి కొడుతున్నారు. ఉద్యోగాల విషయంలో కూడా ఆ విధంగానే చేస్తున్నారు. నేను పేర్లు చెప్పదలచుకోలేదు. రకరకాల ట్రిబ్యునల్స్‌కి వెళ్లి ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగాల విషయంలో కూడా ఆ విధంగానే చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ విషయంలో ఎవరు అడ్డుకుంటున్నారో దేశం అంతా తెలుసు. ఎవరి ఆఫీసుల ముందు ధర్నా చేశారో మనకు తెలుసు. ఉద్యోగాల నియామకాలు జరగకూడదు, వాళ్ల అన్‌రెస్ట్ పెరగాలి, వాళ్లు ఉద్యమంలోకి రావాలి తద్వారా లబ్ధిపొందాలనే నీచమైన ఆలోచన మంచిది కాదు. చెడపకు రా చెడేవు అంటారు. దయచేసి మంచిగా ఉండే ప్రయత్నం చెయ్యండి, మంచి సూచనలివ్వండి, సలహాలివ్వండి కాని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయకండి అని మనవిచేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ ఎన్ని అవరోధాలున్నా, రాబోయే కాలంలో దేశంలోనే టీపీఎస్సీని గొప్ప సంస్థగా, గొప్పగా రిక్రూట్‌మెంట్ చేసే ఏజెన్సీగా రూపుదిద్దే ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో జరుగుతుందని తెలియజేస్తూ, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వమే తీసుకుంటుంది. అది గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కొనసాగుతుందని తెలియజేస్తున్నాను. ఇప్పుడు మాట్లాడిన వాళ్లు ఎవరూ వారి (నిరుద్యోగులు) కోసం ఆలోచించే వారు కారని, వాళ్ల బాధలు తీర్చే వారు కారని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**డా.కె. లక్ష్మణ్:-** అధ్యక్షా, తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమల గురించి మాట్లాడుతుంటే కడుపు రగిలిపోతుంది. ఉద్యమం సందర్భంగా మూతపడ్డ పరిశ్రమలను తెరిపిస్తామన్నారు. ప్రాగా టూల్స్, హెచ్‌ఎంటీ, డీబీఆర్ మిల్స్, నేత స్పిన్నింగ్, ఆల్విన్, అజంజాహి మిల్స్, వంటి మూతపడ్డ కంపెనీలను తెరిపించే ప్రయత్నం చేయలేదు. ఉద్యమంలో మాత్రం అవి తెరిపిస్తామని చెప్పి వాగ్దానాలు చేసి, పూర్తిగా మొండిచెయ్యి చూపారు. ఈ మూడున్నర సంవత్సరాలలో, విద్యావ్యవస్థలో ప్రాథమిక టీచర్ నుండీ మొదలుకొని ప్రొఫెసర్ వరకూ ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా? పర్మినెంట్ ఉద్యోగాన్ని ఒక్కటి కూడా చెయ్యలేదు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిస్‌లో రిక్రూట్ చేశారు. విద్యార్థులు ఆశతో, ఎంతో కష్టపడి తెలంగాణను తెచ్చుకున్నారు. మన రాజకీయ నిరుద్యోగాన్ని మనం పరిష్కరించుకుంటున్నాము. ప్రజలు గమనిస్తున్నారు. మంత్రి గారు జవాబు అవాస్తవంగా ఉంది. కప్పదాటి వైఖరిగా ఉంది. మూడున్నర సంవత్సరాలుగా ఏమీ చెయ్యలేదు. 16 వేల నియామకపత్రాలిచ్చారు. లక్షా పన్నెండు వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మీరు 16 వేల పోస్టులను భర్తీ చేశారు. అందులో పదకొండు వేల పోస్టులు పోలీసు శాఖకు సంబంధించినవి. అది ఎవరి రక్షణ కోసమో మీకు తెలుసు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ 138 మంది ఉద్యోగులను ఇవ్వమని అడిగింది. ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదు. అన్నీ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేస్తామంటున్నారు. ఇంత గొప్పగా చెప్పుకునే ఐటీ విభాగంలో కూడా అవుట్‌సోర్సింగ్ ద్వారానే భర్తీ చేస్తామని అంటున్నారు. సీజీజీ వారికి అప్పజెపుతున్నారు. దాని పర్యవసాన్ని అనుభవించాము. మీ ద్వారా దీన్ని మంత్రి గారికి పంపిస్తున్నాను. తెలంగాణ ఫేట్, ఐటీ సెక్టార్‌లో చూస్తుంటే, Maharashtra, Delhi, Karnataka, Tamilnadu and Kerala stand at the top. Telangana and Kerala are ranked at the bottom as per the data collected by the Career Assessment Company. The Telangana State has only 3.47% of the total job openings across the country. ఇది మన నిర్వాకం.

మేడమ్, ఇవ్వాళ సెర్ప్ గురించి కూడా మాట్లాడారు. దానికి ముఖ్యమంత్రి గారు ఛైర్మన్ మేడమ్. ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించినది కాదు. స్వయంగా దుబ్బాకలో ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. మీరు సభను తప్పుదోవ పట్టించేటట్టు మాట్లాడుతుంటే ఎలా? ఈరోజు బయటకి వెళ్తే గగ్గోలు పెడుతున్నారు. కేంద్రప్రభుత్వానికి సంబంధం లేదు, ముఖ్యమంత్రి గారు ఛైర్మన్ దీనికి, దుబ్బాకలోని బహిరంగసభలో, మిమ్మల్ని పర్మినెంట్ చేస్తాను, మీ ఉద్యోగాలకు భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. దానికి మీరు, కేంద్రప్రభుత్వంతో ముడిపెడతామంటే ఎలా? డీమ్యానిటైజేషన్ తరువాత 1.01 కోట్లు ఎంప్లాయిస్ అదనంగా ఈపీఎఫ్‌లో నమోదు చేసుకున్నారు. ఈ రకంగా కేంద్రంలో మానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో, సర్వీస్ సెక్టార్‌లో ఇన్ని రకాలుగా భర్తీ జరుగుతుంటే, దాన్ని సద్వినియోగం చేసుకోవలసిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుంది. Hardly, we are left with only one and half year. మీరు లక్షా పన్నెండు వేల పోస్టులలో పదహారు వేల నియామకపత్రాలు ఇచ్చారు. మిగిలినవి ఏ రకంగా భర్తీ చేస్తారు? శాఖల వారీగా దయచేసి వైట్‌పేపర్‌ను విడుదలచెయ్యండి. దానితో పాటు ఏ నెలలో ఎన్ని పోసులు భర్తీ

చేస్తారో క్యాలెండర్‌ను ఇవ్వండి. చిక్కడపల్లిలో అయిదు రూపాయల భోజనం కోసం వేల మంది క్యూలుకడుతున్నారు. వేల మంది ఊళ్ల నుండి వచ్చి హాస్టల్స్‌లో ఉంటూ లైబ్రరీలలో చదువుకుంటున్నారు. పరిస్థితి చాలా భయానకంగా ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా మనం ఉద్యమం చేశాము. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆవేదన పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఉంది. దీని మీద ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎంప్లాయ్‌మెంట్ పాలసీ ఏమైనా ప్రభుత్వం వద్ద ఉందా? మీరు ఉద్యోగాలివ్వలేకపోతున్నారు కనీసం నిరుద్యోగ భృతినైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? 2012 నుండీ ఇప్పటివరకూ డీఎస్సీ లేదు. నోటిఫికేషన్ వస్తుంది అనగానే ఊళ్ల నుండి పొలోమని వస్తున్నారు. హైదరాబాదులో ఉంటున్నారు, వేల రూపాయలు ఖర్చుపెడుతున్నారు, అప్పులు చేస్తున్నారు. వాళ్ల జీవితాలు భ్రష్టుపడుతున్నాయి. నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? స్థానిక పరిశ్రమలలో తెలంగాణ బిడ్డలకి ఉద్యోగాలివ్వడానికి చర్యలు తీసుకుంటున్నారా? మూతపడిన పరిశ్రమలను తెరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? గల్ఫ్‌లో 431 మంది ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత చనిపోయారు. దీని యొక్క సివియారిటీని ప్రభుత్వం గుమనించాలి. నిరుద్యోగ యువతలో తీవ్ర అసంతృప్తి వుంది. ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం, క్యాలెండర్‌ను ఇవ్వాలి. ఎప్పటిలోపు ఈ ఉద్యోగాలను భర్తీ చేస్తారు? వెయ్యి కోట్ల రూపాయలను ఎంబీసీలకు కేటాయించారు.

4.00 ప. ఎం.బి.సిలను ఎప్పటిలోగా గుర్తిస్తారు? గుర్తించిన వారికి ఎప్పటిలోగా ఉపాధిహామి కల్పిస్తారు? బి.సి, ఎస్.సి, ఎస్.టి కార్పోరేషన్‌లకు మార్జిన్ మనీ ఇవ్వకుండా వారు పెట్టుకున్న దరఖాస్తులన్నీ పెండింగులోనే ఉన్నాయి. వాటిని ఎప్పటిలోగా మంజూరు చేస్తారనేది స్పష్టంగా చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

**శ్రీ టి. రాంమోహన్ రెడ్డి:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేశారనేది మంత్రిగారు స్పష్టత ఇవ్వలేదు. కేవలం ఎంపిక ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు. అంటే అభ్యర్థులు డ్యూటీలో జాయిన్ అయ్యారా లేదంటే సెలక్షన్ ప్రాసెస్‌లో ఉన్నారా అనేది మంత్రిగారు క్లారిటీ ఇవ్వాలి. ఈ ప్రభుత్వం భర్తీ చేస్తామని చెప్పిన లక్షా 8వేల ఉద్యోగాలు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? గత మూడున్నర సంవత్సరాల కాలంలో ఎంతమంది ఉద్యోగులు రిటైర్ అయ్యారో వాటిని కూడా ఈ లక్షా 8వేల ఉద్యోగాల సంఖ్యలో కలుపుతారా లేదా అనేది కూడా మంత్రిగారు స్పష్టం చేయాలి. అదే విధంగా అన్ని యూనివర్సిటీల విద్యార్థుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకోగలిగామన్నది అందరికీ తెలుసు. కానీ ఏ ఒక్క యూనివర్సిటీలో కూడా ఒక్క ప్రొఫెసర్‌నైనా నియమించారా అనేది మంత్రిగారు స్పష్టం చేయాలి. ఇప్పుడు మెట్రోలాంటి సంస్థలు చాలా వస్తున్నాయి. అమెరికా దేశంలో కూడా ట్రంప్ అక్కడి స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఆలోచన చేస్తున్న తరుణంలో మన తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర స్థానికులకే ప్రైవేట్ సంస్థలలో కూడా ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచన ఏమైనా చేస్తున్నారా అనేది స్పష్టం చేయాలని కోరుతున్నాను.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, మంత్రిగారు కొన్ని విషయాలలో సరైన స్పష్టతనివ్వలేదు. ప్రధానంగా గ్రూప్ I,III, IVలకు నోటిఫికేషన్ ఎప్పుడు వేస్తారనేది స్పష్టతనివ్వాలి? అదే విధంగా సెర్ఫ్ ఉద్యోగుల గురించి కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. డిఎస్‌సి,1998 గురించి కూడా స్పష్టమైన సమాధానం చెప్పలేదు. డెయిలీవేజ్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోబాటు, ఎన్ఎమ్ఆర్, పార్ట్‌టైం ఉద్యోగులు కూడా చాలామంది ఉన్నారు. వీరి గురించి కూడా మంత్రిగారు స్పష్టతనివ్వాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, అంగన్‌వాడీ, ఆశావర్కర్ల జీతాలు పెంచినందుకు ముందుగా మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇది హానరోరియం మాత్రమే. వీళ్లను పర్మినెంట్ చేయలేదు. కేరళ రాష్ట్రంలో వీరికి మా ప్రభుత్వం రూ.12వేల జీతం ఇస్తున్నది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంటులో 2,600 మంది బేస్ క్యాంపులలో పి.జిలు చదువుకొని పనిచేస్తున్న గిరిజన యువతకు నెలకు రూ.6,700 మాత్రమే జీతం ఇస్తున్నారు. వీరి వేతనాలు పెంచుతారా లేదా అనేది స్పష్టతనివ్వాలి. అలాగే సెర్ప్‌లో పనిచేస్తున్న 4,500 మంది ఉద్యోగుల సమస్య పరిష్కారం చేస్తారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలి. అలాగే డిఎస్‌సి,1998లో క్వాలిఫై అయిన వారిని ఈ డిఎస్‌సిలో చేరుస్తున్నారా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలకు నా దగ్గరమొత్తం సమాచారం ఉన్నది, దానిని సభ్యులకు అందజేస్తానని చెప్పాను. కానీ నేను సమాధానాలు చెప్పిన వాటిని కూడా సభ్యులు రాసుకోకుండా మళ్లీ అవే ప్రశ్నలు అడుగుతున్నారు. టిఎస్‌పిఎస్‌సి 5,932, సింగరేణి 7,266, విద్యుత్ శాఖ 1,427, పోలీస్ శాఖ 12,152, డిఎస్‌సి 1,097 మొత్తం కలిపి ఇప్పటికే 27,874 మంది ఇప్పటికే రిక్రూట్ చేశాము. ఇంకా 35వేల మంది రకరకాల పరీక్షలు నిర్వహింపబడి వివిధ రకాల ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇవి కూడా మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పాను. రిక్రూట్‌మెంటుకు సంబంధించి వందల కేసులు వేసినప్పటికీ 73 నోటిఫికేషన్‌ల ద్వారా టిఎస్‌పిఎస్‌సి ముందుకు పోతున్నది. సభ్యులు ఆర్.కృష్ణయ్య గారు మాట్లాడుతూ సమగ్రమైన సమాధానం రాలేదని

అన్నారు. డిఎస్‌సిల విషయంలో వాస్తవంగా అన్నాము కానీ అన్నీ నార్మ్స్ ప్రకారంగా పూర్తి చేయబడ్డ పోస్టులను కూడా పర్మినెంట్ చేద్దామంటే ఎన్ని కేసులు వేశారో సభ్యులందరికీ తెలుసు.

4.10 మ. మీరు కోర్టుకు పోయి దాన్ని ఆపాలి, నిజాయితీ లేదని విమర్శించాలి, ప్రభుత్వాన్ని విమర్శించే కోణమే తప్ప నిరుద్యోగులకు లాభం జరిగే కోణం ఉన్నదా? 1998-2012 వరకు జరిగిన డిఎస్సీల విషయని ముఖ్యమంత్రి గారు కనీసం 20 సార్లు ఎ.జి గారిని, ఉప ముఖ్యమంత్రి గారిని పిలిపించి ఈ అంశంలో ఏమి చేద్దాము, ఏమైనా అవకాశాలు ఉన్నాయా అని చర్చించడం జరిగింది. ఇదీ మా నిజాయితీ.

మా ముఖ్యమంత్రి గారు, మా ప్రభుత్వం క్యాజువల్‌గా పని చేసేది కాదు. మాకు వేరొక వ్యాపకం లేదు. మాకు ఒకే యావ, ఒకే వ్యాపకం, ఒకే ధ్యాస. 24 గంటలపాటు తెలంగాణను ఏవిధంగా బాగు చేసుకోవాలనేదే మా ధ్యాస, ఆ యావ తప్ప మాకు వేరే ఆలోచన లేదు. ఆ కమిట్‌మెంట్, ఆ కన్విక్షన్, ఆ పట్టుదల లేకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించలేకపోయే వాళ్లము. కొత్తగా సాధించుకున్న ఈ రాష్ట్రంలో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయో, ఎలా ప్రగల్భాలు పలికారో, ఈ రాష్ట్రం ఉంటుందా, మళ్లీ మనం కలిసి పోదామని చీకటి ఒప్పందాలు చేసుకున్నారో, వాటన్నింటిని కూడా అధిగమించి ఈరోజు తెలంగాణలో గొప్ప పొలిటికల్ సిస్టమ్‌తో, ప్రజా పరిపాలన అందిస్తున్నది ఈ ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను.

మూడున్నర సంవత్సరాల కాలంలోనే గొప్ప గొప్ప పునాదులు వేసుకుని రాబోయే తరాలకు మంచి సంప్రదాయాలను, పద్ధతులను అందించిన ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారనే విషయాన్ని మర్చిపోవద్దు.

లక్ష్మణ్ గారు ఆజంజాహి మిల్లు మూత పడిందని మాట్లాడారు. గౌరవనీయులు వాజ్‌పేయి గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అరుణ్ శౌరి గారు కేంద్ర డిజిన్వెస్ట్‌మెంట్ మినిస్టర్‌గా పనిచేశారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వెనకటి తాతలు సంపాదించిన ఆస్తులను అమ్ముకుని బాగుపడిన ఆ కాలం ఎవరిదో ఒకసారి ఆలోచించండి. ఐడిపిఎల్ మూతపడిందెప్పుడు, అజాంజాహి మిల్లు మూత పడిందెప్పుడు, హెచ్ఎమ్‌టి బేరింగ్స్ మూత పడిందెప్పుడనే వివరాలను చదవాలా? విమర్శ కోసం కాదు కానీ ఆ కాలంలో అవన్నీ మూతపడ్డాయి.

మాకు చెడగొట్టే, పొడగొట్టే ఆలోచన ఉండదు. ప్రతి ఆలోచన ఏవిధంగా కొత్తగా సృష్టించుకోవాలా అని, ఏ విధంగా కొత్తగా ఉపాధి పెంచుకోవాలనే ఆలోచన మాకు ఉంటుంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ చర్యలు, నిర్ణయాల్లో తప్పులు జరిగితే సూచనలు అందిస్తే మార్చుకుని పాటించే ప్రయత్నం చేస్తాము. కాళ్లల్లో కట్టెబెట్టి అభాసుపాలు చేసే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, ఉద్యోగ కల్పన గురించి ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోసం యావత్ తెలంగాణ నిరుద్యోగ యువత శాసనసభ వైపు చూస్తున్నది. లక్షా 8వేల 132 ఖాళీలు ఉన్నాయని మంత్రి గారు 2014వ సంవత్సరంలో పేర్కొన్నారు. వాటిలో 18,874 ఖాళీలను భర్తీ చేయడానికి ప్రాసెస్ చేయగా, మిగిలిన 80 వేల ఉద్యోగాల నియామకం కోసం ప్రక్రియ కూడా ఆరంభించలేదు. మూడున్నర సంవత్సరాలుగా పదవి విరమణ వల్ల ఏర్పడిన ఉద్యోగాల గురించి మాట్లాడ్డం లేదు. ఉపాధ్యాయులకు సంబంధించి కానీ, సెర్ప్ ఉద్యోగులకు సంబంధించి కానీ, స్వయం ఉపాధి పథకాల గ్రౌండింగ్ గురించి కూడా మాట్లాడ్డం లేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష ధోరణి అని చెబుతున్నాను.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** జీవన్ రెడ్డి గారూ మీకు ప్రొటెస్ట్ కోసమే మైక్ ఇచ్చాను. మళ్లీ మీరు సబ్జెక్ట్‌లోకి వెళ్తున్నారు. అంశాలు రిపీట్ అవుతున్నాయి. ఇచ్చిన అవకాశాన్ని వృధా చేసుకుని మరల మైక్ అడుగుతారు. మాకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వడం లేదని అంటారు. అది సరైనది కాదు. ప్రొటెస్ట్ మాత్రమే చెప్పండి.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, నిరుద్యోగ యువతకు సంబంధించి ఉద్యోగావకాశాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! آپ کے ذریعہ منسٹر صاحب سے میرا ایک مطالبہ ہے کہ ریاست تلنگانہ کے وہ لوگ جو دیگر ممالک میں، جیسے گلف ممالک اور Saudia Arabia وغیرہ میں کام کرکے واپس آرہے ہیں، ان لوگوں کے روزگار کے بارے میں بھی آپ ان کو بلا کر بات کریں اور کچھ گنجائش نکالیں تاکہ وہ اپنی ریاست اور اپنے ملک میں آکر اپنے روزگار کو یقینی بنا سکیں۔ اس طرف بھی حکومت کو غور کرکے فیصلہ لینا چاہئے۔ شکریہ

**శ్రీ జి. కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, ఉద్యోగాలు వస్తాయనే ఆశతో గత మూడున్నర సంవత్సరాలుగా లక్షలాది మంది నిరుద్యోగులు ఆస్తులు అమ్ముకుని కోట్లాది రూపాయలు కోచింగ్ సెంటర్లలో ధారపోసి చితికిపోయారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ యువత తమకు ఉద్యోగాలు వస్తాయని నమ్మి త్యాగాలు చేసినప్పటికీ, వారికి నిరాశ, నిస్పృహలే మిగిలి పోయాయి. ఈ ప్రభుత్వం, ఈ మంత్రి గారు ఇచ్చిన ఉపన్యాసం రాజకీయ పరమైనదే తప్ప, వాస్తవంగా ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు, ఎప్పిడిస్తారనే విషయాన్ని చెప్పకుండా దాటవేసిన వైఖరికి నిరసనగా, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన తెలియజేస్తూ బిజెపి పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి.సభ్యులు వాకౌట్ చేశారు.)

**శ్రీ టి. హరీష్ రావు:-** మేడమ్ స్పీకర్, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తుంటే జాలేస్తోంది. వంద ఎలుకలు తిన్న పిల్లి శాఖాహారి అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులంతా రోడ్లపైకి వచ్చి ఆత్మ బలిదానాలు చేసుకుని కాంగ్రెస్ నాయకులను రాజీనామాలు చేయమంటే ఆంధ్ర నాయకుల పల్లకీలు మోసుకుంటూ రాజీనామాలు చేయకుండా ముఖం చాటేసిన వీరు విద్యార్థులపై ప్రేమ ఉన్నట్లుగా ఈ రోజు మాట్లాడుతున్నారు. ఆరోజు త్యాగాలు చేసింది మా రాజేందరన్న గారు, మేము, టిఆర్ఎస్ పార్టీ వాళ్లము.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో భర్తీ చేసినన్ని నియామకాలను కేవలం మేము ఈ మూడు సంవత్సరాల కాలంలోనే అంటే 27 వేలకు పైగా నియామకాలను చేపట్టాము. ప్రజలకు మాకు ఇచ్చిన 60 నెలల సమయంలో 40 నెలల సమయం అయిపోయింది. మాకు ఇంకా 20 నెలల సమయం ఉంది. విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారంగా ఖచ్చితంగా లక్షా 12 వేల ఉద్యోగాలను 100 శాతం ప్రభుత్వ రంగంలో పూర్తి చేస్తాము. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఈ సభ ద్వారా ప్రజలకు, విద్యార్థులకు చెబుతున్నాము.

సెర్ప్‌ని పట్టించుకోలేదని ఇంతకు ముందు సభ్యులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వి.ఎ.ఒలకు వేతనం పెంచుతామని జీ.ఓ ఇచ్చి కూడా 8 నెలలు అధికారంలో ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా మీరివ్వలేదు. వి.ఎ.ఓలకు రూ. 5000 వేతనం అమలు చేస్తున్నాము. సెర్ప్ ఉద్యోగులకు, ఉపాధి హామీ ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాము. అంగన్ వాడీలను మీరు రబ్బర్ బుల్లెట్లతో, వాటర్ గన్‌లతో కొడితే వారికి టీ, టిఫిన్ పెట్టి వేతనాలు పెంచిన ప్రభుత్వం మాది. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఆశా వర్కర్లకు అధిక వేతనం ఇచ్చి భరోసా ఇచ్చిన ప్రభుత్వం మాది.

కాంట్రాక్టు లెక్చరర్ల ను రెగ్యులరైజ్ చేస్తామని చెబితే కోర్టుకు పోయి మీరు అడ్డుపడినప్పటికీ వారికి వేతనం పెంచి సమాన వేతనం ఇచ్చిన ప్రభుత్వం మాది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో మీరు వెట్టి చాకిరి చేయించుకున్నారు. అప్పటి రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఎన్ని ఖాళీలు ఏర్పడినప్పటికీ భర్తీ చేయకుండా ఔట్ సోర్సింగ్ వాళ్లతో వెట్టి చాకిరి చేయించుకుంది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఔట్‌సోర్సింగ్ వారు దరఖాస్తు పెట్టకుండా, ధర్నాలు చేయకుండా, అడగకుండానే వారికి వేతనాలు పెంచిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను.

మునిసిపాలిటీల్లో, జిహెచ్ఎమ్‌సిలో పారిశుద్ధ్య కార్మికులకు ముఖ్యమంత్రి గారు వేతనాలు పెంచారు. హోమ్ గార్డులకు, అర్చకులకు, విద్యుత్ ఉద్యోగులకు వేతనాలు పెంచి ఈ రకంగా ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసుకునే క్రమంలో కొన్ని ప్రక్రియాలు ఉన్నాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఏ అడ్వకేట్స్ అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నాయకత్వంలో ముఠాగా ఏర్పడిందో అదే ముఠా, అదే మనుషులు ఉద్యోగ నియామాకాలపై హైకోర్టులో కేసులు వేశారు. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేసుల వేసిన వ్యక్తులే ఉద్యోగ నియామకాలపై హైకోర్టులో కేసులు వేశారు. ఒక పనిగా పెట్టుకొని, ఈ రాష్ట్రాన్ని బ్లేమ్ చేయాలని, ఉద్యోగ నియామకాలు జరగకపోతే మీకేదో పది ఓట్లు వస్తాయని రాజకీయ స్వార్థంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పని చేస్తున్నారు. మీరెన్ని కేసులు వేసినా నాలుగు రోజులు ఆలస్యం అవుతాయే కానీ మేమిచ్చిన మాటకు కట్టుబడి ఖచ్చితంగా లక్షా 12 వేల ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు అందిస్తాము.

ఉద్యోగాల విషయమై బిజెపి నాయకులు కూడా మాట్లాడుతున్నారు. దేశం మొత్తం 3.7 శాతం నిరుద్యోగ సమస్య ఉంటె తెలంగాణలో 2.71 శాతం నిరుద్యోగ సమస్య ఉందని మన రాష్ట్రం నుంచి కార్మిక శాఖ మంత్రిగా ఉన్న దత్తాత్రేయ గారే చెప్పారు. ప్రమోషన్ వస్తుందేమో అని అనుకుంటే మీరు ఆ దత్తాత్రేయ గారికి ఉన్న ఉద్యోగం తీసేసి, వారిని నిరుద్యోగిగా చేశారు. అది మీ ఇష్టం, మీ పార్టీకి సంబంధించింది. దేశంలో ఉండే నిరుద్యోగ సమస్య కన్నా మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తక్కువగా ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్పారనే విషయాన్ని లక్ష్మణ్ గారు గుర్తుంచుకుంటే మంచిది.

బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చెప్పారనే విషయాన్ని మా సభ్యులు కిషోర్ గారు కూడా చెప్పారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆ ఉద్యోగాలు ఎక్కడ పోయాయి. నరేంద్ర మోదీ గారు మూడున్నర సంవత్సరాల కాలంలో 3.5 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా? ఆ ఉద్యోగాల వివరాలు చెబుతారా మీరు.

ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామని, ఏ శాఖలో ఇంకా ఎన్ని ఉద్యోగాలు ఇవ్వబోతున్నామనే వివరాలను ఆర్థిక శాఖ మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. కానీ, మీరు ఒక అజెండా పెట్టుకుని వాకౌట్ చేయాలనే మనస్తత్వంతో సభకు వచ్చారు. మీరు ఈ రోజు ఎందుకు వాకౌట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తే మేమ ఏమైనా వద్దన్నామా? డీమానిటైజేషన్, జిఎస్‌టి పుణ్యాన దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగాలన్ని పోయి నిరుద్యోగం పెరుగుతోందని మీ బిజెపి కార్మిక శాఖ నాయకులు చెప్పడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

మీరు దేశంలో 3.5 కోట్ల ఉద్యోగాలిస్తామని కనీసం 3.5 లక్షల ఉద్యోగాలైన ఇచ్చారా నోట్ల రద్దు తరువాత దేశంలో లక్షలాది మంది ఉపాధి కోల్పోయారని బిజెపికి చెందిన మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి బ్రిజేష్ ఉపాధ్యాయ గారు 2017 మే లో జరిగిన విలేఖరుల సమావేశంలో చెప్పారు కదా. నోట్ల రద్దు తర్వాత దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బాగా తగ్గాయని కేంద్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి, మీ బిజెపి టాప్ 3 మెంబర్స్ కమిటిలో ఒకరైన యశ్వంత్ సిన్హాగారే చెప్పారు. మీరు తీసుకున్న నిర్ణయాల వల్ల విద్య, ఉద్యోగ అవకాశాలు తగ్గడంతోబాటుగా, కార్మికులకు నష్టం జరుగుతోందని చెప్పారు. మీ విధానాలు ఆవిధంగా ఉన్నాయి.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకువచ్చి అత్యధికంగా పరిశ్రమలను ఈ రాష్ట్రానికి ఆహ్వానించి, ప్రైవేట్ రంగంలో కూడా పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు మెరుగు చేయడానికి పనిచేసిన ప్రభుత్వం మా టిఆర్ఎస్ ప్రభుత్వం.

4.20 మ. మీరు బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు. మీరు ప్రజల దగ్గర, విద్యార్థుల దగ్గర ఇచ్చిన ఉపన్యాసాల్లో ఇంటికొక ఉద్యోగం ప్రభుత్వం ఇస్తుందని చెప్పిందని అన్నారు. ఎక్కడ ఉందో, మేము ఎక్కడ అన్నామో చూపించండని ఇంతకు ముందు లక్ష్మణ్ గారికి అంటే మాట దాటేసి వేరే ముచ్చట చెప్పారు. మా మేనిఫెస్టో ఇక్కడే ఉంది. మా మేనిఫెస్టోలో ఎక్కడ ఉందో చూపించండి. జాతీయ పార్టీలు బాధ్యతాయుతంగా పని చేయాలి తప్ప తాత్కాలిక ప్రయోజనాల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులతో చెలగాటమాడడం మంచిది కాదని మేము హితవు పలుకుతున్నాము. ఎప్పుడైనా మీరు చేశారా, పదేళ్లలో మీరు ఏం చేశారు? చంద్రబాబు నాయుడు గారి గురించి నేను ఇప్పుడు చెప్పడం లేదు. ఎందుకంటే ఇప్పుడు ఆ పార్టీ లేదు. వాళ్లొక . . . .

(మేము ఉన్నామని సభ్యులు వెంకట వీరయ్య గారు అన్నారు.)

మీరు ఉన్నారా, మీ పార్టీ ఉందా? చంద్రబాబు నాయుడు గారు మనసులో మాట అని ఒక పుస్తకం వ్రాశారు. ఆ పుస్తకంలో వ్రాసిన మాట ఏమిటంటే, ఉద్యోగాల నియామకం చేయొద్దు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం వృథా, ప్రభుత్వ ఉద్యోగమనేది శాశ్వతం, భద్రం అనే భావనతో ఉద్యోగులు పని చేయకుండా ఉన్నారు. ఉద్యోగుల జీత భత్యాలు, పెన్షన్ల వలన ప్రభుత్వం అప్పుల ఊబిలో చిక్కుకుపోతుంది. ఇప్పటికే లక్షమంది ఉద్యోగులు అదనంగా ఉన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా కాంట్రాక్ట్ పద్ధతికి మారడం వలన ఖర్చులు తగ్గుతాయి, ఈ విధంగా వాళ్లనాయకుడు మనసులో మాట పుస్తకంలో వ్రాసారు. వాళ్లేమో ఈరోజు ఉద్యోగాలు ఇవ్వమని మాట్లాడుతున్నారు. బాబు వస్తాడు, జాబు ఇస్తాడు అని వాళ్ల వాళ్ల మ్యానిఫెస్టోలో పెట్టారు. ఇంటికొక ఉద్యోగమని టి.ఆర్.ఎస్. పార్టీ చెప్పలేదు. మా నాయకుడు కే.సి.ఆర్. గారు చెప్పింది తప్పకుండా చేసి చూపే నాయకుడు తప్ప మేము మీలాగా ఓట్ల కోసం పూటకోమాటనో, ఓట్ల ముందు ఒకమాట, ఓట్ల తరువాత ఒకమాట చెప్పము. ఇదే కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి చెప్పారు. మీరు ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టో ప్రకారం ఒకటున్నా అమలు చేశారా అని నేను కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నాను. మేము మా మేనిఫెస్టోలో పెట్టిన దానిని 90 శాతం అమలు చేశాము. ఇంకా 20 నెలల సమయం ఉంది, మిగతావి కూడా అమలు చేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము. ఒకటి కూడా అమలు చేయని ఈ పార్టీ, మేము అనని మాటను అన్నట్టుగా ప్రజల్ని, విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నానికి దయచేసి పాల్పడొద్దు, మేము తప్పకుండా బాధ్యతాయుతంగా ఉన్నాము. మేము ఉద్యమాలు చేసి, త్యాగాలు చేసి వచ్చాము. ఇంతకు ముందు ఒక నాయకుడు వాకౌట్ చేసేప్పుడు త్యాగాల గురించి మాట్లాడాడు. రాజీనామా చేద్దామంటే ఉన్న ఒక్క ఎం.ఎల్.ఏ.ను ముందుకు నూకి ఆయన మాత్రం రాజీనామా చేయకుండా ఉన్నాడు. ఆయన ఈరోజు త్యాగాల గురించి మాట్లాడుతున్నాడు. త్యాగాలు చేద్దామంటే వెనుకడుగు వేసే నాయకుడు కూడా త్యాగాల గురించి మాట్లాడితే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము.

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య:-** అధ్యక్షా, మేము మాట్లాడక ముందే వారు చెప్పారు. ముందుగా హరీష్‌రావు గారు చంద్రబాబు నాయుడు గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ ఉంటుందా, లేక రేపు ఎవరితో పొత్తు పెట్టుకుంటుందా, ఏం జరుగుతుంది, పార్టీ లేకపోతేనే ఎందుకు జాయిన్ చేసుకుంటున్నారు, ఎందుకు రమ్మంటున్నారు, ఈ అసంబద్ధమైన మాటలు సబబు కాదు. దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అది మంచి పద్ధతి కూడా కాదు. నేను నిరసన చెప్పక ముందే ఆ రకంగా మంచిది కాదు. చంద్రబాబు నాయుడు గారి మనసులో మాట కాదు, హరీష్ రావు గారి మనసులో ఉన్న మాటను వారి పేరు చెప్పి మాట్లాడారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. రెండవది 1,14,000 ఉద్యోగాలు ఉన్నాయని ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయనందుకు, రిటైర్‌మెంట్ వేకెన్సీలు 2లక్షలు ఉన్నాయని ప్రకటించి ఆ నియామకాలకు సరైన చర్య చేపట్టనందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, ఉద్యోగ నియామకాలు చేస్తామని భరోసా ఇవ్వనందుకు సి.పి.ఎమ్. పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(సి.పి.ఎమ్. పార్టీ సభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు.)

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, ఈరోజు పని గట్టుకుని వారికి ఏ సమస్యా లేదు, నిజాయితీ గాని, చిత్తుశుద్ధి గాని లేదు. ఉద్యమ సందర్భంలో నేను తెలంగాణ మట్టి బిడ్డను, నాకు ఉన్న తపన కాంగ్రెస్ పార్టీ నాయకులకో, తెలుగుదేశం పార్టీ నాయకులకో ఉంటుందా అని కే.సి.ఆర్. గారు అన్నారు. ఈరోజు కూడా నిరుద్యోగ యువకుల పట్ల, విద్యార్థుల పట్ల, ప్రజల పట్ల కే.సి.ఆర్. గారికి ఉండే కమిట్‌మెంట్ తెలుగుదేశం పార్టీకి గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ, బి.జె.పి. పార్టీకి గానీ ఉండదనే విషయం ప్రజలందరికీ కూడా తెలుసు. వందకు వంద శాతం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఉద్యోగాన్ని కూడా ఖాళీగా ఉంచకుండా భర్తీ చేసే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదే అని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే సభలో చెప్పారు. తప్పకుండా ఆ పని చేస్తాము. తెలంగాణ గడ్డ మీద ఈ రెండు పార్టీల భవిష్యత్తు శూన్యమైపోయింది. ఈరోజు అంధకారమైపోయింది. కాబట్టి, ఏదో ఒక సమస్య మీద రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం భాగంగా అవాస్తవాల మీద బ్రతికే దుర్మార్గమైన చర్యలకు ఒడిగడుతున్నారే తప్ప వాస్తవాలు లేవు. 2014 సంవత్సరంలో ఆ రెండు పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పారు. వీళ్లు ఎన్ని నక్కజిత్తులకు పాల్పడినా, ఎన్ని కుట్రలు పన్నినా, ఎంత రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా, ఎన్ని అవాస్తవాలకు పాల్పడ్డా, ఎన్ని రకాల వాళ్ల భవిష్యత్తు శూన్యం కాక తప్పదు. రైతాంగ సమస్య కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు అన్నింటిని పరిష్కరించి తెలంగాణ ప్రజల హృదయాల్లో రాష్ట్ర ప్రభుత్వం చోటు ఏ విధంగా సంపాదించుకుందో అదే విధంగా నిరుద్యోగ సమస్యను కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుంది. అంతే కాకుండా వాళ్ల హృదయాలను కూడా దోచుకుంటుందని మనవి చేస్తున్నాను.

చివరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కాలంలో బంగారు తెలంగాణ సాధనకై ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పని చేశామో అదే కమిట్‌మెంట్‌తో పని చేసి తెలంగాణను ముందుకు తీసుకుపోతామని సభకు తెలియజేస్తున్నాను.

MADAM DEPUTY SPEAKER:- Short discussion is over. Now Government Bills.

## ప్రభుత్వ బిల్లులు

### తెలంగాణ విలువ ఆధారిత (సవరణ) బిల్లు, 2017

(ఎల్.ఎ.బిల్లు నెం.10/2017) (ఆమోదించబడినది)

MADAM DEPUTY SPEAKER:-

I request the Hon'ble Chief Minister to move the Motion for taking into consideration the Telangana Value Added Tax (Amendment) Bill, 2017 ( L.A.Bill No.10 of 2017)

SRI KADIYAM SRIHARI:- (DEPUTY CHIEF MINISTER) (DEPUTIZING HON'BLE CHIEF MINISTER):- Madam, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2017 ( L.A.Bill No.10 of 2017) be taken into consideration."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. I request the Deputy Chief Minister to explain the salient features of the Bill.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, ప్రస్తుతం మన రాష్ట్రంలో తెలంగాణ వాల్యు యాడెడ్ ట్యాక్స్ 2005 అమలులో ఉంది. దీనికి ఒక సవరణ చేస్తున్నాము. ఆ సవరణ ఏమిటంటే డీలర్స్ రిటర్న్స్ ఫైల్ చేసినప్పుడు ఆ రిటర్న్స్‌ను వెరిఫై చేయడానికి నాలుగు సంవత్సరాలు వెనుకకు వెళ్లి అంటే ఇప్పుడు మనం 2017 సంవత్సరంలో ఉన్నాము, 2013 సంవత్సరం వరకు వెనుకకు వెళ్లి వాళ్ల రిటర్న్స్‌ను వెరిఫై చేసే అవకాశం, ఎక్కడైనా తప్పులు దొర్లితే వాటిని సరి చేసుకునే అవకాశం డిపార్ట్‌మెంటుకు ఉంది. ఐతే ఆ నాలుగు సంవత్సరాల కాల పరిమితికి బదులుగా 6 సంవత్సరాలు వెనుకకు వెళ్లే అవకాశం . ..... అంటే ఇప్పుడు 2017 సంవత్సరంలో ఉన్నాము, 2011 సంవత్సరం వరకు వెనుకకు వెళ్లి వాళ్ల రిటర్న్స్‌ను చెక్ చేసే అవకాశం, ఎక్కడైనా ట్యాక్స్ ఎవేషన్ ఉన్నా అసెస్ చేసి, తప్పులు జరిగినా వాటిని వెరిఫై చేసుకుని, పొరపాట్లను సరి చేసుకుని అదనపు ఆదాయాన్ని కలెక్ట్ చేసుకునే విధంగా ఈ సవరణను తీసుకువచ్చాము. దీనిని ఆమోదించాల్సిందిగా సభను కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER:- Now the question is:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2017 ( L.A.Bill No.10 of 2017), be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY SPEAKER:- I shall now put the Clauses to vote.

There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI KADIYAM SRIHARI: (DEPUTY CHIEF MINISTER) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Madam Deputy Speaker, I beg to move:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2017 ( L.A.Bill No.10 of 2017) be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

**తెలంగాణ విలువ ఆధారిత**
**(రెండవ సవరణ) బిల్లు, 2017**
**(ఎల్.ఎ.బిల్లు నెం.11/2017)(ఆమోదించబడినది)**

MADAM DEPUTY SPEAKER:- I request the Hon'ble Chief Minister to move the motion for taking into consideration the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017 (L.A.Bill No.11 of 2017)

SRI KADIYAM SRIHARI:- (DEPUTY CHIEF MINISTER) (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Madam, I beg to move:

"That the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017 ( L.A.Bill No.11 of 2017) be taken into consideration."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. I request the Deputy Chief Minister to explain the salient features of the Bill.

4.30 సా.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ వ్యాల్యు యాడెడ్ ట్యాక్స్ బిల్లు 2005కి చిన్న సవరణ చేస్తున్నాము. ప్రభుత్వం కొత్తగా 11 Micro beverage కోసం లైసెన్స్‌లు ఇచ్చింది. Micro beverage వారు డ్రాట్ బీర్‌ని తయారు చేసి అమ్ముతున్నారు. మన ప్రభుత్వం రూపొందించుకున్న తెలంగాణ వ్యాల్యు యాడెడ్ ట్యాక్స్‌లో బాటిల్ బీర్ వుంది కానీ, డ్రాట్ బీర్ లేదు. కనుక షెడ్యూల్డ్ 6లో ఈ డ్రాట్ బీర్ అనే పదాన్ని incorporate చేసేందుకు ఈ సవరణ తీసుకువచ్చాము. కనుక సభ దీనిని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఎస్.ఏ సంపత్ కుమార్:–** అధ్యక్షా, వ్యాల్యు యాడెడ్ ట్యాక్స్ కోసం అమెండ్‌మెంట్ చేస్తున్న దానిని కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తిగా మద్దతు తెలియజేస్తూ, స్వాగతిస్తున్నాము. కాని ఇందులో రెండు సూచనలు చేయదలచుకున్నాము. So-called businessmenలు పెట్టుకునే యూనిట్స్ డ్రాట్ బీరు మానుఫాక్చరింగ్ 72 గంటలపాటు లైఫ్ వుండే డ్రాట్ బీర్‌ను తయారు చేస్తారన్నారు. బాటిల్ బీర్‌కు వంద రోజులు గడువు వుంటుంది. కాని డ్రాట్ బీర్ activity ఈ మధ్య కాలంలో ప్రారంభమైన మాట వాస్తవమే అయినా, గత రెండు సంవత్సరాల నుంచి కూడా కొన్ని నడుస్తున్నాయి. As on day, may be 11 units in the State. రెండు సంవత్సరాల నుంచి వారు ఏ రకంగా ట్యాక్స్‌ను కట్టారా లేదా? ఒకవేళ వాళ్లు ట్యాక్స్ కడితే 50–70 శాతం కట్టారా, యాక్ట్ 2005 అమలైందా, లేక 2017 అమలైందా అనే విషయాలపై క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

డ్రాట్ బీర్ యూనిట్స్‌ను పెట్టి సప్లై చేస్తున్న వారందరూ ధనికులే. కనుక వాటిని ఇంకా పెంచినా ఇబ్బంది లేదు, ఎందుకంటే ధనికులే దానిని కొంటారు. అదేవిధంగా పేదవాళ్లు కూలి చేసుకుని కొనుక్కునే చీప్ లిక్కర్ ధరను తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? ఎందుకంటే, కూలివాడు కష్టపడి సంపాదించుకున్న డబ్బు దీనికే పోతోంది. ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా Excise & Prohibition Department is taking-up this issue. మనం ఒకవైపు మద్యపానాన్ని ప్రోత్సహిస్తూ, ఒకవైపు నిషేధం అంటున్నాము. కనుక మనకు వచ్చే ఆర్థిక వనరులు పెంచుకోవడానికి ingredient గా వాడుకుంటూ, ఆదాయ వనరుగా చూస్తున్నాము. కనుక చీప్ లిక్కర్ ధరలను తగ్గిస్తే పేదలకు ఇబ్బంది లేకుండా, వారిపై భారం పడకుండా వుండే అవకాశం వుంది. కనుక అన్ని విషయాలను క్లారిఫై చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జి. కిషన్‌రెడ్డి:–** అధ్యక్షా, ఇదే శాసన సభలో గౌరవ హోం శాఖామాత్యులు జూదం విషయాల గురించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ రమ్మీని బ్యాన్ చేసుకోవాలని, ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులను కొల్లగొట్టే విధంగా జూదము వుండకూడదని, బిల్లు తెస్తే ఏకగ్రీవంగా అందరం సపోర్ట్ చేసి ఆ బిల్లును పాస్ చేశాము. అయితే, మద్యం ద్వారా ప్రజల ఆర్థిక స్థితిగతుల్ని కొల్లగొడుతున్నామా, లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే, ఈ విధంగా చేయడం వల్ల ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నామా లేదా, ఈ విషయాలను ప్రభుత్వం ఆలోచిస్తున్నదా లేదా? ప్రభుత్వానికి కుల్లా బీరు కావాలని, గ్లాసుల్లో బీర్ త్రాగుతామని ప్రజలు ఎవరైనా దరఖాస్తు పెట్టుకున్నారా? ఎందుకు ఈ రోజు బాటిల్‌లో కాకుండా కుల్లా బీర్‌ను తయారు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. పబ్‌లు కావాలని ప్రజలు ఎవరైనా దరఖాస్తు పెట్టుకున్నారా, ఎందుకు పబ్‌లకు పర్మిషన్ ఇస్తున్నారు.

గతంలో వైన్ షాపుల సమయం ఉ.10.00 నుంచి రా.10.00 వరకు వున్న దానిని, ఇప్పుడు వైన్‌షాపుల, బార్ల యొక్క సమయాన్ని పెంచుకునేందుకు జీ.ఓ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది.

(కొంతమంది టి.ఆర్.ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

కుల్లా బీరుకు ప్రభుత్వం పర్మిషన్ తీసుకుంటున్నది. ఈరోజు రాష్ట్ర ఆదాయం రూ.68వేల కోట్లు వుంటే, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌నుంచి, రూ.21కోట్లు వస్తుందని అంచనా వేసినట్లు ఆర్థిక శాఖ మంత్రి గారు గత బడ్జెట్‌లో చెప్పారు. నేను పుస్తకంలో వున్న దానిని చెబుతున్నాను. దీనిని నేను వ్రాయలేదు. తప్పు వుంటే, ఆర్థిక శాఖ మంత్రి గారిది, నా తప్పు కాదు. మద్యనిషేధ శాఖను తీసివేసి, మద్య ప్రోత్సాహక శాఖ అని పేరు పెట్టండి. ఎందుకంటే, ప్రభుత్వం మద్యాన్ని ప్రోత్సహిస్తున్నదా లేక నిషేదిస్తున్నదా? కనీసం ఆ పదమైనా దీనిలో నుంచి తీసివేసి చట్టం చేయండి. మద్యనిషేదం శాఖ పదాన్ని తొలగిస్తున్నామని, ఎందుకంటే, ప్రభుత్వం ఏ రకంగానూ మద్యనిషేదం కోసం ప్రయత్నించకుండా, మద్యాన్ని ప్రోత్సహిస్తూ, కుల్లా బీరును తయారు చేయడం కోసం బెవరీస్‌కు పర్మిషన్ ఇస్తున్నారనే విధంగా పెట్టుకోండి. మద్యనిషేధ శాఖను పెట్టినప్పటికీ, ఒక శాతం మద్య నియంత్రణ కోసం కూడా ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వం ఏ రకమైన ప్రయత్నం చేయకుండా, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదనే విధంగా చేస్తున్నారు.

(కొంతమంది టి.ఆర్.ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

నేను తెలంగాణ శాసనసభ్యుణ్ణి, తెలంగాణ అసెంబ్లీ గురించి మాట్లాడాలి. నేను తెలంగాణలో గెలిచాను. ఈ రోజు తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారు. మద్యం వల్ల అనేక రకాల ప్రమాదాలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి, అనేక రకాలుగా ప్రజలు ఇబ్బందులుకు గురౌతున్నారు.

(మైక్ కట్ చేయబడింది.)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** ఇది చిన్న అమెండ్‌మెంట్ బిల్లు. దీని తరువాత ఎక్సైజ్ బిల్లు కూడా వుంది. మీరు అన్నీ కలిపి మాట్లాడుతున్నారు. వ్యాల్యు యాడెడ్ (సెకండ్ అమెండ్‌మెంట్) బిల్లు మాత్రమే, ఆ విషయాలను మరల మీరు మాట్లాడండి.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–**అధ్యక్షా, ప్రజల్లోకి కుల్లా బీరును తీసుకువచ్చి, దానికి పన్ను వేసుకునే విధంగా ఈ శాసనసభ ఆమోదం పొందుతున్నందున మాట్లాడాల్సిన పరిస్థితి వుంది, లేకపోతే నేను మాట్లాడేవాడిని కాదు. ప్రజలకు అందుబాటులోకి ఒక కొత్త వస్తువుని తీసుకువస్తున్నారు. బీరు, బ్రాంది వంటివి సీసాల్లో సరిపోక, కుల్లా నల్లాల ద్వారా, ట్యాంకుల ద్వారా, పెద్దపెద్ద డబ్బాల ద్వారా బీర్‌ను పబ్‌లల్లో సరఫరా చేసి యువతను ఏమి చేయాలనుకుంటున్నారు? యువశక్తి నిర్వీర్యం అయిపోతే, ఏ విధంగా బంగారు తెలంగాణ సాధిస్తామని అడుగుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, సభ్యులు కిషన్‌రెడ్డి గారు బిల్లుపై మాట్లాడడం లేదు. బిల్లుకు సంబంధించిన విషయాలపై మాట్లాడడం లేదు. Mr. Kishan Reddy Garu, you are talking entirely different subject. The content is different and your speech is totally different. కేంద్రంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వున్నప్పటికీ, ప్రభుత్వాలు నడవడానికి, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు, రెవెన్యూ సోర్స్‌లను వెతుక్కుంటాయి. మన రాష్ట్రమే కాదు, అన్ని రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి వుంటుంది. అది బి.జె.పి పార్టీ పాలిత రాష్ట్రాలు, కాంగ్రెస్‌పార్టీ పాలిత రాష్ట్రాలు లేదా ప్రాంతీయ పార్టీ పాలిత రాష్ట్రాలు, ట్యాక్స్ కలెక్షన్ లేకుండా మనుగడ సాధించలేవు. ఈ రోజు దేశంలో జి.ఎస్.టిని 1-7-2017 నుంచి అమలులోకి తెచ్చుకున్నాము. One nation, one tax అనే నినాదం ఇచ్చాము. అంటే, దానిలోకి అన్ని ట్యాక్స్‌లు రావాలి, ఇంకా రావడం లేదు, అన్ని విషయాల్లో స్పష్టత కొరవడిందని అందరం అనుకుంటున్నాము. This amendment is a very limited one. Liquor for human consumption, petroleum products జి.ఎస్.టిలో లేవు, వాటిని Constitutional amendment 101 ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో, షెడ్యూల్ 6లో అన్నీ వున్నాయి. కనుక వ్యాట్‌కి సంబంధించిన అంశం వచ్చినప్పుడు, గూడ్స్‌ను చేర్చుకోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, అమెండ్‌మెంట్ చేయాల్సిన అవసరం వస్తుంది. ఇంతవరకు బాటిల్ బీర్ మాత్రమే సేల్‌లో వుంది.

4.40 సా.

డ్రాట్ బీర్ కొత్తగా వచ్చింది. ఈ డ్రాట్ బీర్ వ్యాట్‌లో షెడ్యూల్ 6లో ఇన్‌కార్పొరేట్ లేదు. వాళ్లు ఆల్‌రెడీ లైసెన్స్ పొంది ఉన్నారు కాబట్టి వాళ్లు ఫ్రీగా వ్యాపారం చేసుకోకుండా, ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టాలి. వారిని వ్యాట్ పరిధిలోకి తీసుకోవాలని మాత్రమే ఈ అమెండ్‌మెంట్ తీసుకొచ్చాము. బాటిల్ బీర్ మీద 70 శాతం ట్యాక్స్ ఉన్నది. డ్రాట్ బీర్ మీద 70 శాతం ట్యాక్స్ విధించే విధంగా షెడ్యూల్ 6లో డ్రాట్ బీర్‌ను ఇంక్లూడ్ చేస్తూ ఈ అమెండ్‌మెంట్ తెచ్చాము. ఇందులో సీరియస్‌గా చర్చించే అంశాలు ఏవి లేవు. దీన్ని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ టి.జీవన్‌రెడ్డి:–** అధ్యక్షా, ఆబ్కారీ శాఖ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదాయం జి.ఎస్.టి. పరిధిలో లేదు కాబట్టి అమెండ్‌మెంట్ తీసుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. వాస్తవమే. ప్రభుత్వం దీన్ని జి.ఎస్‌టి పరిధిలో చేరిస్తే అయిపోతుంది కదా, జిఎస్‌టిలో మ్యాగ్జిమమ్ సీల్ 28 శాతం ఉన్నది. ఇక్కడ మీకు 70 శాతం వస్తున్నది.

28 శాతం ప్రతిపాదించడానికి అవకాశం ఉండగా, రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకు మద్యపానాన్ని ప్రోత్సహిస్తామనే విధంగా మంత్రి గారు పేర్కొనడం ఆశ్చర్యం కలుగుతుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుకు రెవెన్యూ పెంపొందించుకోవాలి. రెవెన్యూ పెంపొందించుకోవడంలో భాగంగా మద్యపానాన్ని ప్రోత్సహించే విధంగా ఈ పన్ను విధానాన్ని చేర్చడం జరుగుతుందని గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు పేర్కొన్నారు. ఇది జిఎస్‌టిలో లేదు కాబట్టి మేము వ్యాట్‌కు అమెండ్‌మెంట్ తీసుకొస్తున్నామని అంటున్నారు. గౌరవ ఉపముఖ్యమంత్రిగారికి చెప్పేదేమంటే, దయచేసి ఈ ఎక్సైజ్‌ను జిఎస్‌టి పరిధిలో చేర్చండి. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మీకు మద్ధతు తెలుపుతుంది. ఇది పూర్తిగా రాష్ట్రప్రభుత్వంలోని అంశము. దీనికి సంబంధించి మార్పులు తీసుకొని రండి. సామాన్యుల మీద భారం వేయకండి. 2014-2015 సంవత్సరంలో 21వేల కోట్ల పన్ను అంటే దాదాపు రూ.300కోట్ల రెవెన్యూను మీరు పెంపొందించారు. ఈ భారం అంతా ఎవరి మీద పడుతున్నది. మీరు ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని పేర్కొంటూ ఆ సంక్షేమ కార్యక్రమాల అమలుకు కావల్సిన రెవెన్యూ జనరేషన్ కొరకు అదే సామాన్యుల వద్ద పన్ను వసూలు చేస్తున్నారు. ఈ రోజు 21000కోట్ల పన్ను అంటే, మొత్తం కలిపితే నలభైరెండు వేల కోట్లు అవుతుంది. మధ్యదళారీలకు రూ.10 వేల కోట్లు పోతుంది. మొత్తం రూ.50 వేల కోట్లు ఆబ్కారీ శాఖ పేరు మీద మీరు సామాన్యులపైన భారం వేస్తున్నారంటే ఇది సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకేనా అని మీ ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** కాంగ్రెస్ ఉపనాయకులు జీవన్‌రెడ్డి గారు చాలా ముఖ్యమైన స్టేట్‌మెంట్ చేశారు. అది జీవన్‌రెడ్డిగారి వ్యక్తిగత అభిప్రాయమో లేక కాంగ్రెస్ పార్టీ అభిప్రాయమో నాకు కొంచెం సందేహంగా ఉంది. ఆ విషయం చెప్పాలి. ఈ రోజు అల్కహాలిక్ ప్రొడక్ట్స్, పెట్రోలియం ప్రొడక్ట్స్ జిఎస్‌టి పరిధిలో లేవు. అవి స్టేట్స్‌కు సంబంధించిన వ్యాట్‌లో ఉన్నాయి కాబట్టి అవి స్టేట్ పరిధిలో ఎందుకు ఉండాలి. వాటిని జిఎస్‌టిలోకి తీసుకెళితే బాగుంటుందని ఒక మాట అన్నారు. ఆల్కహాలిక్ లిక్కర్‌ను, పెట్రోలియం ప్రొడక్ట్‌లను మనం హ్యూమన్ కన్జంప్షన్ కోసం ఉపయోగిస్తున్నాము. ఈ రెండింటికి సంబంధించిన ట్యాక్స్‌లను జిఎస్‌టి పరిధిలోకి తీసుకొని వెళితే రాష్ట్రప్రభుత్వాలకు ఆదాయ వనరులు ఉండవు. మీ కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో చేస్తున్న పని అదేనా, కర్ణాటక కాంగ్రెస్ దీనికి ఒప్పుకుంటుందా, ఇది జాతీయ విధానమా, జీవన్‌రెడ్డి విధానమా, ఏ విధానమో నాకు అర్థం కావడం లేదు. జాతీయ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, జాతీయ పార్టీలని చెప్పుకునే భారతీయ జనతా పార్టీలకు దేశంలో ఒక విధానం, మీ పాలిత రాష్ట్రంలో ఒక విధానం, తెలంగాణకు వచ్చే వరకు ఒక విధానం ఉంటుందా, అందుకే కదా మీకు ఆ పరిస్థితి వస్తున్నది.

**శ్రీ టి.జీవన్‌రెడ్డి:-** ఈ రోజు మాది జాతీయ పార్టీ అయినప్పటికీ రాష్ట్రాల్లో ఉన్న స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పార్టీ యొక్క విధివిధానాలను రూపొందించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే ప్రవేశపెట్టడం జరిగింది. జాతీయ పార్టీ అయినప్పటికీ, ప్రాంతాలకు పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న టిఆర్ఎస్ పార్టీ, పేదలపక్షాన నిలబడుతుందని చెప్పుకునే పార్టీలైనా, మీరు ఈ రోజు ఏమి చేస్తున్నారు, ఆ పేద ప్రజలపై ఆర్థికంగా భారం మోపే విధంగా మీ సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకు రెవెన్యూ జనరేషన్ అనే నెపంతో సామాన్య ప్రజానికంపై 50 వేలకోట్లు భారం వేస్తున్నారు.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, వారు చాలా తప్పుగా మాట్లాడుతున్నారు. ఒక్క విషయం వినండి. వింటే మీకు అర్థమవుతుంది. జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థిక మంత్రులు ఒక అభ్యర్థన చేశారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వారు చేసిన అభ్యర్థన ఏమంటే, ఆల్కహాలిక్ ప్రొడక్ట్స్‌ను జిఎస్‌టి పరిధిలోకి తీసుకొని రావద్దని చెప్పారు. జీవన్‌రెడ్డిగారు మాదే విధానం, నేను చెప్పిందే కాంగ్రెస్ పార్టీ వింటుంది అంటే నేను చెప్పేది ఏమి లేదు. ఇది చిన్న సవరణ, ఆల్‌రడీ హ్యూమన్ కన్జంప్షన్‌కు ఉపయోగించే ఆల్కహాలిక్ ప్రొడక్ట్స్ మీద 70శాతం వ్యాట్ వేస్తున్నాము. కొత్తగా డ్రాట్ బీర్ అనే ప్రొడక్ట్ వచ్చింది. ఆ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి వస్తున్నది. 11కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చాము. దానిపై ట్యాక్స్ వేయడానికి చిన్న సవరణ తీసుకొచ్చాము. అంతకు మించి దీంట్లో ఎక్కువగా చర్చించాల్సిన అంశాలు లేవని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ బిల్‌ను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017" be taken into consideration.

(pause)

The motion was adopted and the Bill was considered.

**<u>Clauses-2 to 7, Clause-1, Enacting Formula & Long Title:</u>**

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That Clauses- 2 to 7, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(pause)

The motion was adopted and Clauses-2 to 7, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER), (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER ):- Madam, , I beg to move:

"That the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017" be passed.

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017" be passed.

(pause)

The motion was carried and the Bill was passed.

## తెలంగాణ అబ్కారీ (సవరణ) బిల్లు

**(ఎల్.ఎ.బిల్లు నెం.16/2017) (ఆమోదించబడినది)**

MADAM DEPUTY SPEAKER:- I request the Hon'ble Minister for Excise and Prohibition to move the motion for taking into consideration the Telangana Excise (Amendment) Bill, 2017 (L.A.Bill No.16 of 2017)

SRI T. PADMA RAO:- ( MINISTER FOR EXCISE AND PROHIBITION): Madam, I beg to move:

"That the Telangana Excise (Amendment) Bill, 2017 (L.A.Bill No.16 of 2017) be taken into consideration".

MADAM DEPUTY SPEAKER:- Motion moved.

I request the Minister for Excise and Prohibition to explain the salient features of the Bill.

**శ్రీ టి.పద్మారావుః-**అధ్యక్షా, రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ఫలితంగా మద్యనిషేదం మరియు ఆబ్కారీ శాఖ పరిపాలన విభాగాలను పునర్నిర్మించుట, అధికారులను తిరిగి వినియోగించుట, అధికారిక పదవులను తిరిగి సూచించవలసిన అవసరం ఏర్పడినది. మద్యనిషేదం అబ్కారీ సూపరింటెండెట్ పదవులు పరిమిత సంఖ్యలో ఉండేందుకు, రెవెన్యూ ఉన్న ప్రాంతంతో కొన్ని అత్యవసరమైన చట్టపరమైన పనులను నిర్వర్తించుటలో ఆ పదవి ప్రమేయం ఉందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఉపయోగించుకునే సిబ్బందిని గరిష్టంగా వినియోగించుకొనుటకు, కొత్తగా ఏర్పాటు చేయబడిన జిల్లాల్లోని కొన్ని విభాగాల్లో వివిధ క్యాడర్లలో సాధారణ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో మద్య నిషేదం మరియు అబ్కారీ సూపరింటెండెంట్స్ సంఖ్య 26. అనగా క్షేత్ర స్థాయిలో 24, మిగిలినవి రెండు రాష్ట్ర టాస్క్ ఫోర్స్‌లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర బివరేజేస్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో ప్రస్తుతమున్న మూడు పదవులను విలీనం చేయడం ద్వారా క్యాడర్ సంఖ్య 29కి పెరుగుతుంది.

**4.50 సా.** ప్రస్తుతం అవసరమున్నవి 34. ప్రస్తుతమున్న మద్యనిషేద మరియు ఆబ్కారి సూపరింటెండెంట్లను తిరిగి వినియోగించుకున్న తరువాత జిల్లాలలో మరియు ఇతర పరిపాలనా విభాగాలల్లో, అవసరాలను తీర్చుకోడానికి ప్రస్తుత మద్య నిషేద మరియు ఆబ్కారి సూపరింటెండెంట్ల క్యాడర్‌లో మాత్రమే ఉన్నటువంటి జిల్లా అధిపతి పదవికై, సాధారణ హోద అంటే, జిల్లా మద్య నిషేద మరియు ఆబ్కారి అధికారుల నియామకం కోసం కృషి చేస్తున్నాము. పైన పేర్కొన్న పరిస్థితి దృష్ట్యా సదరు లక్ష్యాన్ని సాధించడానికి తెలంగాణ ఆబ్కారి చట్టం 1968 యొక్క నిబంధనలను కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉందని భావించడమైనది. మరియు తదనుసారంగా శాసనం చేయడం ద్వారా, చట్టంలోని సంబంధిత నిబంధనలను సవరించడానికి నిర్ణయించడమైనది. రాష్ట్ర శాసన మండలి అప్పట్లో సమావేశంలో లేనందున సదరు నిర్ణయాన్ని వెంటనే అమలు చేయడానికి ప్రభుత్వానికి అనివార్యమైనందున గవర్నర్ గారు 28.06.2017 న తెలంగాణ ఆబ్కారి సవరణ ఆర్డినెన్స్ 2017 లోని 5వ తెలంగాణ ఆర్డినెన్స్‌ను జారీచేశారు. మరియు 28.06.2017 తేదీనాటి తెలంగాణ గెజిట్‌లో ప్రచురించబడినది. ఈ బిల్లు సదరు ఆర్డినెన్స్ స్థానంలో ఉంచుటకు ఉద్దేశించినది.

**శ్రీ టి. జీవన్ రెడ్డిః-** అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మద్యనిషేద మరియు ఆబ్కారి సూపరింటెండెంట్ అను పదమునకు బదులుగా జిల్లా మద్య నిషేద మరియు ఆబ్కారి అధికారి అని పదమునుంచుతూ ఆబ్కారి చట్టంలో కొన్ని సవరణలు చేయాలని ప్రతిపాదించామని పేర్కొన్నారు. నిజంగా ఆశ్చర్యం కలుగుతుంది అధ్యక్షా. అసలు మద్యనిషేదం అనేది ఎక్కడైనా అమలవుతుందా? దానికి బదులు మద్యపాన మరియు ఆబ్కారి అంటే అయిపోతుంది

కదా. రెవెన్యూ జనరేషన్ కోసం ఆబ్కారి శాఖను వినియోగించుకుంటున్నారు. గౌరవ మంత్రి గారు మా నియోజకవర్గానికి వచ్చారు. నేను స్వయంగా వారి దృష్టికి తీసుకెళ్లాను. గీత కార్మికులు చాలా మంది నష్టపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్దాము. బెల్ట్‌షాపు లేని గ్రామం ఎక్కడైనా ఉంటే నేను దేనికైనా రెడీ. వారు అప్పుడే ఆర్డర్స్ ఇచ్చారు. జగిత్యాలలో బెల్ట్‌షాపు కనబడితే వారిపై చర్య తీసుకుంటామని అన్నారు. ఒకవారం రోజులు అమలుచేశారు. తరువాత అన్నీ మరచిపోయారు. తెలంగాణ రాష్ట్రంలో బెల్ట్‌షాపులు లేని గ్రామం ఏదైనా ఉందా చూడండి. అన్‌లైసెన్స్డ్ షాపులు ఎందుకు కొనసాగుతున్నాయి, మీకు ఆదాయమార్గం అవుతుంది కాబట్టి అవి కొనసాగుతున్నాయి. గౌడు సోదరులు వారి వృత్తి కోసం చెట్లు ఎక్కుతుంటే వారు కల్తీ చేస్తున్నారని, కేసులు పెడుతున్నారు. ఆ విధంగా లైసెన్సులు రద్దు చేస్తుంటే ఇంత కంటే ఘోరం ఎక్కడైనా ఉందా? గీత కార్మికులను వదిలిపెట్టండి. ఆదాయ జనరేషన్ కోసం ఎన్ని చెప్పినా మీరు చేసేవి చేస్తారు. గీత కార్మికుల జోలికి రాకండి. గుడుంబా నిషేదానికి చర్యలు చేపట్టామని చెబుతున్నారు. అదే మాదిరిగా బెల్టుషాపులను నిరోధించవచ్చు కదా. ఎలక్షన్ కమీషన్ ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేస్తే బెల్టుషాపులు మూతపడతాయి. బెల్టుషాపులు లేని గ్రామం ఉందా? బెల్టుషాపులను నిరోధించండి, గీత కార్మికుల జోలికిపెళ్లకండి అని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ :-** అధ్యక్షా, ఆబ్కారి నిషేధ అధికారిని ఏ రకంగా పిలవాలి, జిల్లాలలో ఏ పేరుతో పిలవాలి అనే దాని మీద అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు. నాలుగు రోజుల క్రితం శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగిన సందర్భంగా స్వయంగా మంత్రి గారు ప్రకటన చేశారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన లోపాల వల్ల పాఠశాలల వద్ద, కళాశాలల వద్ద, ప్రార్థన మందిరాల వద్ద నిర్ణీతమైన లెంగ్త్‌లో బెల్టుషాపులు పెట్టకూడదు అని చెప్పినప్పటికీ ఏవీ అమలుకావడం లేదు. దానిని ఏ రకంగా అమలు చేయాలనే విషయానికి వచ్చినప్పుడు, ఆ లోపాలే ప్రధానమైన కారణం అని చెప్పి స్వయంగా చర్చ సందర్భంగా గౌరవమంత్రి గారు చెప్పారు. ముందు చట్టంలో సవరణ తీసుకొస్తేనే, ఆ స్థలాల వద్ద మనం వైన్ షాపులు, లిక్కర్ షాపులను, బీరు షాపులను, బారులను పెట్టలేమని చెప్పారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఒక సవరణ తెస్తున్నారంటే నేను నిజంగా చాలా సంతోషించాను. ఆ విషయాన్ని పొందుపరుస్తారేమో అని నేను ఆశించాను. దానికి సంబంధించి ఏమైనా ప్రస్తావిస్తారేమోనని ఆశించాను. జిల్లాల సంఖ్య పెరిగింది కాబట్టి ఆ జిల్లాలలో అధికారిని ఏ పేరుతో పిలవాలనే విషయమై సవరణ తీసుకొస్తున్నారంటే చాలా విడ్డూరంగా ఉంది. ఆశ్చరంగా కూడా ఉంది. ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ శాసనసభలో, బెల్టుషాపులు తెలంగాణలో ఉండవని చెప్పారు. జంటనగరాలలో అస్సలు ఉండవని చెప్పారు. ఈ విషయమై ఎప్పటికప్పుడు మా సర్కిల్ ఏరియాస్‌లో, మా జిల్లా పరిధిలో కలెక్టర్లకు చెబుతున్నాము, ఎక్సైజ్ అధికారులకు చెబుతున్నాము. బెల్టుషాపులు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇది వాస్తవం. దానికి సంబంధించి సవరణ తెస్తారేమో అనుకున్నాము. ఆ విధంగా సవరణ లేకపోవడం మహిళలకు తీవ్రమైన బాధకు గురిచేస్తుందని మనవి చేసుకుంటున్నాను.

5.00 సా. చట్ట సభలలో ప్రజల యోగక్షేమాల గురించి చట్టాలు చేస్తాము. ఆ చట్టాలలో ఉన్న లొసుగుల ఆధారంగా దళారులు రాజ్యమేలుతున్నారు. అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నారు. మళ్లీ కోర్టులు మొట్టికాయలు పెడితే చట్టాలలో సవరణలు తీసుకొచ్చేది ఈ చట్ట సభలోనే. కాబట్టి చట్టం చేసేటటువంటి సమయంలోనే సరిగా చర్చించాల్సిన బాధ్యత మనమీద ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇకపోతే సారాయి బట్టీ పెట్టుకో పన్ను కట్టుకో, ఊరూరా పంచుకో అనే రీతిలో పన్నులు విధిస్తున్నట్లుగా కనబడుతున్నది. పన్ను వేసి నియంత్రించుకోవడానికి మనం ప్రయత్నిస్తున్నామా లేదంటే పన్ను పెంచి ఆపడానికి మనం ప్రయత్నిస్తున్నామా? లేదంటే పన్ను పెంచి పనులు పంచుకోమని విస్తృతంగా దానిని గ్రామ గ్రామానికి తీసుకెళ్లమని చెప్పడం కొరకు మనం దీనిని తీసుకొస్తున్నామా అనేది నాకైతే అర్థం కాలేదు. వ్యాల్యూ యాడెడ్ ట్యాక్సుకు సంబంధించిన విషయమే ఇందాక వచ్చింది. భారత ప్రధానమంత్రి చాలా స్పష్టంగా వ్యాట్ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రావడం లేదు కాబట్టి దానికి సంబంధించిన విషయంలో రాష్ట్రాలకు లేఖలు రాసి పెట్రోల్, డీజిల్‌పైన వ్యాట్‌ను తొలగించమని కోరిన తరువాత దేశంలో అనేక రాష్ట్రాలు తొలగించాయి. అత్యధికంగా పెట్రోల్, డీజిల్‌పైన వ్యాట్‌ను వసూలు చేస్తున్న రాష్ట్రం ఈ భారతదేశంలో ఏదైనా రాష్ట్రం ఉన్నదా అంటే అది తెలంగాణ రాష్ట్రమేనని మనవి చేస్తున్నాను. ఆ అంశాన్ని కూడా సవరణలోనికి తీసుకొచ్చి పెట్రోల్, డీజిల్‌కు సంబంధించిన వ్యాట్ పన్నును పెంచకుండా చూడాలి.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, పెట్రోలియం ప్రొడక్ట్స్‌పైన అత్యధికమైన ట్యాక్స్ వేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రభాకర్ గారు అన్నారు. ఇది పూర్తిగా వాస్తవానికి విరుద్ధమైనది. మనకంటే పెట్రోల్‌పైన, డీజిల్‌పైన అధిక ట్యాక్స్ వసూలు చేస్తున్న రాష్ట్రాలున్నాయి. వాటి వివరాలు కావాలంటే ఇస్తాను. ప్రభాకర్ గారు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. ప్రభాకర్ గారికి ప్రజలపైన అంత ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ప్రొడక్ట్స్‌పైన ఎక్సైజ్ డ్యూటీ కలెక్ట్ చేస్తున్నది. దానిని మొత్తం రద్దు చేయించాలి తప్ప లేని ప్రేమ వలకబోయొద్దు. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ఇంటర్నేషనల్ మార్కెట్‌లో బ్యారెల్ ధర తగ్గినప్పుడు దానికి ప్రపోర్షనేట్‌గా సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని తగ్గించడానికి చేతకాదు కానీ ఇక్కడికి వచ్చి ఉపన్యాసాలు చెబుతున్నారు.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, మనం పేరు మార్చే దానిమీద ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరిగింది. మద్యనిషేధంలో ఆబ్కారీ సూపరింటెండెంట్ అన్నా ఇంకొకటన్నా పెద్ద తేడా లేదు గానీ మనం మద్య నిషేధం మీద ఎంతవరకు పనిచేస్తున్నామనేది చూడాలి. రెండు సంవత్సరాలకొకసారి బార్ షాపుల లైసెన్సుల రెన్యువల్ సందర్భంగా ప్రభుత్వం ఆశించిన ఫీజుకు, వచ్చిన దరఖాస్తులను బట్టే అర్థమవుతున్నది. దీనికి ప్రధానమైన కారణమేమిటంటే త్వరలో పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి, MPTC ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి బెల్టు షాపుల ద్వారా పెద్దఎత్తున ఆదాయం సమకూర్చుకోవచ్చునని పెద్దఎత్తున పోటీ పడటం జరిగింది. అందువల్ల మద్యం అమ్మేదానికంటే నిషేధం మీద ఎంతవరకు పనిచేస్తున్నామనేది దృష్టిలో పెట్టుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. బెల్టు షాపులను నియంత్రించేందుకు ఇప్పుడు నిత్యావసర వస్తువులు ఏ రకంగా వాహనాలలో సరఫరా అవుతున్నాయో అదే మాదిరిగా ప్రతి గ్రామానికి ఈ బెల్టు షాపుల కోసం రాజకీయ పార్టీల మధ్య గొడవ జరిగి ప్రతిరోజూ పోలీస్ స్టేషన్‌లలో కేసులు పెట్టే పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల ఈ బెల్టు షాపుల నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? హైదరాబాదు నగరంలో టానిక్ అనే కొత్త పేరుతో రాత్రి 12 గంటల తరువాత కూడా పబ్‌లు నడిపిస్తున్నారు.

ఈ మధ్య కాలంలో డ్రగ్స్ గురించి పెద్దఎత్తున హడావిడి చేశారు. చాలా మంది సెలబ్రిటీలను ఎంక్వైరీలకు పిలిచారు. కానీ ఇప్పుడు ఆ విషయం ఏమైందనేది కూడా తెలియదు. హైదరాబాదు నగరంలో పబ్‌ల సంస్కృతి పెరగడం వలన ఉన్నత వర్గాలకు చెందినవారు రాత్రి 12 గంటల తరువాత యాక్సిడెంట్లు జరిగి ఎంతమంది చనిపోతున్నారో మనకు తెలుసు. మనం హైదరాబాదును విశ్వనగరంగా మార్చాలంటే ఈ పబ్ కల్చర్‌ను తగ్గించాలి. మద్య నిషేధానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఒక ప్రచార కమిటీని వేసినప్పటికీ ఆ కమిటీ పని చేస్తుందో లేదో కూడా తెలియని పరిస్థితి ఉన్నది. ఈ ప్రభుత్వం పెద్దఎత్తున ఆస్పత్రులను ఏర్పాటు చేయడం, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లుగా మద్యం మీద వచ్చే రాబడిని పెద్ద ఆదాయ వనరుగా చూస్తున్నారు.

**శ్రీ టి. పద్మారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు మద్య నిషేధం ఎక్కడ అమలు చేస్తున్నారని అన్నారు. ఆబ్కారీ శాఖ గుడుంబా నిర్మూలన చేయడం జరిగింది. బెల్టు షాపుల గురించి ఎక్కడైనా ఫిర్యాదులుంటే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కల్లుగీత కార్మికుల గురించి మాత్రం అడల్ట్రేషన్ ఉంటే తప్ప ఇతర రకాలైన చర్యలు తీసుకోవడం లేదు. ఎక్కడైనా బెల్టు షాపుల గురించి కంప్లైంట్లు వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. గీత కార్మికుల నుంచి ఏ విధమైన ట్యాక్స్ వసూలు చేయడం లేదు. అలాగే బెల్టు షాపులపై తేది.01.01.2017 నుంచి 31.10.2017 వరకు 2160 కేసులు బుక్‌చేయగా అందులో 230 మందిని అరెస్టు చేయడం జరిగింది. అలాగే ప్రార్థనా మందిరాలు, పాఠశాలలు, కళాశాలల దగ్గర రూల్స్‌కు విరుద్ధంగా బార్ షాపులకు పర్మీషన్‌లు ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా రూల్స్‌కి విరుద్ధంగా పర్మిషన్‌లు ఇస్తే జిల్లా అధికారికి చట్టబద్ధంగా యాక్షన్ తీసుకునే విధంగా రూల్ అమెండ్‌మెంట్ చేయడం జరుగుతున్నది. వైన్ షాపులు ప్రార్థనా మందిరాలు, పాఠశాలలు, కళాశాలల దగ్గర వంద కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా ఉంటే మా నోటీసుకు తీసుకొస్తే వాటిని గంటసేపట్లో సీజ్ చేయించడానికి ఎక్సైజ్ శాఖ సిద్ధంగా ఉన్నది.

MADAM DEPUTY SPEAKER:- The question is:

"The Telangana Excise (Amendment) Bill, 2017, (L.A.Bill No. 16 of 2017) be taken into Consideration".

(pause)

The motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY SPEAKER:- I shall now put the Clauses to vote. There is no amendment to Clause 2 and it is before the House

The question is:

"That the Clauses 2 does stand part of the Bill"

(pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE -3

MADAM DEPUTY SPEAKER:- There is one Non-Official Amendment to Clause-3 given notice of by Sri G. Kishan Reddy and it is before the House.

SRI G. KISHAN REDDY:- Madam, I beg to move:

"That in Clause 3 which reads "Notwithstanding anything, contained in this Act, it shall be open to the Government by notification".

Add the following".

"which would be placed in due course before the House for its approval to levy…..".

MADAM DEPUTY SPEAKER:- Amendment moved. The question is:

"That in Clause 3 which reads "Notwithstanding anything, contained in this Act, it shall be open to the Government by notification".

Add the following".

"which would be placed in due course before the House for its approval to levy…..".

(pause)

The motion was negatived and the amendment was lost.

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That Clause 3 does stand part of the Bill."

(pause)

The motion was adopted and Clause 3 was added to the Bill.

CLAUSES 4 AND 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITILE

MADAM DEPUTY SPEAKER:- There are no amendments to Clauses 4 and 5,

Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

MADAM DEPUTY SPEAKER:- The question is:

" That the Clauses 4 and 5 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(pause)

The motion was adopted and the Clauses 4 and 5 Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MADAM DEPUTY SPEAKER:- Now, I shall request the Minister for Excise and Prohibition to move the motion for passing the Bill.

SRI T. PADMA RAO: Madam, I beg to Move:

"The Telangana Excise (Amendment) Bill, 2017, be passed".

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is :

"That the Telangana Excise (Amendment) Bill, 2017, be passed".

(pause)

The motion was adopted and the Bill was passed.

MADAM DEPUTY SPEAKER:- The House is adjourned to meet at 10.00 A.M. on Wednesday, the 15th November, 2017.

(The House then adjourned at 5-10 PM., to meet again at 10.00 A.M. on Wednesday, the 15th November, 2017)

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**